ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కరీంనగర్ fb.com/vaartha
PUBLISHED FROM KARIMNAGAR, WARANGAL, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-9-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 239 పేజీలు : 8+16 వెల : 6.50




అక్టోబర్ 28న సింగరేణి ఎన్నికలు 6లో
17వ రోజుకు అంగన్వాడీల సమ్మె 7లో


## ప్రధాని పర్యటనలో స్వల్ప మార్పులు

**హైదరాబాద్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి తెలంగాణ పర్యటనలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. అక్టోబరు 1వ తేదిన రాష్ట్రంలో పర్యటించనున్నారు. అక్టోబరు 1వ తేదిన మధ్యాహ్నం 1.30గంటలకు శంషాబాద్ విమానశ్రయానికి మోడి చేరుకోనున్నారు. అక్కడి నుంచి 1.35గంటలకు హెలికాప్టర్‌లో మహబూబ్‌నగర్ బయలుదేరుతారు.

మధ్యాహ్నం 2.05కి అక్కడికి చేరుకుని 2.15 నుంచి 2.50గంటల వరకు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 3గంటలకు బిజెపి సమరభేరి సభాస్థలికి చేరుకుని 4గంటల వరకు అక్కడే ఉంటారు. సభావేదిక నుంచి తెలంగాణలో ఎన్నికల శంఖారావాన్ని మోడి పూర్తించనున్నారు. సభ అనంతరం హెలికాప్టర్‌లో తిరిగి శంషాబాద్ చేరుకుని అక్కడి నుంచి విమానంలో ఢిల్లీకి వెళ్లనున్నారు. మొదటి షెడ్యూల్ ప్రకారం బేగంపేటకు చేరుకుని అక్కడి నుంచి మహబూబ్‌నగర్ వెళ్లనున్నట్లు బిజెపి నేతలు వెల్లడించారు.



అహ్మదాబాద్‌లోని సైన్స్ సిటీలో బుధవారం ప్రధాని మోడీకి చాయ్ అందజేసిన రోబో

**రోబో 'చాయ్'**

## గ్రూప్-1 ప్రిలిమ్స్ మళ్లీ జరపాల్సిందే

### పరీక్ష రద్దు సబబే అన్న హైకోర్టు డివిజన్ బెంచి

**మొదటిసారి బయోమెట్రిక్ పెట్టి రెండోసారి ఎందుకు చేయలేదు?**

**ఇష్టానుసారం వ్యవహరిస్తే ఎలా?**

**పరీక్షల నిర్వహణలో టిఎస్‌పిఎస్సీ విఫలం**

**కమిషన్‌ను ప్రక్షాళన చేయాలని పలువురి డిమాండ్**





**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్27:** తెలంగాణ హైకోర్టులో ప్రభుత్వానికి మరోసారి చుక్కెదురైంది. గ్రూప్-1 పరీక్ష రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అప్పీలుకు వెళ్లిన విషయం తెలిసిందే. దీనిపై బుధవారంనాడు విచారణ చేపట్టి హైకోర్టు డివిజన్ బెంచ్... గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు సబబేనని స్పష్టం చేసింది. గ్రూప్-1 కేసులో సింగిల్ జడ్జి తీర్పును సమర్థించిన హైకోర్టు డివిజన్ బెంచ్... మళ్లీ పరీక్ష నిర్వహించాల్సిందేనని కమిషన్‌కు ఆదేశాలుమ జారీ చేసింది. బయోమెట్రిక్ పెట్టకపోవడానికి తగిన కారణాలను టిఎస్‌పిఎస్సీ చూపలేదని హైకోర్టు తెలిపింది. మొదటిసారి బయోమెట్రిక్ పెట్టి.. రెండోసారి ఎందుకు పెట్టలేదని ప్రశ్నించింది. 8 నెలల్లో ఎందుకు నిర్ణయం మారిందని నిలదీసింది.రాజ్యాంగబద్ధ సంస్థ ఇష్టానుసారం ఎలా వ్యవహరిస్తుందని ఆడిగింది. ఈ నేపథ్యంలో టిఎస్‌పిఎస్సీ అప్పీలను కొట్టివేస్తూ సింగిల్ జడ్జీ తీర్పును సమర్థిస్తూ... గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా జూన్‌లో నిర్వహించిన గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేస్తూ ఈనెల 23న హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈతీర్పును సవాల్‌చేస్తూ హైకోర్టుడివిజన్ బెంచ్‌ను టిఎస్‌పిఎస్సీ ఆశ్రయించింది. దీనిపై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. పరీక్షల నిర్వహణలో టిఎస్‌పిఎస్సీ విఫలం అయిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. టిఎస్‌పిఎస్సీ రూల్స్‌పాటించలేదని, పరీక్షనుసరిగా నిర్వహించలేకపోయిందని మండిపడింది. ఈ మేరకు ప్రభుత్వ పిటీషన్‌ను కొట్టివేస్తూ.. ప్రిలిమ్స్‌ను ≫2

# గణేశ మహానిమజ్జనం నేడే



హైదరాబాద్ నక్లెస్ రోడ్డు ప్రాంతంలో బుధవారం జోరుగా సాగుతున్న నిమజ్జనాలు

**40 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు**

**ఉద్రిక్తతకు అవకాశం గల ప్రాంతాలలో సాయుధుల మొహరింపు**

**పిఓపి విగ్రహాలకు ట్యాంక్‌బండ్ వద్ద అనుమతి లేదన్న అధికారులు**

**11 రోజులు ఘనంగా సాగిన వేడుకలు నేటితో ముగింపు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** జంట నగరాలతో పాటు శివార్లలో గురువారం జరగనున్న గణేష్ నిమజ్జనోత్సవానికి పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏ ర్పాటు చేసింది. ట్రై కమిషనరేట్ల పరిధుల్లో 40 వేల మంది పోలీసులను బందోబస్తు కోసం రంగంలో దించారు. దీంతో పాటు సున్నిత, అతి సున్నిత ప్రాంతాలలో సాయుధ బలగాలను మొహరించగా డ్రోన్లతో పహారా కోసం ప్రత్యేకంగా డ్రోన్ బృందాలను నియమించారు. హైదరాబాద్‌లో తొలిసారిగా పిఓపి విగ్రహాలకు ట్యాంక్‌బం డ్‌లో నిమజ్జనం చేసేందుకు హైకోర్టు ఆదేశాల మేరకు అనుమతిని నిరాకరించారు. దీంతో అప్పర్ ట్యాంక్‌బండ్‌లో పెద్ద విగ్రహాల ప్రవేశాన్ని పోలీసులు ముందుగానే ని షేధం విధించారు. కాగా నిమజ్జనం సాఫీగాసాగేందుకు వీలుగా టెక్నాలజిని వాడుతున్న పోలీసు శాఖ ట్రై కమిషనరేట్లలో ఆరు లక్షలకు పైగా సిసి కెమెరాల సేవలను వాడుకుంటున్నారు. హైదరాబాద్‌లో గణేష్ ఉత్సవాలు గురువారంతో ముగియనున్నాయి. ఈ నెల 18వ తేదీన మొదలైన గణేష్ వేడుకలు ధూంధాంగా కొనసాగుతుండడం తెలిసిందే. హై దరాబాద్‌తో పాటు సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధుల్లో మూడు లక్షల వరకు విగ్రహాలు ప్రతిష్టించడం విదితమే. ఇందులో ఇప్పటి వరకు చిన్న విగ్రహాలతో పాటు ఓ మోస్తరు ఎత్తు కలిగిన విగ్రహాలు రెండు లక్షల వరకు వుండగా వీటిలో 90 శాతం ఇప్పటికే ట్యాంక్‌బండ్‌తో పాటు ఆయా ప్రాంతాలలో గల చెరువులు, కుంటలు, బల్దియా ఏర్పాటు చేసిన కృత్రిమ కొలవుల్లో నిమజ్జనం అయ్యాయి. మిగతా విగ్రహాలు గురువారం నిమజ్జనం కానున్నాయి. ఇందులో మెజారిటీ విగ్రహాలు భారీవే కావడం గమనార్హం. కాగా గురువారం జరిగే నిమజ్జనం కోసం ట్యాంక్‌బండ్‌తో పాటు శివార్లలోని చెరువులు, కుంటల వద్ద ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి కాగా ఈ సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఏర్పాట్లు చేశారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా మెజారిటీ విగ్రహాలు ట్యాంక్‌బండ్‌లోనే నిమజ్జనం అవుతుండడంతో ఇక్కడ అదనపు బలగాలను మొహరించారు. హైదరాబాద్ వరకు వస్తే 28 వేల మంది పోలీసులు బందోబస్తులో వుండగా సైబరా బాద్, రాచకొండ పరిధుల్లో మరో 12 వేల మంది వున్నారు. గణేష్ ఉత్సవాల కోసం పోలీసు, పౌర విభాగాలు ≫2


హైదరాబాద్‌లో పకడ్బందీగా ట్రాఫిక్ ఏర్పాట్లు 3లో


## కర్ణాటకకు రండి పథకాల అమలు చూపిస్తాం 7లో

**కెసిఆర్, కెటిఆర్, హరీష్, కవితలకు భట్టి ఆహ్వానం**

**తెలంగాణ వార్‌రూమ్‌ను ప్రారంభించిన మాణిక్**

## 'క్వాష్'పై 'సుప్రీం' విచారణ 3కు వాయిదా



**ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్ రేపటికి వాయిదా**

**విజయవాడ,సెప్టెంబర్27,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణను సుప్రీం కోర్టు అక్టోబరు3కు వాయిదా వేసింది.దీనికి ముందు సుప్రీం కోర్టులో అనుహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి.బుధవారం చంద్రబాబు స్పెషల్ లీవ్ పిటిషన్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్‌భట్టీ ధర్మాసనం ముందుకు వచ్చింది.చంద్రబాబు న్యాయవాది సిద్దార్ లూథ్రా అత్యవసంగా విచారణ చేపట్టాలని ధర్మాసనంకు తెలిపారు.ఈ కేసును విచారించేందుకు జస్టిస్ ఎస్వీ ఎన్‌భట్టి విముఖతను వ్యక్తం చేసారు.నాట్ బిఫోర్‌మీ అంటూ వ్యాఖ్యానించారు.మరో బెంచికి ఈ కేసు మరో బెంచి బదిలీ అయింది,.ఈ విషయాని ్న లూథ్రా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ దగ్గర ప్రస్తావించేందుకు వెళ్ళారు.సీజెఐ ధర్మాసనం కేసును విచారించడానికి అంగీకరించింది.లూథ్రా ధర్మాసనం ఎదుట తన వాదన విన్పిస్తూ కేసు ఈ రోజు లిస్టయినా వాదనలు జరుగలేదని సీజెఐ దృష్టికి తీసుకుని వెళ్ళారు,ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా అరెస్ట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని లూథ్రా వాదించారు.17ఏను అనుసరించి గవర్నర్ అనుమతి లేకుండా చంద్రబాబు అరెస్ట్ చేయకూడదన్నారు.17ఏను సవరణ చేయక ముందు ఈ స్కామ్ జరిగిందని సీఐడీ న్యాయవాది లాయర్ రంజిత్ వాదించారు,విచారణ దశలో ఉండగా ఈ కేసును ఎలా క్వాష్ చేస్తామని సిజెఐ చంద్రబాబు న్యాయవాదిని ప్రశ్నించారు.మీరు ఈ కేసులో చంద్రబాబుకు బెయిల్ కోరుకుంటున్నారా? అని ప్రశ్నించారు.తాము బెయిల్ కోరడం లేదని లూథ్రా తెలిపారు.కేసును త్వరగా లిఫ్ట్ చేయాలనుకుంటున్నామని సీజెఐకి తెలిపారు.చంద్రబాబును సీఐడీ కస్టడీ అడుగుతుందని,దానిలోంచి మినహాయింపు ఇవ్వడంతో పాటు,కేసు క్వాష్ చేయాలని కోరారు.అయితే కేసును ధర్మాసనం విచారిస్తుందని,వారం రోజుల తరువాత విచారణ జరుగుతుందని సీజెఐ స్పష్టం చేసారు.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం ఈ కేసును మరో బెంచికి బదిలీ చేసింది.కోర్టుకు ఇంచుమించు వారం రోజుల శెలవులున్నందున వచ్చే మంగళవారం విచారణ ≫2

# సమఉజ్జీల సమరోత్సాహం!



**ఎంపిక ప్రక్రియలో అపశ్రుతి**

**మెరుపు సర్వేతో అభ్యర్థుల ఎంపిక**

**27 సీట్లలో ఇద్దరేసి బలమైన అభ్యర్థులు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక ఇద్దరు ఔత్సాహిక అభ్యర్థులు సమ ఉజ్జిలు ఉన్న చోట ఎంపిక కసరత్తు అధిష్ఠానంకు అనిశ్చితికిగా మారింది. 27 నియోజకవర్గాల్లో సమ ఉజ్జీలు పోటీ పడుతున్నారు. ఢిల్లీలో స్క్రీనింగ్ కమిటీ వారం రోజుల క్రితం మూడురోజుల పాటు ఈ జఠిల సమస్య పరిష్కారంకు కూలంకశంగా సమీక్షచేసింది. అయినా ఇద్దరు సమఉజ్జీలు పోటీపడే నియోజకవర్గాల్లో ఒక్కరిని గుర్తించలేక సందిగ్ధలో మళ్ళీ మెరుపు సర్వే చేయాలనే నిర్ణయానికి వచ్చారు. సెప్టెంబర్ 29న మెరుపు సర్వే ఫలితాలు సమ ఉజ్జీల భవితవ్యం తేల్చుతుంది. దీనికి తోడు స్క్రీనింగ్ కమిటీలో సభ్యులు కూడా ఇద్దరిలో ఎవరో ఒకరివైపు మద్దతు తెలుపుతుండటంతో ఏకాభిప్రాయం కుదరడంలేదు. స్క్రీనింగ్ కమిటి అభ్యర్థుల ఎంపికకు ప్రధానంగా పార్టీకి అభ్యర్థి చేసిన సేవలు, ఆయనకు ప్రజల్లో ఉన్న ఆదరణ, సామాజికసమీకరణాలు, పోటీలో వుండే ఇతర పార్టీల అభ్యర్థులతో సమానంగా ఎన్నికల బరిలో నిలబడగలిగే సామర్థ్యం మూల్యాంకనం చేయాల్సి వుంటుంది. ఈ ప్రామాణికాలు పాటించాలంటే స్క్రీనింగ్ కమిటీలో సమన్వయం ఉంటే సజావుగా సాగుతోంది. కానీ స్క్రీనింగ్ కమిటీలో ఏకాభిప్రాయం లేకపోవడంతో ఇక స్రీన్కింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ మెరుపు సర్వే పనిముట్టుతో అభ్యర్థులను ఎంపిక చేయడానికి సన్నద్ధమైనారు.అభ్యర్థుల ఎంపికు ఏఐసిసి గతంలో సర్వేల చేసినా వాటిపై అనేక మందికి అనుమానాలు వున్నాయి. దీనితో తాజాగా మెరుపు సర్వేలతో అభ్యర్థులను ఎంపిక చేయాలని మురళీధరన్ నిర్ణయించారు. మురళీధరన్ మెరుపు సర్వేలు అనేక మంది సీనియర్‌నాయకులను కూడా ఇబ్బంది పాలుచేస్తున్నది. నల్లగొండ జిల్లాలోని ఓ మాజీ మంత్రి తన ఇద్దరు పిల్లలకు టికెట్లు ఇప్పించుకోలేకఅలిగినారు. సూర్యపేటలో మాజీమంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి పటేల్ రమేష్‌రెడ్డి మధ్య టగ్ఆఫ్‌వార్ నడుస్తున్నది. మాజి టిపిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య వ్యతిరేకంగా కొమ్మూరి ప్రతాపరెడ్డికి అనుకూలంగా సర్వేఫలితాలు తయారైనాయి. నాగర్‌కర్నూల్‌లో నాగంజనార్ధన్‌రెడ్డి కుమారుడి, కూచుమళ్ళ రాజశేఖర్‌రెడ్డి మధ్య పోటీ వుంది.మిర్యాలగూడలో కె.రఘువీరారెడ్డి, బి.లక్ష్మారెడ్డిమధ్య పోటీవుంది.ఎల్‌బి నగర్‌లోమల్‌రెడ్డి రామిరెడ్డి, మధుయాష్కీ, అంబర్‌పేట మోతే రోహిత్, నూతి శ్రీకాంత్‌గౌడ్, జూబ్లీహిల్స్‌లో అజారుద్దీన్ పి.విష్ణువర్ధన్‌రెడ్డి, మేడ్చెల్ హరివర్ధన్ జంగయ్య ఖైరతాబాద్ రోహాన్‌రెడ్డి, విజయారెడ్డి మధ్య నర్సాపూర్ గాలి అనీల్‌రెడ్డి, రాజిరెడ్డి, వనపర్తి మేఘరెడి-చిన్నారెడ్డి, హుస్నాబాద్ పొన్నం ప్రభాకర్ ప్రవీణ్‌రెడ్డి ఇలా 27 నుంచి 31 నియోజకవర్గాల్లో ఇద్దరేసి బలమైన అభ్యర్థులు టికెట్లుకోరుకుంటున్నారు. ఎవరికివారు తగ్గేదేలేఅంటున్నారు. అక్టోబర్ మొదటివారం సిఈసి పరిశీలనచేసి ఒక్కరుమాత్రమే పోటీలోవున్న నియోజకవర్గాలతో పాటు ఈ నియోజవర్గాల జాబితా విడుదల చేసే అవకాశం వుంది.

## టెట్ ఫలితాలు విడుదల

**పేపర్-1లో 36.89%, 2లో 15.30% ఉత్తీర్ణత**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్27:** అభ్యర్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న తెలంగాణ టెట్ ఫలితాలు బుధవారం ఉదయం విడుదలయ్యాయి. టెట్ కన్వీనర్ రాధారెడ్డి టెట్ ఫలితాలను విడుదల చేశారు. అభ్యర్థులు వెబ్‌సైట్ ద్వారా ఫలితాలను చూసుకోవచ్చు. కాగా ఈనెల 15న రాష్ట్ర వ్యాప్తంగా 2,052 కేంద్రాల్లో టెట్ పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దాదాపు 4,78,055 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. కాగా, పేపర్-1కు 2.26 లక్షలు(84.12) మంది అభ్యర్థులు హాజరయ్యారు. పేపర్-2కు 1.90 లక్షల మంది(91.11 శాతం) హాజరయ్యారు. పరీక్షలు సెప్టెంబర్ 15న జరుగగా సెప్టెంబర్ 20న టెట్ ప్రాథమిక కీని విడుదల చేశారు. సెప్టెంబర్23 వరకు అభ్యర్థుల నుంచి అభ్యంతరాలు స్వీకరించారు. బుధవారం ఫలితాలను వెల్లడించారు. పేపర్-1కు హాజరైన అభ్యర్థుల్లో 36.89 శాతం మంది అర్హత సాధించగా... పేపర్-2లో కేవలం 15.30శాతం మంది మాత్రమే ఉత్తీర్ణత పొందారు. పేపర్2 మాథ్స్,సైన్స్ విభాగంలో 18.66 శాతం, సోషల్ స్టడీస్ విభాగంలో 11.47 శాతం మంది అర్హత సాధించారు. కాగా, టెట్ సర్టిఫికెట్ కాల పరిమితి జీవితాంతం ఉంటుంది. 2022 జూన్‌లో నిర్వహించిన టెట్ పేపర్-1లో 32.68శాతం,పేపర్-2లో 49.64 శాతం మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. 2016మే నెలలో నిర్వహించిన టెట్‌లో పేపర్-1లో 54.45 శాతం,పేపర్-2లో 25. 04శాతం,2017 జూలై నెలలో నిర్వహించిన టెట్ పేపర్-1లో 57.37శాతం, పేపర్-2లో 19.51 శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా, డిఎస్సీ మార్కుల్లో.. అభ్యర్థులు టెట్‌లో సాధించిన 20 మార్కులను వెయిటేజ్ ఇస్తారు. టెట్ పేపర్-1లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు 1 నుంచి ఐదో తరగతి వరకు బోధించే ఎస్జీటీ ≫2


## తెలంగాణ నేల మునుగుతున్నా.. ఎపికి పట్టదా?

**పోలవరం బ్యాక్ వాటర్‌పై ఆగ్రహం**

**కోర్టుధిక్కరణకు పాల్పడుతున్న ఎపి**

**కేంద్ర జలసంఘానికి తెలంగాణ సర్కార్ లేఖ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:** పోలవరం బ్యాక్‌వాటర్‌తో తెలంగాణకు చెందిన 954 ఎకరాల భూమి ముంపుకు గురవుతున్నా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నది. ముంపు కారణంగా జనవాసాల్లో ప్రజలు జంతుజాలం అనేక ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ ఈ ఎన్ సి మురళీధర్ కేంద్ర జల సంఘానికి లేఖ రాసి తక్షణమే పోలవరం బ్యాక్ వాటర్ వల్ల సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు. పోలవరంపై తొమ్మిది అభ్యంతరాలు ఎత్తి చూపినా ఒక్క దానిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించడంలేదని ఆయన లేఖలో పేర్కొన్నారు. సిడబ్ల్యుసి పిపిఎ సమావేశాలో ఇచ్చి హామిలు కూడా అమలుచేయడలేదని తెలంగాణ అభ్యంతరాలను పెడచెవినపెడుతున్న ఎపి సర్కార్‌ను సహజ న్యాయ సూత్రాలకు అనుగుణ్యంగా నడుచుకొనేలా మార్గ నిర్దేశం చేయా లని మురళీ కోరారు.సుప్రీం కోర్టుకు కేంద్రం నివేదించినట్లు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవడంలేదని కంటితుడుపు చర్యలు సరివని ఆయన పేర్కొన్నారు. మరోవైపు మంగళవారం తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి తనంతట తాను 90 టిఎంసిల నీరు కేటాయించుకున్నదని ఎపిప్రభుత్వం కేంద్రజలసంఘం చైర్మన్‌కు లేఖ రాసింది. తెలంగాణకు 90 టిఎంసిల నీరు కేటాయిం చుకునే హక్కు లేదని ఏపి ప్రభుత్వం తెలిపింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో ఎగువ రాష్ట్రాలకు మళ్ళించే 45 టిఎంసిలు పూర్తిగా తెలం గాణకు దక్కుతాయని అనడం కోర్టు దిక్కరణ అని ఆంధ్రప్రదేశ్ జలవన రులశాఖ ఈ ఎన్ సి చీఫ్ సి.నారాయణరెడ్డి ఆరోపిస్తూ లేఖరాశారు. దీనికి ప్రతిగా బుధవారం పోలవరం బ్యాక్‌వాటర్‌విషయంలో తమఅభ్యంతారలు వినతులను పట్టించుకోవడంలేదని తెలంగాణ ఆక్షేపిస్తూ లేఖా యుద్ధంకు దిగింది.





ప్రపంచ పర్యాటక దినం సందర్భంగా బుధవారం న్యూఢిల్లీలో అవార్డు అందుకుంటున్న రాష్ట్ర పర్యాటక శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్. పెంబర్తి, చంద్లాపూర్ గ్రామాలకు లభించిన అవార్డులు.

# 'గుర్తింపు' ఎన్నికలకు షెడ్యూల్ ఖరారు...

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించాల్సిందేనంటూ తీర్పు చెప్పింది. కాగా ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహించలేమని సింగరేణి యాజమాన్యం చెప్పినా కానీ ఖచ్చితంగా ఎన్నికలు నిర్వహించాల్సిందేనంటూ షెడ్యూల్‌ను ఖరారు చేశారు. వచ్చేనెల 28వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ నిర్వహించనున్నారు. శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల సిబ్బందిని పోలీస్ సిబ్బందిని కేటాయించలేమని, జిల్లాలనుంచి తమకు సంకేతాలు వస్తున్నాయని యాజమాన్యం సాకులు చెప్పినా కానీ ఎన్నికలు నిర్వహించక తప్పదంటూ అధికారులు చెప్పకనే చెప్పేశారు. తాజాగా డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ శ్రీనివాసులు ఎన్నికల షెడ్యూల్ తేదీలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**– ఇక సింగరేణిలో మోగనున్న ఎన్నికల నగారా**

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నగారా మోగనుంది. ఈ నెల 30వ తేదీ నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ మేరకు డిప్యూటీ సీఎల్‌సీ విడుదల చేసిన ఎన్నికల షెడ్యూల్‌తో కార్మిక సంఘాల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఇక తమ సాయశక్తులొడ్డి ఎన్నికల్లో ఎలాగైనా సరే గెలిచేందుకు పావులు కదుతుపుతున్నట్లు తెలుస్తోంది. బుధవారం ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో కార్మిక సంఘాలు వ్యూహారచన చేసే పనిలో నిమగ్నమయ్యారు. కార్మికుల వద్దకు వెళ్లి కార్మికుల కోసం తాము చేస్తున్న పోరాటాలు, కార్మికుల సంక్షేమమే దిశగా తాము పనిచేస్తున్నామని చెప్పి విస్తృత ప్రచారంతో కార్మికుల హృదయాల్లో స్థానం సంపాదించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అన్ని కార్మిక సంఘాల నాయకులు ఎన్నికల షెడ్యూల్‌పై ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని కార్యాచరణ రూపొందించుకుంటున్నారు.

**– వచ్చేనెల 28న ఎన్నికలు**

సింగరేణి సంస్థలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు అక్టోబర్ 28వ తేదీన నిర్వహించేందుకు డిప్యూటీ సీఎల్‌సీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. అక్టోబర్ 28వ తేదీ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికల ఓటింగ్ జరగనుంది. ఇందులో భాగంగా ఈ నెల 30వ తేదీన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల చేస్తారు. అక్టోబర్ 3వ తేదీన యూనియన్ నాయకుల నుంచి అభ్యంతరాల స్వీకరణ, 4వ తేదీన రిటర్నింగ్ అధికారి అభ్యంతరాలపై నిర్ణయం తీసుకుంటారు. 5వ తేదీన తుది ఓటర్ల జాబితా విడుదల, 6వ తేదీన నామినేషన్ల స్వీకరణ, 7వ తేదీన నామినేషన్ల స్వీకరణ గడువు పూర్తి, 9వ తేదీన నామినేషన్ల విత్‌డ్రాలు, 10వ తేదీన నామినేషన్ల స్క్రూట్నీ, పోటీ చేసే అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ఉంటుంది. 28వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్, అదేరోజు రాత్రి 7 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని చెప్పారు.

## గంగమ్మ చెంతకు గణపయ్య

(మొదటి పేజీ తరువాయి..)

పులిహోర ప్యాకెట్లు అందజేశారు. గణేస్ ఉత్సవ కమిటీ ముందస్తుగా అన్ని ఏర్పాట్లు తీసుకోవడంతో ప్రశాంతంగా ఈ వేడుక ముగిసింది. నవరాత్రులు భక్తుల చేత పూజలందుకున్న గణనాథులు నిమజ్జనానికి వెళ్ళే క్రమంలో వెళ్ళి రావయ్యా మా బొజ్జ గణపయ్య, మళ్ళీ రావయ్యా మా కొరికలు తీర్చయ్య అంటూ ఆ గణనాథున్ని వేడుకున్నారు. వాడ వాడల నుంచి కదిలిన గణేస్ విగ్రహాలు గాంధీచౌక్ నుంచి శోభాయాత్రగా కదిలాయి. రోడ్డుకు ఇరువైపులా భక్తులు వేలాదిగా గణనాదులను చూసి మురిసిపోయారు. కన్నుల పండువుగా గణేష్ నిమజ్జనం వేధిక జరిగింది.

## 'పోట్ల'కు అస్వస్థత!

(మొదటి పేజీ తరువాయి..)

బుధవారం హైదరాబాద్ గాంధీభవన్‌కు వెళ్లి వస్తుండగా హైబీపీ పెరిగి అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను హుటాహుటిన హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో అత్యవసర చికిత్స చేయిస్తున్నట్లు నాయకులు తెలిపారు.

# గ్రామ స్వరాజ్యం కేసీఆర్‌తోనే సాధ్యం

**కేసీఆర్‌తో తెలంగాణ ర్రాష్టంలో సుస్థిర పాలన**

**కాంగ్రెస్ ప ఆర్టీని నమ్మితే ఆకలి చావులు, కరెంటు కోతలు, నీటి కష్టాలు మిగులుతాయి**

**రోడ్ల భవనాల శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**





**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :**

దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తెలంగాణ రాష్ట్రం సాధించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌తో సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్రంలో సుస్థిర పాలను చూసి అధికారంలో ఉన్న బీజేపీ ఎంపీలే మెచ్చుకుంటున్నారని గ్రామ స్వరాజ్యం అంటే తెలంగాణ రాష్ట్రాన్ని చూపిస్తున్నారని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో సుమారు రూ. 10కోట్ల నిధులతో పలు అభివృద్ది పనులు శంకుస్దాపనలకు ప్రారంబోత్సవాలకు ప్రారంబించేందుకు ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కి పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్‌కి పిండిప్రోలు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మొదట గ్రామంలో 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన పువ్వాడ అనంతరం పిండిప్రోలు నుండి చిల్కకోయిలపాడు, సీరోలు అంతర్ జిల్లా రోడ్డుకు శంకుస్దాపన చేసిన అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో జరిగిన బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పరితపించిన కొండ లక్ష్మణ్‌బాపూజీ జయంతి సందర్భంగా మొదట ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్సీ తాత మధు అధ్యక్షతన మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు కావట్లేదని అన్నారు. మాయ మాటలు నమ్మి కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కోతలు, ఆకలి చావులు, నీటి కష్టాలు మొదలవుతాయని కష్టాలు తెచ్చే ప్రభుత్వం కావాలా కష్టాలు దరిచారని ప్రభుత్వం కావాలా ఆలోచించాలని ఆయన అన్నారు. పాలేరులో కందాళ ఉపేందర్‌రెడ్డిని అఖండ విజయంతో గెలిపించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు కష్టంలో ఉన్న ప్రతి కుటుంబాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా నేనున్నానంటూ ఆదుకుంటూ వస్తున్న మన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి రాష్ట్రాల్లో మొదటి గెలుపు పాలేరు నుంచే కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు కన్వీనర్ నల్లమల్ల వెంకటేశ్వర్లు, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపీపీ బోడా మంగీలాల్, స్దానిక సర్పంచ్ నామా ప్రసాద్, విద్యుత్ శాఖ ఎస్ఈఏ సురేందర్, డీఈసీహెచ్ నాగేశ్వరరావు, తిరుమలాయపాలెం విద్యుత్ శాఖ ఏఈ రవికుమార్, లైన్ ఇన్స్పెక్టర్ ఎడ్ల ప్రభాకర్, లైన్‌మ్యాన్ రవి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న, డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, తహాశీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో సుంచు శ్రీనివాసరావు, ఎంపీవో రాజేశ్వరి, సర్పంచులు నామ ప్రసాద్, ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ గోపోజి ఆశీర్వాదం, పంచాయితీ కార్యదర్శి బాలాజీ, దేవరం దేవేందర్‌రెడ్డి, బోడ మందానాయక్, ఆలస్యం నాగేశ్వరరావు, సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, బీఆర్‌ఎస్ నాయకులు ఆర్మీ రవి, తాత రవీందర్, పరికపల్లి చంద్రశేఖర్, దూదిమెట్ల శ్రీనివాస్, పసలాది ముత్తయ్య, సీహెచ్ కిరణ్, చామకూరి వెంకట్, చామకూరి శరత్ పాల్గొన్నారు.



# గణేశ్ శోభాయాత్ర దృశ్య మాలిక











సమాచార శాఖ అధ్వర్యంలో

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘనంగా నివాళులు

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి కొండా లక్ష్మణ్‌బాపూజీ నిరంతరం తపించారని, అందరికీ ప్రేరణగా నిలిచారని సమాచార పౌరసంబంధాల శాఖ డైరక్టర్ బి రాజమౌళి అన్నారు. లక్ష్మణ్‌బాపూజీ 108వ జయంతి సందర్భంగా మాసాబ్‌టాంక్‌లోని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొలితరం ఉద్యమకారునిగా అందరికీ ప్రేరణగా నిలిచారని కొనియాడారు. అనేక అటుపోట్లను ఎదుర్కొని తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ అదనపు డైరక్టర్ నాగయ్యకాంబ్లే, మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరావు, జాయింట్ డైరక్టర్ శ్రీనివాసులు, ఆర్ఐఈ రాములు,జయ రామ్మూర్తి, డిప్యూటీ డైరక్టర్ మధుసూధన్,వెంకటేశ్వర్లు, రాజారెడ్డి, హాష్మి,( పసాదరావు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## మిలాద్- ఉన్- నబీ శుభాకాంక్షలు తెలిపిన ఎపి సిఎం జగన్

**విజయవాడ, సెప్టెంబరు27 ప్రభాతవార్త ప్రతినిధి :** మహ్మద్ ప్రవక్త జన్మదినం మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. సమస్త జనం సంక్షేమాన్ని మహ్మద్ ప్రవక్త ఆకాంక్షించారని జగన్ అన్నారు. మిలాద్ -ఉన్- నబీ ప్రాధాన్యతను ప్రస్తావించారు. కరుణ, సామరస్యత, సోదరభావం పెంపొందించుకోవాలన్న మహ్మద్ ప్రవక్త బోధనలు మానవాళిని ధర్మమార్గంలో నడిపేందుకు స్ఫూర్తిని కలిగిస్తాయన్నారు. ఇస్లాం సంప్రదాయాలు ఆదర్శ జీవన విధానాన్ని ప్రోత్సహి స్తాయని వ్యాఖ్యానించారు.

'మిలాద్ ఉన్ నబీ' సందర్భంగా

## ముస్లింలకు సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 27:** 'మిలాద్ ఉన్ నబీ' పండుగ (సెప్టెం బర్ 28)ను పురస్కరిం చుకుని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ ప్రపంచ శాంతి స్థాపన కోసం మహమ్మద్‌ను చివరి ప్రవక్తగా నియమించాడని ముస్లింలు భావిస్తారని, మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవమైన మిలాద్ ఉన్ నబీ ముస్లింలకు అత్యంత పవిత్రమైన రోజని సిఎం కెసిఆర్ అన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధనలైన శాంతి,కరుణ,ధార్మిక చింతన, దాతృత్వం, ఐకమత్యం, సర్వ మానవ సమానత్వం ప్రపంచమంతా వెల్లివిరియాలని సిఎం కెసిఆర్ ఆకాంక్షించారు. ముస్లిం మైనారిటీ ప్రజల సామాజిక ఆర్థిక ఆధ్యాత్మిక అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు సత్ఫలితాల నిస్తున్నాయని సిఎం తెలిపారు. తెలంగాణలో గంగా జమున తహజీబ్ పరిరక్షణకు తమ కృషి కొనసాగుతూనే ఉంటుందని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.

# గణేశ నిమజ్జనోత్సవాలకు పక్కాగా ట్రాఫిక్ ఏర్పాట్లు

**నేటి ఉదయం ఆరు గంటల నుంచి రేపు ఉదయం**

**పది గంటల వరకు ప్రధాన ఊరేగింపు మార్గాల్లో సాధారణ వాహనాలపై నిషేధం**

**ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్, ఎన్టీఆర్‌మార్గ్ ప్రాంతాల్లో ఆంక్షలు**

**హెల్ప్‌లైన్ కోసం 040-27852482, 8712660600, 9010203626 నంబర్ల ఏర్పాటు**

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** జంట నగరాలలో గురువారం జరగనున్న గణేష్ నిమజ్జనోత్సవాలకు ట్రాఫిక్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. నిమజ్జనం రోజున నగరంలోని అనేక ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నందున ప్రజలు పోలీసులకు సహకరించాలని సిటీ కొత్వాల్ ఆనంద్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రటకనలో కోరారు. ప్రతీయేటా జరిగే విధంగా ఈసారి కూడా బాలాపూర్ నుంచి ట్యాంక్‌బండ్ వరకు 19 కిలోమీటర్ల దూరం ప్రధాన ఊరేగింపు వుండగా , ఈ ఊరేగింపు మార్గంలో వున్న చాంద్రాయణగుట్ట, అలియాబాద్, నాగుల్‌చింత, చార్మినార్, మదినా, అఫ్జల్‌గంజ్, మోజం జాహీ మార్కెట్, అబిడ్స్, బషీర్‌బాగ్, లిబర్టి, అంబేద్కర్ విగ్రహం చౌరస్తాల వద్ద ట్రాఫిక్ ఆంక్షలు నిమజ్జనం సమయంలో అమలు చేయనున్నారు. ఇదే సమయంలో సికింద్రాబాద్ నుంచి వచ్చే మరో ఊరేగింపు కర్బలా మైదాన్, కవాడిగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ చౌరస్తా, నారాయణగూడ చౌరస్తా, హిమాయత్‌నగర్ చౌరస్తా, లిబర్టి మీదుగా ట్యాంక్‌బండ్ వరకు వుండనుంది. దీం తో పాటు తూర్పు మండలం నుంచి వచ్చే ఊరేగింపు రామాంతపూర్, శివం రోడ్ , ఓయు మార్గం, శంకర్‌మఠ్, ఫీవర్ ఆసుపత్రి, బర్కత్‌పురా, నారాయణగూడ, లిబర్టి మీదుగా ట్యాంక్‌బండ్‌కు వరకు రానుంది. సైదాబాద్, దిల్‌సుక్‌నగర్‌ల నుంచి వచ్చే మరో ఊరేగింపు నల్లగొండ చౌరస్తా, అంబర్‌పేట్, మూసారంబాగ్, అంబర్‌పేట్ ల మీదుగా నారాయణగూడ వద్ద ప్రధాన ఊరేగింపులో కలవనుంది. పశ్చిమ మండల పరిధిలోని టోలిచౌకి నుంచి వచ్చే ఇంకో ఊరేగింపు రేతిబౌలి, మొహదీపట్నం, మాసాబ్‌ట్యాంక్, లక్డికాపూల్ మీదుగా సచివాలయం, ఎన్టీఆర్ మార్గ్ వద్ద ప్రధాన ఊరేగింపులో చేరనుంది. ఎర్రగడ్డ నుంచి వచ్చే మరో ఊరేగింపు పంజాగుట్ట, ఖైర తాబాద్, లక్డికాపూల్, సచివాలయం మీదుగా ఎన్టీఆర్ మార్గ్ వద్ద ప్రధాన ఊరేగింపులో చేరనుంది. పశ్చిమ మండల పరిధిలోనే గల మంగల్‌హాట్ , సీతారాంబాగ్, గోషామహల్ నుంచి వచ్చే ఇంకో ఊరేగింపు మోజంజాహీ మార్కెట్ వద్ద పధాన ఊరేగింపులో కలవనుంది. కాగా నిమజ్జనం తిలకించేందుకు వచ్చే వారు అత్యవసర స మయాల్లో హెల్ప్‌లైన్ కోసం ఏర్పాటు చేసిన 040-27852482, 8712660600, 9010203626 నంబర్లకు ఫోన్ చేయాలని కొత్వాల్ ఆనంద్ కోరారు. నిమ జ్జనం రోజున సందర్శకులు సొంత వాహనాల్లో కాకుండా మెట్రో రైలులో ప్రయాణించడం మంచిదని ఆయన తెలిపారు. నిమజ్జనం కోసం పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ పోలీ సులను నియమించారు. వీరంతా 24 గంటల పాటు విధుల్లో వుండేలా ఏర్పాట్లు చేశారు. ఇక నిర్వాహకులు నిమజ్జన కార్యక్రమాన్ని తొందరగా పూర్తి చేయాలని కొతా వ్ల్ కోరారు. ఇక నిమజ్జనం రోజున ఊరేగింపు జరిగే మార్గాలలో గురువారం ఉదయం ఆరు గంటల నుంచి శుక్రవారం ఉదయం పది గంటల వరకు సాధారణ వాహ నాలకు అనుమతి వుండదు. ఇదే సమయంలో ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్ ప్రాంతాలలో గురువారం ఉదయం ఆరు గంటల నుంచి శుక్రవారం సాయంత్రం వరకు ఆంక్షలు అమలు చేయనున్నారు. పరిస్థితులను బట్టి ఈ ఆంక్షలను ముందుగానే తొలగించడం లేదా పొడిగించడం చేస్తారు. ఇక శంషాబాద్ విమానాశ్రయానికి వె ళ్లేవారు, అక్కడి నుంచి వచ్చే వారు ట్యాంక్‌బండ్ పరిసరాలలోని మార్గాలకు బదులు వేరే మార్గాలను ఎంచుకోవాలని కొత్వాల్ కోరారు. దీంతో పాటు సికింద్రాబాద్ రై ల్వే స్టేషన్‌కు వెళ్లేవారు అక్కడి నుంచి వచ్చే వారు నిమజ్జన ఊరేగింపు మార్గాలు కాకుండా వేరే మార్గాలలో వెళ్లాలని కమిషనర్ కోరారు. కాగా ట్యాంక్‌బండ్‌లో నిమజ్జ నం కోసం వచ్చే వాహనాలు నిమజ్జనం ముగిసిన తరువాత నెక్లెస్ రోడ్, ఖైరతాబాద్ ఫ్లై ఓవర్, ఖైరతాబాద్ చౌరస్తా, తెలుగుతల్లి విగ్రహం, గోషాల, బండ మైసమ్మ, ఇందిరా పార్క్ ప్రాంతాల మీదుగా వెళ్లాల్సి వుంటుంది.

### ట్రాఫిక్ మళ్లింపు వివరాలు

ఇక నిమజ్జనం సందర్భంగా దక్షిణ మండల పరిధిలో కేశవగిరి, ఓల్డ్ కర్నూల్ రోడ్, ఇంజన్‌బౌలి, సిటీ కాలేజి వరకు వాహనాలు అనుమతిస్తారు. తూర్పు మండల పరిధిలో చంచల్‌గూడ చౌరస్తా, మూసారాంబాగ్ చౌరస్తా, తోప్‌ఖానా చౌరస్తా, ఏఆర్ పెట్రోల్ బంక్, సెంట్రల్ జోన్ పరిధిలో చాపెల్ రోడ్, స్కైలైన్ రోడ్, కవాడిగూడ మార్గంలో గల పలు ప్రాంతాలలో ఆంక్షలు వుంటాయి. ఉత్తర మండల పరిధిలో నెక్లెస్ రోడ్‌లో వాహనాలను పూర్తిగా అనుమతించరు. అంతర్ రాష్ట్ర వాహనాలను ని మజ్జనం రోజున 30 గంటల పాటు జంట నగరాలలో అనుమతించరు. ఈ వాహనాలు అవుటర్ రింగ్ రోడ్డు మీదుగా రాకపోకలు సాగించాల్సి వుంటుంది. అంత రాష్ట్ర, సిటీ ఆర్టీసీ బస్సులు తమకు కేటాయించిన ప్రాంతాల నుంచే రాకపోకలు సాగించాల్సి వుంటుంది. ప్రైవేటు బస్సులు కూడా ఈ నిబంధనలను పాటించాల్సి వుంటుంది.

### పార్కింగ్ కేంద్రాల వివరాలు...ఆర్టీసి బస్సుల మార్గాలు

కాగా నిమజ్జనం కోసం వచ్చే సందర్శకులు తమ వాహనాలను ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్, ఎంఎంటిఎస్ స్టేషన్, ఎన్టీఆర్ స్టేడియం, లోయర్ ట్యాంక్‌బండ్ రోడ్, పబ్లిక్ గార్డెన్స్, రంగారెడ్డి జిల్లా జెడ్‌పి కార్యాలయం, నిజాం కాలేజి, బుద్ద భవన్, గోసేవా సదన్ వద్ద నిలిపేందుకు అనుమతిస్తారు. కాగా ట్యాంక్‌బండ్ వద్ద ని మజ్జనం కోసం వచ్చే వాహనాలు తిరుగు ప్రయాణంలో డిబిఆర్ మిల్స్, కవాడిగూడ, ముషీరాబాద్, విద్యానగర్‌ల మీదుగా వెళ్లాల్సి వుంటుంది.




### ఆయా ప్రాంతాల్లో నిమజ్జనానికి ఏర్పాటు చేసిన కృత్రిమ కొలనుల వివరాలు

సంజీవయ్య పార్క్, జలవిహార్, పివి నరసింహారావు మార్గ్, రాజన్న బావిల వద్ద బేబీ పాండ్స్ ఏర్పాటు చేశారు. దీంతో పాటు ఎన్టీఆర్ స్టేడియం, ఐ మాక్స్ థియేట ర్, మారెడ్‌పల్లి, చిలకలగూడల వద్ద గ బల్దియా గ్రౌండ్స్, అంబర్‌పేట్ ప్లే గ్రౌండ్స్, ఆజాద్‌నగర్, మూసారాంబాగ్ కృష్ణ తులసినగర్ పార్క్, కుల్సుంపురా, నాం పల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లలో పోర్టబుల్ రబ్బర్ ట్యాంకులు ఏర్పాటు చేశారు. దీంతో పాటు సైదాబాద్‌లోని ఏక లవ్య నగర్, గౌలిపురాలోని బతుకమ్మబావి, పివి నరసింహా రావు ఎక్స్‌ప్రెస్ హైవే కింది భాగంలో పిల్లర్ నంబర్ 54 వద్ద, చింతల్‌బస్తీ, గుడిమల్కాపూర్‌లోని అన్నపూర్ణ దేవాలయం, థోబీఘాట్. ఎన్టీఆర్ స్టేడియం, అంబర్‌పేట్ డంపింగ్ యార్డ్, చిలకలగూడ మున్సిపల్ స్టేడియంలలో ఎగ్జావేషన్ వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేశా రు. వీటిని కూడా ఆయా ప్రాంతాల ప్రజలు నిమజ్జనం కోసం వాడుకోవాలని కమిషనర్ ఆనంద్ కోరారు.

# ఒవైసి, బిజెపి కారణంగానే మతఘర్షణలు

**కాళేశ్వరంలో రూ. 49 కోట్ల అవినీతి కాగ్ ధ్రువీకరణ**

**రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్**

**హైదారాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో మతఘర్షణలకు ఓవైసి, బిజెపి కారణమని అసదుద్దీన్ తండ్రి సలావుద్దీన్ బిజెపి నేత ఆలె నరేంద్ర లు కారణమని తెలంగాణ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ ఆరోపించారు. బుధవారం గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ దేశంలో మతసామరస్యం రెచ్చగొట్టింది వీళ్ళిద్దరు అని ఆయన అన్నారు. కాళేశ్వరంలో 49వేల కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని కాగ్ ధృవీకరణ చేసిందని మధుయాష్కి గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నీతి నిజాయితి కలిగిన పార్టీ అని ఆయన పేర్కొన్నారు. విభజన చట్టంలో హైదరాబాద్ రాజధాని చేర్చింది కాంగ్రెస్ పార్టీ కారణంగానే అని ఆయన అన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి బిఆర్ఎస్ నివాళ్ళు అర్పించలేదు. కెటిఆర్ సతిమణి ఎక్కడనుంచి వచ్చింది అని ఆయన ప్రశ్నించారు. ఏటా 2లక్షల ఉద్యోగాలు ఇస్తాము నిరుద్యోగ భృతి చెల్లిస్తాము రాహూల్ గాంధీ వరంగల్ సభలో పెట్టినట్లు రెండు లక్షల రూపాయల అప్పు ప్రతిఒక్కరికి మాఫీ చేస్తాము అని ఆయన ఖరాఖండిగా తెలిపారు.

## ఆసియా గేమ్స్‌లో స్వర్ణ పతకం సాధించిన ఈషాసింగ్ టీమ్‌కు సిఎం కెసిఆర్ అభినందనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 27:** చైనాలో జరుగుతున్న ఆసియా గేమ్స్ 2023లో మహిళల 25 మీటర్ల పిస్టల్ టీం ఈవెంట్(షూటింగ్)లో తెలంగాణ బిడ్డ ఈషా సింగ్ టీం స్వర్ణ పతకం సాధించడం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈషా సింగ్ టీం 1759 పాయింట్లతో భారత్‌కు గోల్డ్ మెడల్ సాధించి,టీమ్ స్పిరిట్‌ను చాటిందని సిఎం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అమలు చేస్తున్న పటిష్ట కార్యాచరణే జాతీయ,అంతర్జాతీయ క్రీడా వేదికల్లో తెలంగాణ క్రీడాకరులు కనబరుస్తున్న ప్రతిభకు నిదర్శనమని సిఎం అన్నారు. తెలంగాణ క్రీడాకారులు రానున్న రోజుల్లో మరెన్నో పతకాలు సాధించి,తెలంగాణ ఖ్యాతిని జగద్వితం చేయాలని సిఎం ఆకాంక్షించారు.

## మణిపూర్‌లో రాజ్యమే హింసను ప్రేరేపిస్తోంది

**హక్కుల సంఘం సీనియర్ నేత ప్రొ.హరగోపాల్**

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మణిపూర్‌లో రాజ్యమే హింసను ప్రేరేపిస్తోందని, హింసకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని పౌర హక్కుల సంఘం సీనియర్ నాయకుడు ప్రొఫెసర్ జి.హరగోపాల్ ఆరోపించారు. సమస్యలను పరిష్కారించాల్సిన ప్రభుత్వాలే హింసకు పూనుకున్నాయని, క్రిష్టియన్లు, హిందువుల మధ్య ఘర్షణలను సృష్టించాయని ఆరోపించారు. బుధవారం ఎస్ఎస్ఎస్‌లో రాష్ట్ర పౌర హక్కుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఆర్థిక వ్యవస్థ, రాజ్యాంగ వ్యవస్థలో సంక్షోభం నెలకొనడం వల్లనే మణిపూర్‌లో అల్లర్లకు కారణమని, మణిపూర్‌లో జరుగుతున్న దుర్మార్గాన్ని అర్థం చేసుకోవాలని, దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఎడిటర్స్ గిల్డ్‌పైన పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని హరగోపాల్ డిమాండ్ చేశారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, జి.నారాయణరావు, సీనియర్ నాయకుడు డి.సురేష్‌కుమార్ మాట్లాడుతూ మణిపూర్ మారణకాండకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాల న్నారు. ప్రజల మధ్య వైరుధ్యాలను పరిష్కారించాల్సిన న్యాయ స్థానాలు మణిపూర్ ప్రజల మధ్య చిచ్చురేపుతున్నాయని ఆరోపించారు.



మణిపూర్‌లో పర్యటించిన సందర్భంగా తీసిన ఫొటోలను ప్రదర్శిస్తున్న హరగోపాల్ తదితరులు

## బిసిలకు కాంగ్రెస్ 60 అసెంబ్లీ సీట్లు కేటాయించాలి

**మాణిక్‌రావు ఠాక్రేకు జాజుల వినతి**

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలకు 60 సీట్లు కేటాయిం చాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలంగాణ కాంగ్రెస్ ఇన్ చార్జ్ మాణిక్‌రావు ఠాక్రేను కోరారు. ఈమేరకు బుధవారం పలువురు బిసిసంఘాల ప్రతి నిధులతో కలిసి గాంధీభవన్‌లో ఠాక్రేతో భేటీ అయ్యారు. ఈసందర్భంగా రాష్ట్రంలో బిసివాదం బలంగా ఉన్న నియోజవర్గాలు, అభ్యర్థుల బలా బలాలపై ఠాక్రేకు వివరించారు. అనంతరం శ్రీని వాస్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ బిసిలకు 60 సీట్లు కేటాయిం చడంతోపాటు కర్ణాటక తర హాలో ఇక్కడ కూడా బిసి ముఖ్యమంత్రిని చేయా లన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ చేసిన ఉదయ్ పూర్ డిక్లరేషన్‌ను తెలంగాణలో కచ్చి తంగా అమలు చేయాలని ప్రతి ఉమ్మడి జిల్లాను యూని ట్‌గా తీసుకుని టికెట్లు కేటాయించాలన్నారు.

## గేరు మార్చినా ఉపయోగం లేదు

**అన్నిరంగాల్లో రాష్ట్రం సర్వనాశనం**

**టిడిపి సీనియర్ నేత కళావెంకట్రావు**

**అమరావతి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రజలంతా వైఎస్సార్సీ అరాచక, దౌర్జన్య,మోసపూరిత పాలన పట్ల ఉగ్రులై నిన్ను భరించలేం జగన్‌రెడ్డీ..అని అంటుంటే... సిఎం జగన్ మాత్రం 'ఆంధ్రాకు మళ్లీ జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమం చేపట్టటం సిగ్గుచేటని టిడిపి సీనియర్‌నేత, మాజీ మంత్రి కళా వెంకట్రావు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో విధ్వంసం, విద్వే షంతో అన్ని రంగాలను నాశనం చేసి అన్నివర్గాల ప్రజలను సమస్యల వలయంలోకి నెట్టారన్నారు.

నిన్నగాక మొన్న ఇండియా టుడే సీఓటర్ నిర్వహిం చిన సర్వేలో వైఎస్సార్సీకి 3 స్థానాలకు మించి రావన్న విషయం బట్టబయలైందని అన్నారు. ఇపుడు 175 స్థానాల్లో గెలుపంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ ప్రజలను మభ్యపెట్టటానికి జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి అరాచకాలను, అప్రజాస్వామిక నిర్ణయాలను నిరసిస్తూ వైఎస్సార్సీ శ్రేణులు టిడిపిలోకి చేరుతు న్నారని అన్నారు. సర్పంచ్‌లు టిడిపిలోచేరుతుంటే వారిని కిడ్నాప్ చేయటానికి యత్నించారన్నారు.. రాష్టానికి జగన్ రెడ్డి పాలన ఒక యమగండంగా మారిందన్నారు. ఎందుకు జగన్ ఆంధ్రాకు కావాలో ఆయన చెప్పా లన్నారు. 2.13 లక్షల ఉద్యోగాలను ఇవ్వకుండా యువతను మోసం చేసినందుకా? కమీషన్ల కోసం పరిశ్రమల్ని తరిమేసి యువతకు ఉపాధి లేకుండా చేసినందుకా? అని ప్రశ్నించారు.

# బిఆర్ఎస్ ఆరిపోయే దీపం..



బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెరలో మీడియాతో మాట్లాడుతున్న బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్

- కెసిఆర్ ప్రభుత్వాన్ని పాతరేసే రోజు దగ్గరలోనే..
- కుమ్మెరలో రైతు ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే
- బాధిత కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
- ప్రధాని మోడీ బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** కేసీఆర్ పాలన ఆరిపోయే దీపమని,కేసీఆర్ ప్రభుత్వాన్ని బొందపెట్టే రోజు అతి దగ్గరలోనే ఉన్నాయని బీజేపీ ఎన్నికల నిర్వాహణ కమిటీ అధ్యక్షుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం ఆయన పాలమూరు జిల్లాలో పర్యటించారు. భూత్పూర్ మండలంలోని అమిస్తాపూర్ వద్ద బీజేపీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు అల్లాజి కుటుంబాన్ని పరామర్శించారు.

ఈ సందర్భగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆయన కొడుకు కేటీఆర్ ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ప్రధాని నరేంద్రమోడీని నైతిక విలువలు లేకుండా విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడడానికి కేంద్రంలో బీజేపి సర్కార్ పుణ్యమేనని స్పష్టం చేశారు. బీజేపీ సహకారంతో అధికారం చేపట్టిన కేసీఆర్ నేడు నోటికి అడ్డుఅదుపూ లేకుండా మాట్లా దుతున్నాడని విమర్శిం చారు. మోడీ గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో భారతదేశాన్ని ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలిపారని పేర్కొన్నారు. జీ-20దేశాల శిఖరాగ్ర సమావేశాలు సమర్థవంతంగా నిర్వహించి, చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ ధ్రువంపైకి పంపి భారత విజయపతాకాన్ని ఎగురవేయింపజేసిన ఘనుడు, మహామేధావి ప్రధాని నరేంద్రమోడీ అని పేర్కొన్నారు. పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా వట్టెం రిజర్వాయర్ భూ నిర్వాసితుడైన కుమ్మెర గ్రామానికి చెందిన అల్లాజికి ఎకరాకు రూ.2లక్షలకు పరిహారం నిర్ణయిస్తే ఆవేదన చెంది ఆత్మహత్య చేసుకున్నాడని, కానీ ఇది ప్రభుత్వ హత్య అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎక్కడైనా రూ.2లక్షలకు ఎకర పొలం దొరకడం సాధ్యమేనా అని ప్రశ్నించారు. ప్రాజెక్టుల నిర్మాణానికి భూ సేకరణ అవసరమే కానీ వాటికి ఆర్భాటాలు చేసేందుకు భూమిని సేకరించడం న్యాయం కాదని, స్థానిక ఎమ్మెల్యే అధికారులు న్యాయ స్థానాన్ని కూడా మోసం చేశారని ఆరోపించారు. అల్లోజి కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పూర్తి బాధ్యత వహించి బాధిత కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలన్నారు.

రైతుల ఆత్మహత్యలకు కారణమైన కల్వకుంట్ల పాలనకు చరమగీతం పాడాలని, రూ.5 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి రాష్ట్రం వెళ్లిపోయిందని, నిధులు లేక నిలిచిపోయిన అమలు కానీ పథకాల పేరిట ఆశ చూపి మరోసారి గద్దె నెక్కేందుకు దొర సిద్ధమయ్యారని,దీనిని తెలంగాణ ప్రజలు గమనించి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మరోసారి మోసపోవద్దన్నారు. ఈటల వెంట జాతీయ బీసీ మాజీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి, బీజేపీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిలీప్‌చారి, ఎగ్గని నర్సింహులు, సుదర్శన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కొండ మణెమ్మ, నాగేష్, సతీష్ మాదిగ, సుధాకర్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి ఉన్నారు.



అటవీశాఖ నిర్మించిన నూతన ఏకో పార్క్‌ను బుధవారం ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి

## నగరవనాలన్నీ వచ్చే ఎన్నికల్లోపు పూర్తిచేసి ప్రజలకు అంకితం

**ఎపి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

**మంగళగిరి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మొదలు పెట్టిన నగరవనాలన్నీ వచ్చే ఎన్నికల్లోపు పూర్తిచేసి ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళగిరి తాడేపల్లి రోడ్డు మార్గంలో ఎయిమ్స్ ఆస్పత్రికి సమీపంలో ప్రజలకు ఆహ్లా దాన్ని అందించేందుకు 20హెక్టార్ల విస్తీర్ణంలో అటవీశాఖ నిర్మించిన నూతన ఏకో పార్క్‌ను బుధ వారం ఉదయం రాష్ట్ర ఎనర్జి,ఎన్విరాన్‌మెంట్, ఫారెస్టు, సైన్స్ అండ్ టెక్నాలజీ, మైన్స్ అండ్ జియాలజీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు, శాసన సభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిలతో కలసి ప్రారంభించారు. అనంతరం మీడి యాతో మంత్రి పెద్దిరెడ్డి మాట్లా డుతూ వినూ త్నంగాపట్టణాలకు దగ్గరలోఉన్న అటవీ ప్రాంతంలో ఆహ్లాదకర నిర్మాణాచే చేసి వాటికి నగరవనాలని పేరు పెట్టడం జరుగుతుందన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B)
డివిజన్, కామారెడ్డి కార్యాలయం
నిట్ నెం.16/DB/HD/KMR/R&B/2023-24
తేదీ: 25-09-2023
కామారెడ్డి (R&B) డివిజన్‌లో నిర్వహణ గ్రాంట్‌లో (5 పనులు మరియు నాన్-ప్లాన్ క్రింద (3) పనులు మంజూరైన (8 నం.లు) పనులకు టెండర్‌లు కోరుతున్నారు. మొత్తం ధర 8 పనులకు :రూ.74.00 లక్షలు. ప్రారంభ తేదీ 29.09.2023 నుండి 07.10.2023కు ప్రమరణ తేదీ నుండి (7) రోజులు అందు బాటులో ఉంటుంది. తదుపరి వివరాలు www. tender.telangana.gov.in వద్ద.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B)
DIPR.No. 1826-DP/CL/Advt/1/2023-24
తేదీ: 27.09.2023

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనములశాఖ
'ఇ'ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నం.15/1 నుండి 8/TS/TO/EE/R&B/MBD/2023-24, తేదీ: 22.09.2023.
పనుల సంఖ్య(08). మొత్తం ECV : అంచనా ధర (రూ.లక్షలలో): 63.28. బిడ్ డాక్యుమెంట్‌ల యొక్క జారీ: 26.09.2023 మ.3.00గం. నుండి 03.10.2023 మ.3.30గం.ల కు. బిడ్స్ దాఖలుకు చివరి తేదీ, సమయం: 03.10.2023 మ.3.30గం.ల వరకు. టెండర్లు తెరచు తేదీ: 03.10.2023 సా.4.00గం.ల తరువాత. ఫోన్ నెం.08719-240716. తదుపరి వివరాలు @https://tender.telangana.gov.in చూడవచ్చును.
సం/-. జిల్లా రోడ్లు మరియు భవనముల శాఖాధికారి (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), మహబూబాబాద్
DIPR.No.1841-DP/CL/Advt/1/2023-24 తేదీ: 27.09.2023

వార్త

ఏమీ తెలియని అమాయకులకు
మౌనమే సగం బలం.

- సాధి

# ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న కల్తీపాలు!

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడంలేదు. దేశంలో రాను రాను కల్తీ పెరుగుతున్నది. తాగేనీటిలో కల్తీ, పప్పులో కల్తీ, చివరకు ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ అన్నింటికి మించి పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ, ఇదీఅది అనితేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది.మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ జరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు చట్టాలు ఉన్నాయి. ఆ చట్టాలు అమలుచేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు.కానీ ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ కల్తీ మానవ జీవనానికి సవాల్‌గా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదేదో మూడోకంటికి తెలియకుండా జరగడంలేదు. బహిరంగ వ్యాపారమే. పాలల్లోనే కాదు పాల ద్వారా తయారయ్యే నెయ్యి, ఇతర తీపిపదార్థాలు,బట్టర్ లాంటివి కూడా కల్తీమయం అయిపోతున్నాయి. మొన్న హైదరాబాద్‌లో కేజీల కొద్దీ కల్తీనెయ్యి పట్టుబడింది. కొందరిని అరెస్టు చేశారు. వారు ఎంతోకాలంగా పాల ఉత్పత్తులను కల్తీ చేస్తూ అమ్ముకుంటున్న విషయం దర్యాప్తులో బయటపడింది. ఇక ఉత్తర భారతదేశంలో అనేక ప్రాంతాల్లో పాలల్లో కల్తీ ప్రమాదకరస్థాయికి చేరుకుందని చెప్పొచ్చు. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దేశప్రజలకు విక్రయించే పాలల్లో అరవైశాతంపైగా కల్తీవేనన్న వాస్తవాన్ని సాక్షాత్తు జాతీయ ఆహార భద్రత ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది.ఈ దురాఘాతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నాయి. యేడాదియేడాదికి పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడంలేదు. ప్రస్తుత లెక్కల ప్రకారం చూసినా దేశవ్యాప్తంగా ముప్ఫైశాతంపైగా లోటు కన్పిస్తున్నట్లు అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. వర్షాకాలంలో కొంత ఉత్పత్తి పెరిగినా ఎండాకాలం వచ్చేసరికి గణనీయంగా పడిపోతున్నది. ఉత్పత్తికి, వినియోగానికి ఉన్న వ్యత్యాసాన్ని భర్తీ చేసేందుకు పెద్దఎత్తున కల్తీకి పాల్పడుతున్నారు. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో తనిఖీలు చేస్తే పాలల్లో భారీ ఎత్తున కల్తీ బయటపడింది.ఇక గ్రామాల నుంచి నగరాలకు వచ్చే పాలఅమ్మకందార్లు ఎక్కడపడితే అక్కడ ఏ నీళ్లంటే ఆ నీళ్లను పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పాల ఉత్పత్తులను పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. గతంలో కూడాభారీ ఎత్తున చిన్న సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలు ఇచ్చే సంకరజాతి ఆవులను,గేదెలను సరఫరా చేశారు.అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో గిట్టుబాటుకాక ఎనభై శాతం మంది రైతులు పాడిపశువులను అమ్ముకున్నారు. గ్రామాల్లో పాలఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. ఫలితంగా గ్రామాల నుంచికాకుండా పట్టణాల నుంచి నగరాల నుంచి గ్రామాలకు పాలు సరఫరా అయ్యే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి.మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితే తప్ప కోట్లాది గ్రామీణ పేద ప్రజలపరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. పాల ఉత్పత్తి అందుకు ఒకమార్గం. కానీ పరిస్థితులు అందుకు భిన్నంగా మారిపోయాయి. చిన్న, సన్నకారు రైతుల్లో అధికశాతం పాల ఉత్పత్తికి మంగళం పాడారనే చెప్పొచ్చు. మధ్యతరగతి, పెద్దరైతులు కూడా పాడిపరిశ్రమ పట్ల పెద్దగా శ్రద్ధచూపడం లేదు.గతంలో ఎన్నో భూములు విస్తారంగా ఖాళీగా ఉండేవి. అటు ప్రభుత్వ భూములు, ఇటు పెద్దల బీడుభూములు ఎన్నోపశువులు మేపుకోవడానికి ఉపయోగించుకునేవారు. భూముల డిమాండ్ పెరగడంతో ఎక్కడికక్కడ భూముల చుట్టూ పటిష్టమైన కంచెలు ఎవరికివారు వేసుకున్నారు. దీంతో పశువులు మేయడానికి భూములు లేకుండాపోయాయి. భూములు లేనివారు పశువులను పెంచుకునే అవకాశాలు తగ్గిపోయాయి. పెద్ద రైతులేమో ఆవైపు దృష్టిపెట్టడం లేదు. కూలీల సమస్య తీవ్రరూపం దాల్చడంతో అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. దీంతోగ్రామాల్లో పాడిపరిశ్రమ పతనం అంచునకు చేరిందని చెప్పొచ్చు. ఇక ప్రైవేట్ సంస్థలు నిర్వహిస్తున్న పెద్ద పెద్ద డయిరీల్లో అధికశాతం నష్టాల ఊబిలో కూరుకుపోయి కొన్నిమూతపడినా, మరికొన్ని అదే బాటలో పయనిస్తున్నాయి. ప్రభుత్వాల నుండి ప్రోత్సాహకాలు అంతంతమాత్రంగానే ఉండడంతో అసలు పాడిపరిశ్రమ మనుగడ సాగించగలదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి పాడిపరిశ్రమను ప్రోత్సహించకపోతే రాబోయే రోజుల్లో స్వచ్ఛమైన పాలు దొరకడం ప్రశ్నార్థకమే.

దేనిని విశ్వసించాలి, దేనిని కోరాలి, దేనిని విధిగా నిర్వహించాలన్న మూడు విషయాలను ముక్తి సాధకుడు ముఖ్యంగా తెలుసుకోవాలి.



థామస్ ఆక్వినాస్

మేధావులు తమ మేధను చదువుకోవడానికి ఉపయోగించే లాంతరులా కాక, అందరికీ దారి చూపే లైట్‌హౌస్‌గా ఉపయోగించాలి.



హెచ్.డబ్ల్యు. బీచర్

## ప్రజావాక్కు



### ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలికాలంలో పశుసంపద గణనీయంగా పెరుగుతోంది.ప్రస్తుతం 30లక్షలకుపైగా కుటుంబాలు పశుపోషణపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. వ్యవసాయం చేయడంవల్ల వచ్చే ఆదాయం పెట్టిన పెట్టుబడి ఖర్చులకే సరిపోతుండడం వల్ల ఇతర ఆదాయ మార్గాలను కర్శకులు ఎంచుకుంటున్నారు. అయితే పశుసంపద పెరుగుతున్న దానికి అనుగుణంగా మానవ వనరులు పెరగడం లేదు. వైద్యసిబ్బంది కొరత వల్ల రాష్ట్రంలోని అనేక గ్రామాల్లో పశువైద్య శాలలు మూతపడే దశకు చేరుకున్నాయి. ప్రభుత్వం పశుసంపద అభివృద్ధికి పలు పథకాలను అమలు చేస్తోంది. ఇందులో భాగంగా గొర్రెలు, మేకలువంటి వాటిని అందచేస్తోంది. గొర్రెలపంపిణీ తర్వాత వాటి సంఖ్య పెరుగుతూ వస్తోంది. కానీ వీటి పెరుగుదలకు అనుగుణంగా పశువైద్యసిబ్బంది పోస్టులను భర్తీ చేయడం లేదు. ప్రస్తుతం పశువైద్య శాఖలో 255కిపైగా సిబ్బంది నియామకాలను చేపట్టాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### బెట్టింగ్ మత్తులో యువత

క్రికెట్ క్రీడలో అసామాన్యమయిన క్రీడాకారులను గుర్తించి దేశానికిఅందించడమే కాకుండా వారిలోని నైపుణ్యానికి పదును పెట్టి వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచిందని చెప్పడంలో అతిశయోక్తిలేదు. అయితే ఇది నాణానికి ఒకవైపు మాత్రమే. ఫ్రాంచైజ్‌ల తరపున ఆడుతున్న కొంతమంది ఆటగాళ్లు కొన్ని సందర్భాల్లో గెలుపుకోసం ఆరాటంలో ఒకరిపై ఒకరు రాగద్వేషాలను ప్రదర్శిస్తూ తమమధ్య దూరాన్ని పెంచుకుంటున్నారు. దేశం కోసం కలసికట్టుగా ఆడే అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఈ పరిస్థితి కొనసాగితే చాలా ప్రమాదం. బెట్టింగ్ మత్తులో పడుతున్న యువత తమ బంగారు భవిష్యత్తును చేతులారా నాశనం చేసుకుంటున్నారు.

-ఆర్. ప్రకాశరావు, విశాఖపట్నం

### రైతు మెచ్చే పాలన కావాలి

రైతు అనేవాడు ఈ దేశానికి వెన్నెముక లాంటి వారు. రైతులేనిదే ఏ రాజ్యం,దేశం మనుగడ సాగించలేదు. రైతు మంచి పాడిపంటలతో పదికాలాలపాటు సుభిక్షంగా ఉంటేనే ఏదేశమైన, రాష్ట్రమైన, సుఖ,సంతోషాలతో వర్ధిల్లుతుంది. అలాకాకుండా రైతుల జీవితాలు ఒకవేళకష్టాల, నష్టాల ఊబిలో కూరుకుపోయి వారు తీవ్రదారిద్ర్యాన్ని అనుభవిస్తే మాత్రం అదిఏదేశానికైనా,ఏరాష్ట్రానికైనాఎనలేని అరిష్టమే.

- బి.మధు, నంద్యాలజిల్లా

### క్రీడాకారుల పట్ల వివక్ష తగదు

చైనాలో సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 8వరకు జరగనున్న 19వ ఆసియా క్రీడలలో పాల్గొననున్న అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన క్రీడాకారులకు అతిథ్య చైనా ప్రభుత్వం అక్రిడిటేషన్లు, వీసాలు నిరాకరించినట్లు వార్తలు వస్తున్నాయి. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలను తమ భూభాగంలోనివిగా చెప్పుకుంటున్న చైనా ఉద్దేశ్యపూర్వకంగానే అరుణాచల్‌ప్రదేశ్ క్రీడాకారులుఆసియా క్రీడలలో పాల్గొనకుండా అడ్డుపడినట్లు తెలుస్తుంది.ఇది అంతర్జాతీయ క్రీడా నియమాలకు విరుద్ధం. ఇరుదేశాల మధ్య భూభాగ సమస్యలను దౌత్యస్థాయిలో పరిష్కరించుకోవాలి.అంతేకానీ సమస్యను క్రీడలతో ముడిపెట్టడం సమంజసం కాదు. చైనా వైఖరిని క్రీడాభిమానులు ఖండిస్తున్నారు. ఆసియా ఒలింపిక్ మండలి చొరవ తీసుకొని భారత్‌కు చెందిన అరుణాచల్‌ప్రదేశ్‌క్రీడాకారులను ఆసియాక్రీడలలో పాల్గొనేలా చూడాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విద్యాలక్ష్మి పథకం అవసరం

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ డిపార్ట్‌మెంట్, సాంఘిక సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న ఎస్సీ బాలికలకు ఉచితమైన కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజులు, హాస్టల్ వసతి, పుస్తకాలు, దుస్తులు ఉచితంగా అందించి కేజీ టు పిజి విద్యా ఆధ్వర్యంలో నూతన సంక్షేమ పథకాన్ని విదా ్యసంస్కరణలో భాగంగా ప్రవేశపెట్టాలి. దీంతో బాలికల విద్యకు ప్రోత్సాహం లభిస్తుంది. పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### హోటళ్లలో నాణ్యతాలోపం

రాష్ట్రంలో చాలా హోటళ్లలో నాణ్యత ఉండటంలేదు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆహార పదార్థాల నాణ్యత ఉండేలా చూడాల్సిన అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారు. పట్టించుకునే నాథుడే లేడనే ధీమాతో హోటల్ యాజమాన్యం యథావిధిగా నాణ్యత పాటించడం లేదు. ప్రభుత్వ నియమం ప్రకారంహోటల్ యజమానులు వారు అందించే ఉత్పత్తులు సేవ,మెనూ,ధర ట్యాగ్‌ను పోస్ట్‌చేయాలి. అయినప్పటికీఇది సక్రమంగా అమలు చేయబడటం లేదు. వారు అందించే ఆహార నాణ్యతలో కూడా ఎటువంటి మెరుగుదల లేదు. చాలా మంది ప్రయాణికులు గత్యంతరం లేక హోటళ్లకు వెళుతున్నారు. కల్తీ ఆహారం తిని ప్రయాణికులు జబ్బుల పాలవుతున్నారు. ప్రభుత్వం ప్రమాణాలు పాటించని హోటళ్లపై కొరడా ఝుళిపించాలి.

-పి.శివసాయి, నల్గొండజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలి

*విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులు దేశ ఆర్థిక వ్యవస్థలను ఎలా దెబ్బతీస్తాయో 80,90 దశకంలో ఆగ్నేయాసియా దేశాల ఆర్థికవ్యవస్థల పతనం చూస్తే తెలిసిపోతుంది. ఇన్ని దశాబ్దాల అనుభవం ఉన్నా ప్రభుత్వాలు విదేశీ పెట్టుబడుల కోసం ఎగబడుతూ చేయని పనిలేదు. దేశీయ ఆర్థికవ్యవస్థ బలోపేతానికి దేశీయ పొదుపు కీలకం అని సౌత్ కమిషన్ ఏనాడో స్పష్టంగా చెప్పింది. అయినా మన పాలకుల తీరు మారట్లేదు. ప్రజలకు నాణ్యమైన విద్యను ఆరోగ్యాన్ని కల్పించడం, పోషకాహార కల్పన, యువతకి నైపుణ్యాల మెరుగుదల కల్పన వంటివి ప్రభుత్వ తక్షణ ప్రాధమ్యాలు. దేశ పాలకులు వాటిపై దృష్టిపెడితేనే దేశంలో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి.*

పి.సతీష్

దేశ రాజధాని ఢిల్లీ వేదికగా 18వ జి-20 సమావేశాలను కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. ఇందుకోసం రూ.900 కోట్లు బడ్జెట్‌గా అనుకున్న ప్పటికీ దాదాపు రూ. నాలుగువేల కోట్లకు పైగా ఖర్చు చేసింది. ముగింపు ప్రసంగంలో భాగస్వామ్య దేశాలకు కృతజ్ఞతలు చెప్పిన ప్రధాని మోడీ ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తుకు సంబంధించిన విజన్‌పై చేస్తోన్న కృషికి జి-20 వేదికగా మారడం తనకు సంతోషాన్నిచ్చిందన్నారు. జి-20 సమావేశాలకు విచ్చేసిన అతిథులకు బంగారు పళ్లెంలో వడ్డించారని పత్రికలలో వార్తలు వచ్చాయి. మరోవైపు మనదేశ ప్రజలు నిరుద్యోగం, చాలీచాలని వేతనాలు, కుటుంబ బడ్జెట్‌ను ధ్వంసం చేస్తున్న ఆకాశాన్నంటే ధరల లాంటి సమస్యలతో సతమతమవుతున్నారనేది చేదు వాస్తవం. కుటుంబాల పొదుపు సగానికిసగం పడిపోయిందని ప్రజల కొనుగోలు శక్తి నానాటికీ తీసికట్టుగా మారిందనే విషయాన్ని తాజాగా ఆర్థిక గణాంకాలు చెప్తున్నాయి. మనదేశం బ్రిటన్‌ను దాటి ఐదోవ ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెగ సంబరపడిపోతున్నారు. అయితే బ్రిటన్ ప్రజల తలసరి ఆదాయం 49,400 డాలర్లు కాగా, మనదేశ ప్రజల తలసరి ఆదాయం సుమారు 2,500 డాలర్లు. అంటే తలసరి ఆదాయం విషయంలో మనకు, బ్రిటన్‌కు దాదాపు 20 రెట్లుతేడా! మనదేశ ఆర్థిక వ్యవస్థ బ్రిటన్‌ను మించిపోతే మనదేశ ప్రజలకు ఏం ఒరిగింది?ప్రపంచ దేశాల్లో తలసరి ఆదాయం విషయంలో మనదేశస్థానం 138. జి-20దేశాల్లో ఇండియా స్థానం18. ఆకలి సూచికలు, మానవాభివృద్ధి సూచికలు, స్వేచ్ఛ, ప్రజల జీవన ప్రమాణాలు ఇలా ఎందులో చూసినా జి-20 దేశాల్లో మన స్థానం తీసికట్టుగానే ఉంది. 1980లో ఇండియా, చైనా ఆర్థిక వ్యవస్థలు సమాన స్థాయిలో ఉంటే నేడు చైనా ఆర్థికవ్యవస్థ మన కంటే ఐదురెట్లు ఎక్కువ. చైనా ప్రస్తుతం ప్రపంచంలో 2వస్థానంలో ఉంది. ఎన్ని ప్రతికూలతలు ఎదుర్కొన్నా చైనా ఇప్పటికీ ప్రపంచానికే గ్రోత్ ఇంజిన్‌గా ఉంది. దీనికి ప్రధాన కారణం చైనా ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ పాత్ర గణనీయం.ఫార్చ్యూన్ 500 కంపెనీలలో చైనాప్రభుత్వరంగ సంస్థలు గణనీయమైన సంఖ్యలో ఉంటే, మనదేశానికి చెందిన ఎల్ఐసి, ఎస్‌బిఐ వంటి అతి కొద్ది ఆర్థికసంస్థలే స్థానం సంపాదించాయి. అమెరికా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్, ఇజ్రాయెల్ వంటి దేశాలు శాస్త్ర సాంకేతిక రంగాల్లో వారి దేశ జిడిపిలలో నాలుగుశాతంపైగా నిధులు ఖర్చుపెడుతుంటే మనదేశం కేవలం 0.65శాతం నిధులు ఖర్చుపెడుతోంది. పేటెంట్స్ కోసం దరఖాస్తులు చేసే విషయంలో ప్రపంచంలో చైనా మొదటిస్థానంలో ఉంటే అమెరికా, జపాన్‌లు తరువాతి స్థానాల్లో ఉన్నాయి. ఈ విషయంలో మన పరిస్థితి వర్ణనాతీతం. ప్రపంచ ఆకలిసూచిలో మనదేశ స్థానం నానాటికీ దిగజారిపోతుంది. 121 దేశాల జాబితాతో వెలువడిన ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 107వ స్థానంలో ఉంది.ఒకపక్కన మల్టీ డైమన్షనల్ పావర్టీ సూచికలు తగ్గాయని దాదాపు 13.5 కోట్ల మంది గత ఐదేళ్ల కాలంలో దారిద్ర్యరేఖపైకి ఎగబాకారని ప్రభుత్వ పెద్దలు చెప్తున్నారు. మరొకపక్క దాదాపు 80కోట్ల మందికి గరీబ్ కళ్యాణ్ యోజన పేరుతో ఐదు కిలోల బియ్యం లేదా గోధుమలు, సంక్షేమ పథకాల రూపంలో ఇస్తున్నామని,దీంతో పేద ప్రజలకు పెద్ద లబ్ధి చేకూరుతోందని పత్రికలలో, టీవీ ప్రకటనలలో ప్రచార హోరు గుప్పిస్తున్నారు. 80కోట్లమంది ప్రభుత్వం ఇస్తున్న ఐదు కేజీల తిండిగింజల కోసం ఎదురు చూసే పరిస్థితి ఉంటే వారు ఎలా పేదరికం నుంచి బయటపడినట్లు? ప్రభుత్వలెక్కల ప్రకారం చూసినా దేశంలో 21 శాతంపైబడి కోట్ల పేదలు ఉండడం గమనార్హం. 2019-21 జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే ప్రకారం సగానికిపైగా మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు. వారికి సరైన పోషకాహారం లేకపోవడంవల్లే ఇలా జరుగుతోంది.ప్రజాపంపిణీ వ్యవస్థలో పది కోట్ల మంది ప్రజలకు భాగస్వామ్యం లేదు. ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో 14




శాతం మందికి సంవత్సర కాలంలో సగటు పని దినాల్లో పనిచేసే అవకాశం లేకుండాపోయింది. ప్రఖ్యాత లేగాటమ్ ప్రొస్పెర్టీ సూచికల ఆధారంగా 167 దేశాల్లో మనదేశం 103వ స్థానంలో ఉంది. ఆరోగ్య కల్పన విషయంలో 112వ స్థానంలో, విద్యలో 106వ స్థానంలో, వ్యక్తిగత స్వేచ్ఛ విషయంలో 112వస్థానంలో ఉంది. 2014లో మనదేశం రూ.58.6 లక్షల కోట్ల అప్పును కలిగి ఉంటే 2023 నాటికి అది రూ. 155.6లక్షల కోట్లు దాటింది. 2014 నాటికి సగటు ప్రతీ భారతీయునిపై రూ. 43,124 అప్పు ఉంటే అది రూ. 1,09,373 అయింది. అప్పుల్లో మునిగిపోతోన్న ఆర్థిక వ్యవస్థ తారాజువ్వలా ముందుకు ఎలాపోతున్నట్లు? నిరుద్యోగ సమస్య నేడు చాలా జటిలంగా మారింది.యువకుల్లో నిరుద్యోగిత తారాస్థాయికి చేరింది. వియత్నాం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో లేబర్ పార్టిసిపేషన్ 70 శాతం నుండి 80 శాతం ఉంటే, మనదేశంలో అది గరిష్టంగా 54 శాతం మాత్రమే. ప్రభుత్వరంగ సంస్థల డిపార్ట్‌మెంట్ ఇచ్చిన అధికారిక గణాంకాల ప్రకారం2014 నుండి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో రెండు లక్షల డెబ్బై వేల పర్మినెంట్ ఉద్యోగులు తగ్గిపోయారు. ఈ సంస్థలు గత తొమ్మిదేళ్లలో రూ.2.49 లక్షల కోట్లరూపాయల లాభం ఆర్జించాయి. అదే కాలంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు లక్షల్లో పెరిగారు. సంస్థలు లాభసాటిగా ఉన్నా నియామకాలు జరగడం లేదన్నది సుస్పష్టం. భారతదేశంలో ఆదాయాల వ్యత్యాసం మును ఎన్నడూ చూడని దారుణ స్థితిలో ఉంది. దేశవ్యాప్తంగా ప్రజల కొనుగోలుశక్తి పడిపోతుండడం, నిరుద్యోగం పెరుగుతుండడంపై ప్రతిపక్షాలతోపాటు పలువురు ఆర్థిక నిపుణులు కేంద్ర ప్రభుత్వాన్ని కొంతకాలంగా హెచ్చరిస్తూనే ఉన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచడానికి చర్యలు తీసుకోవాలని చేసిన సూచనలను, ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి వడ్డీ రేట్లు పెంచడమే మార్గం కాదని, ప్రత్యామ్నాయ చర్యలను చేపట్టాలని సూచనలు ఇస్తూనే ఉన్నారు. దేశ ఆర్థికాభివృద్ధి తిరోగమనంలో ఉన్నప్పటికీ కార్పొరేట్ వర్గాలకు చెందిన పైస్థాయి బిలియనీర్ల సంఖ్య ప్రతి యేడాది గణనీయంగా పెరుగుతోంది. వీరి సంపదలోని ఈ అనూహ్య పెరుగుదల ఏ విధమైన ఉత్పత్తి క్రమం నుంచి వచ్చిందికాదు. దేశ సహజ వనరులను, దేశ సంపదను ప్రభుత్వమే కార్పొరేట్‌శక్తులకు తాయిలాలుగా ఇస్తోంది. దేశంలో బడా కార్పొరేట్ సంస్థ చేతుల్లో దేశంలోని పోర్టుల్లో 25 శాతం, సిమెంట్ ఉత్పత్తుల్లో 45 శాతం,స్టీల్ పరిశ్రమలో 33శాతం, టెలికాంలో 60శాతం, బొగ్గు ఎగుమతుల్లో 45 శాతం కేంద్రీకృతమై ఉన్నాయి. దేశం సంపద ప్రైవేట్ గుత్త సంస్థల చేతుల్లో కేంద్రీకృతం కారాదని, ప్రభుత్వం అలాకాకుండా చర్యలు తీసుకోవాలని రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో 39వ అధికరణలో స్పష్టంగా పొందుపరిచారు.మరి సంపద కేంద్రీకృతం అవుతుండడం రాజ్యాంగ ఉల్లంఘన కాదా?కేంద్ర ప్రభుత్వానికి 2014 నుండి ఇప్పటిదాకా పెట్రోల్, డీజిల్ అమ్మకంపై వచ్చిన ఆదాయం రూ.26లక్షల కోట్ల రూపాయల పైమాటే. మనదేశంలో సగటున 26 కోట్ల కుటుంబాలున్నాయని అంచనా. అంటే కేవలం పెట్రోల్, డీజిల్ ధరల రూపేణా ప్రతికుటుంబంపై పడిన అదనపు భారం లక్ష రూపాయలు పైమాటే. కేంద్ర ప్రభుత్వానికి విపరీతంగా వస్తున్నపరోక్ష పన్నుఆదాయంతో ధరలనియంత్రణచేపట్టలేదా? ఒకపక్క ద్రవ్యలోటు పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా అమ్మేస్తున్నారు.మరొకపక్క బడాబాబులు బ్యాంకులకు బకాయిపడ్డ లక్షల కోట్లు పారుబకాయిలను మాఫీ చేస్తున్నారు. గత 9ఏళ్లలో బ్యాంకులకు బకాయిలు పడిన పెద్దల 14.56 లక్షల కోట్ల పారుబకాయిలను మాఫీచేసికేవలం 15శాతం మాత్రమే వసూలు చేయగలిగారు.మూడేళ్లలో ప్రభుత్వరంగ బ్యాంకులను 12కి కుదించారు. 2021-22లో ఎఫ్‌డిఐ రూపేణా రూ.4.37 లక్షలకోట్లు మనదేశ ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశిస్తే 2022-23 సంవత్సరంలో మనదేశంలోకి విదేశీ పెట్టుబడులు భారీగా తగ్గి రూ. 3.67 లక్షల కోట్లు మాత్రమే వచ్చాయి. అస్థిరమైన విదేశీ పెట్టుబడుల కోసం అర్రులు చాస్తున్నారు. విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులు దేశ ఆర్థిక వ్యవస్థలను ఎలా దెబ్బతీస్తాయో 80,90 దశకంలో ఆగ్నేయాసియా దేశాల ఆర్థికవ్యవస్థల పతనం చూస్తే తెలిసిపోతుంది. ఇన్ని దశాబ్దాల అనుభవం ఉన్నా ప్రభుత్వాలు విదేశీ పెట్టుబడుల కోసం ఎగబడుతూ చేయని పనిలేదు. దేశీయ ఆర్థికవ్యవస్థ బలోపేతానికి దేశీయ పొదుపు కీలకం అని సౌత్ కమిషన్ ఏనాడో స్పష్టంగా చెప్పింది.అయినా మన పాలకుల తీరు మారట్లేదు. ప్రజలకు నాణ్యమైన విద్యను ఆరోగ్యాన్ని కల్పించడం, పోషకాహార కల్పన, యువతకి నైపుణ్యాల మెరుగుదలకల్పన వంటివి ప్రభుత్వ తక్షణ ప్రాధమ్యాలు. దేశ పాలకులు వాటిపై దృష్టి పెడితేనే దేశంలో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఊతం ఇవ్వడంద్వారా ఉపాధి కల్పన పెరుగుతుంది. వ్యవస్థను గాడిలో పెట్టె నిర్ణయాలు తీసుకోకపోతే ప్రజల జీవితాలు ఇంకా దుర్భరంగా మారే ప్రమాదం ఉంది. ●

# ఎన్ని చట్టాలు తెచ్చినా మహిళలకు రక్షణ కరవే!

బుగ్గన మధుసూదనరెడ్డి

మన కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిర్భయ, దిశ చట్టాలు తీసుకువచ్చినా మహిళలపై అత్యాచారాల పరంపర మాత్రం దేశంలో నిత్యకృత్యంగా మారడం అత్యంత దురదృష్టకరం. ప్రతిరోజు ఏ పేపర్, ఏన్యూస్ ఛానల్ చూసినా దేశంలోని ఏదోఒక రాష్ట్రంలో మహిళలపై చిన్నారులపై అఘాయిత్యాలు జరిగిన దుర్వార్తలే మన కంట కనపడుతూ ఉంటాయి. ముఖ్యంగా బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి పలు ఉత్తరాది రాష్ట్రాలలో అయితే మహిళలపై అత్యాచారాలు శృతిమించిపోతున్నాయి. అక్కడి రాష్ట్రాలలో మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయడం పోలీసు డిపార్ట్‌మెంట్ వారికి సైతం కూడా శక్తికి మించిన భారంగా పరిణమించి లా అండ్ ఆర్డర్ అనేది కూడా ఒక్కొక్కసారి అక్కడ అదుపు తప్పుతుండటం అత్యంత ఆందోళనకరమైన పరిణామం. మనదేశంలో మహిళలు అన్ని రంగాలలో తమదైన శైలిలో దూసుకుపోతున్నప్పటికీ వారి మాన ప్రాణాలకు మాత్రం మనదేశంలో రక్షణ కరవు అవుతుండడం గగన కుసుమంగా పరిణమిస్తుండడం మనదేశంలో ఏర్పడినఅత్యంత ప్రమాదకర పరిస్థితికి అద్దంపడుతున్నది. ఇందుకు ప్రధాన కారణాలను ఒక్కసారి మనం మననం చేసుకోవాల్సివస్తే నిందితులకు, రేపిస్ట్‌లకు సత్వరమే కఠిన శిక్షలు అమలు చేయకపోవడం, చట్టంలోని లొసుగులను వారికి అనుకూలంగా మలుచుకుంటుండడం కూడా ఇలా విచ్చలవిడిగా మహిళలపై అత్యాచారాలు, వేధింపులు, అఘాయిత్యాలు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోవడానికి సాక్షిభూతంగా నిలుస్తున్నాయి. మనదేశానికి స్వేచ్ఛ, స్వాతం



త్ర్యాలు లభించి దాదాపు 76 సంవత్సరాలు పూర్తి అయినా ఇంకా మహిళలు పట్టపగలు కూడా ఒంటరిగా బయటకు వెళ్లలేని దౌర్భాగ్యస్థితి మనదేశంలో రాజ్యమేలుతున్నది అనే మాట ఎవరు కాదనలేని పచ్చియదార్థం. అహింసావాది, మన జాతిపిత మహాత్మాగాంధీ సెలవిచ్చినట్లు అర్ధరాత్రి నడిరోడ్డున మహిళలు ఎలాంటి భయం, భీతిలేకుండా స్వేచ్ఛగా సంచరించినప్పుడే మన భారతదేశానికి నిజమైన స్వాతంత్ర్యం లభించినట్లు. కానీ మనదేశంలో అర్ధరాత్రి మాట దేవుడెరుగు కనీసం ఏదైనా పని నిమిత్తం ముఖ్యంగా నగరాలలోని మహిళలు పట్టపగలు సైతం బయటకు వెళ్లలేని సందిగ్ధావస్థలో నేటి మహిళలు కొట్టుమిట్టాడుతున్నారు. అనే విషయం అక్షర సత్యం.ఏదిఏమైనా మన మహిళాలోకానికి అత్యంత పూర్తిస్థాయిలో రక్షణ కల్పించినప్పుడే ఏ పాలకులు అయినా, పోలీసు న్యాయవ్యవస్థ అయినా తమ కర్తవ్యాన్ని, బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తించినట్లు లెక్క. కానీ మహిళల రక్షణ విషయంలో మనదేశంలో అలాంటి ఆరోగ్యకరమైన పరిస్థితి కనుచూపుమేరలో కూడా కానరావడం లేదు అనేది పచ్చి యదార్థం. ఏమైనా ఎప్పుడైతే మనదేశంలో మహిళలపై నిత్యం ఏదో ఒక ప్రదేశంలో జరుగుతున్న అఘాయిత్యాలు అత్యాచారాలు, వేధింపులు కొంతలో కొంతైన తగ్గుముఖంపడతాయో అప్పుడే మనదేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో దూసుకుపోయినట్లు లెక్క.కనీసం రాబోయే కాలంలోనైనా మనదేశంలోని మహిళలు ఎలాంటి ఇబ్బందులు వేధింపులు, హింసలకు గురికాకుండా తమ మానాన తాము స్వేచ్ఛగా జీవించే వాతావరణాన్ని కల్పించేలా మన పాలకులు, న్యాయ, పోలీసు వ్యవస్థ చాలా తీవ్రస్థాయిలో కృషిసల్పాలని మనమంతా మనసా, వాచా, కర్మణా హృదయపూర్వకంగా కోరుకుందాం. ●

# రిజర్వేషన్‌ల అమలులో జాప్యమెందుకు?



డాక్టర్ సంగని మల్లేశ్వర్

భారతదేశంలో మొదటిసారి బ్రిటిష్‌కాలంలో 1931లో కులగణన జరిగింది. జనాభాలో ఏ కులం ఎందరు ఉన్నారనేది అప్పుడే పక్కాగా తేలింది. ఆ లెక్క ప్రస్తుత పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లను కలుపుకుని ఉంటుంది. కానీ ఆ తరువాత ఏ ప్రభుత్వమూ కులాలవారీగా జనాభాను లెక్కపెట్టలేదు. దేశంలోనిమెజార్టీ వర్గాలైన ఒబిసిప్రజలు కులగణన చేయాలని దశాబ్దాలుగా డిమాండ్ చేస్తున్నారు. స్వతంత్ర్య భారతదేశంలో మొదటి జనాభా లెక్కల సేకరణ 1951లో జరిగింది. ఒబిసిల జనగణన విషయంలో మాత్రం నవభారతంలో కులతత్వం సమసిపోతుందనే ఒక ఆదర్శపూర్వక భావనతో నాటి ప్రభుత్వం కులగణకు ద్రోహం చేసింది. 2014లో బిసివర్గాల జనాభా లెక్కలు సేకరిస్తామని బిజెపి గతంలో హామీనిచ్చి గద్దెనెక్కి కమిటీ పేరుతో కాలయాపన చేసింది. ఎన్నికల ముందు 2018లో పార్లమెంట్ వేదికగా నాటి హోంశాఖ మంత్రి 2021లో జరగనున్న జనాభా లెక్కలలో బిసి జనగణన సైతం చేపడతామని మొండి చెయ్యి చూపించారు. దీనివల్ల వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులు తెలిసి ప్రభుత్వ నిధులు, సంక్షేమ పథకాల విషయంలో తమకు దామాషా ప్రకారం దక్కాల్సినవాటా విషయంలో తమకు రిజర్వేషన్ల కోటా తేలాలంటే తమ జనాభా లెక్కలు తేలితేనే సాధ్యమవుతుందని నేడు దేశవ్యాప్తంగా బిసి వర్గాలు డిమాండ్‌ను ముందుకు తెస్తున్నాయి. నరేంద్రమోడీ గొప్పగా చెప్పుకున్న సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అర్థం ఇదేనని సైతం వారు గుర్తు చేస్తున్నారు. బిసిలు తమ జనాభాలో సగం వంతు మాత్రమే రిజర్వేషన్లు పొందుతున్నారు. 92 ఏళ్ల నాటి డేటా ఆధారంగానే ఒబిసిలకు ఆర్థిక, సామాజిక ఫలితాలు అందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1980లో వెలుగు చూసిన మండల్ కమిషన్ నివేదిక ఎస్సీ,ఎస్టీ లాగా ఇతర వెనుకబడిన తరగతుల వారు సైతం అనేక రకాల వివక్షకు గురవుతున్నారని, ఆ వర్గాలకు విద్యావకాశాల్లో,ప్రభుత్వ ఉద్యోగాలలో సమప్రాతినిధ్యం ఇంకా దక్కలేదని తేల్చిచెప్పింది. 1990లో విశ్వనాథ్ సింగ్ ప్రభుత్వ మండల్ కమిషన్ నివేదికని ఆమోదించడంతోపాటు బిసి వర్గాలకు విద్యావకాశాలు, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్స్ సౌకర్యం కల్పించింది. 1931 నాటి జనాభా లెక్కలనే ప్రాతిపదికగా తీసుకుని బిసి రిజర్వేషన్లను 27శాతంగా నిర్ణయించింది. బిసిల రిజర్వేషన్ సక్రమంగా అమలు కావాలంటే రాబోయే జనాభా లెక్కల్లో విధిగా బిసి వర్గాల జనాభా లెక్కలు సైతం సేకరించాలని మండల్ కమిషన్ సిఫార్సు చేసింది. దానికనుగుణంగా 1996లో నాటి దేవగౌడప్రభుత్వం 2001లో జరగనున్న జనాభా లెక్కల్లో బిసిల జనాభా లెక్కలు తేల్చాలని పార్లమెంటులో ఏకగ్రీవ తీర్మానంద్వారా ప్రకటించింది.ఆనాడు అధికారంలోఉన్న వాజ్‌పేయి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం, ఆర్‌ఎస్ఎస్ ఆదేశాలకు అనుగుణంగా మా ప్రభుత్వం బిసిజనగణన చేపట్టబోదు అంటూ నిర్మొహమాటంగా తోసిపుచ్చింది. ఆ కారణంగా స్వతంత్ర్య భారతదేశంలో చేపట్టాల్సిన మొట్టమొదటి బిసి జనగణన అటకెక్కింది. 2011లో యూపిఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బిసిల జనగణనకు ప్రయత్నం జరిగినప్పటికీ కారణాలేమిటో కానీ ఆ గణన సరిగా జరగలేదని వివరాలను దాచిపెట్టింది. పైగా తప్పుల తడకగా ఉన్నదని ప్రభుత్వమే అంగీకరించడం వెనుక బిసిలుఅంటే అగ్రవర్ణాలకు ఎంతటి వ్యతిరేకతఉన్నదో అర్థంచేసుకోవచ్చు. 2014లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒబిసి డేటా బయటకు రాకుండా నాటి నుంచి నేటివరకు పాలకులు జాగ్రత్త పడ్డారు. 2021లో జనాభా లెక్కలు కొవిడ్ కారణంగా ఆగిపోయాయని చెప్పే కేంద్ర ప్రభుత్వం కొవిడ్ తగ్గినా జనాభా లెక్కలు మాత్రం మొదలు పెట్టలేదు. ఒబిసిల గణాంకాలు తేలితే ఆర్థిక, సామాజిక, రాజకీయంగా రిజర్వేషన్లు పొందుతారని కుట్రతో జనగణన చేయడం లేదనే విమర్శ ఉంది. ఈ దేశంలో పులులకు, సింహాలకు సైతం లెక్కలు ఉంటాయి. మా బిసివర్గాల జనాభా ఎంతో తేల్చడానికి అభ్యంతరం ఏమిటి? అంటూ ఒబిసి సమాజం ప్రశ్నిస్తున్నది. ఓట్లు మావి సీట్లు మీకా? అంటూ మెజార్టీ ప్రజల మనోగతాన్ని తెలియచేస్తున్నారు.ఎన్నికల కాలం వచ్చేసరికి నేడు దేశంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు బిసి జనగణనకి మద్దతుగా దంబాచారం చేస్తున్నాయి. తెలంగాణ, ఎపి,బీహార్, ఒడిశా, రాష్ట్రాల అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానాలు ఆమోదించాయి. అధికారంలో లేనప్పుడు బిజెపి సైతం స్వయంగా బిసి జనగణనకు మద్దతునిచ్చి, ఒబిసిగా చెప్పుకునే నరేంద్రమోడీ ప్రధానిగా ఎలాంటి కదలిక లేకపోవడాన్ని మెజార్టీవర్గాల ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.1953లో ఏర్పర్చిన కాకా కాలేల్కర్ కమిషన్‌ఇచ్చిన రిపోర్టు ఏమైనప్పటికీ రాష్ట్రప్రభుత్వాలు రిజర్వేషన్లు పెంచుకోవడమనేది స్పష్టంగా చెప్పడం జరిగింది. దాని ఆధారంగా తమిళనాడు ప్రభుత్వం 50శాతం పైగా అమలుచేస్తుంది. సామాజిక వివక్షకు గురైన తమకు సామాజిక న్యాయం అందించాలని ఒకవైపు బిసి వర్గాలు ఉద్యమిస్తుంటే వారి ఉమ్మడి ప్రయోజనాలను దెబ్బతీసేలా అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్స్ఇచ్చి పుండుమీద కారం చల్లినట్లు చేసింది. ఈ పరిణామాలతో మరింత ఆగ్రహించిన బడుగులు జనాభాలో మేమెంతో మాకంతా శాతం వాటా ప్రభుత్వపథకాలలో నిగ్గుతేల్చాలని నిలదీస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతర్వాత ఒబిసిల జనగణన చేయాలని, అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేసింది. ఇటీవల పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రానికి లేఖరాశారు.అధికారికంగా మాత్రం స్వతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జనాభా లెక్కల్లో కేవలం ఎస్సీ, ఎస్టీల లెక్కలే వేస్తున్నారు తప్ప ఒబిసిలను పరిగణనలోకి తీసుకోవడం లేదు. బిసి జనాభా ఇంతా అని తేలితే దానికితగ్గట్టు చట్టసభల్లో ప్రాతినిధ్యంకోసం రాజకీయ రిజర్వేషన్ డిమాండ్ వస్తుంది కాబట్టి, దాన్ని నివారించడానికి ఈ జనగణన చేపట్టడం లేదు. ఏ ప్రాతిపదిక కింద ఒసిలకు పదిశాతం రిజర్వేషన్ ఇచ్చారు? నిజంగానే శాస్త్రీయంగా ఏదైనాకమిషన్ నివేదిక ఉందా?1993లోనే సుప్రీం కోర్టు జనాభా దామాషా ప్రకారం చూపగలిగితే పెంచుకోవచ్చని స్పష్టం చేసింది.చిత్తశుద్ధిఉంటే రాజ్యాంగ సవరణ ద్వారా ఎప్పుడో సవరించేవాళ్లు. కాంగ్రెస్, బిజెపిలు అధికారంలో ఉండి ఒబిసిల రిజర్వేషన్లకు మొదటి నుండి అడ్డంకులు సృష్టిస్తున్నాయి. ●

# జడ్జిల నియామకాల్లో ఇంత జాప్యమా?

## కేంద్రంపై సుప్రీంకోర్టు అసహనం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** దేశవ్యాప్తంగా న్యాయమూర్తుల నియామకాల్లో జరుగుతున్న జాప్యంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. గతేడాది నవంబర్ నుంచి సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సులు 70 వరకు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించింది. వాటిని ఇన్నాళ్లు ఎందుకు పెండింగ్‌లో ఉంచారని కేంద్రాన్ని ప్రశ్నించింది. న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సుధాంశు ధూలియాలతో కూడిన సుప్రీం కోర్టు బెంచ్ ఈ సమస్య పరిష్కారానికి అటార్నీ జనరల్ కార్యాలయం చొరవ తీసుకోవాలని పేర్కొంది. దీనికి అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఏడు రోజులు సమయం అడిగారు. దీనిపై జస్టిస్ సంజయ్ కిషన్ స్పందిస్తూ 'నేను ఎన్నో చెప్పాలనుకున్నాను. కానీ నన్ను నేను నియంత్రించుకుంటున్నాను. సమస్య పరిష్కారానికి అటార్నీ జనరల్ ఏడు రోజులు మాత్రమే సమయం అడిగారు. నేను ఇప్పటికి మౌనంగా ఉంటున్నాను. వచ్చేసారి ఇక ఊరుకోను. అటార్నీ జనరల్ కార్యాలయమే కేంద్రం దగ్గరున్న పెండింగ్ సిఫార్సుల సమస్యను పరిష్కరించాలి. ఎందుకంటే న్యాయమూర్తుల కొరత అన్నది అతి పెద్ద సమస్య' అని జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ కుండ బద్దలు కొట్టారు. జడ్జీల నియామకం జాప్యం అవుతున్నట్టు కొద్దీ చాలా మంది లాయర్లు తమ దరఖాస్తులన్ని వెనక్కి తీసుకుంటున్నారని, అత్యంత ప్రతిభ కలిగిన లాయర్లు న్యాయమూర్తుల పదవుల్లోకి రాకుండా ఉండడం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. కిందటి వారం వరకు 80 సిఫార్సులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ తర్వాత 10 మంది నియామకం జరిగింది. ఇప్పుడు పెండింగ్‌లో 70ఉన్నాయి. వాటిలో 26 న్యాయమూర్తుల బదిలీలకు సంబంధించినవి. ఒక సున్నితమైన హైకోర్టుకు సంబంధించిన ప్రధాన న్యాయమూర్తి నియామకం కూడా ఇంకా పెండింగ్‌లో ఉంది' అని జస్టిస్ కౌల్ వివరించారు. న్యాయమూర్తుల నియామకం అంశంలో కేంద్రం ఎందుకు మీనమేషాలు లెక్కిస్తుందో అర్థం కావడం లేదన్నారు.

# మణిపూర్ వెళ్లేందుకు మోడీకి ఒక్కరోజు కూడా వీలు కాలేదా?: కాంగ్రెస్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** మణిపూర్ పర్యటించేందుకు ప్రధాని నరేంద్ర మోడీకి సమయం లేదంటూ కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. మణిపూర్‌లో కల్లోలిత పరిస్థితులను పరిశీలించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఒక్క రోజు సమయం కూడా ఎందుకు దొరకడం లేదో అర్థం కావడం లేదు. అన్ని రాష్ట్రాల్లో పర్యటిస్తున్న ఆయనకు మణిపూర్‌ను సందర్శించే సమయం లేకపోవడం ఎంతో బాధాకరం. దేశంలో ఏం జరుగుతున్నా మోడీకి పట్టింపులేదు. మణిపూర్ రాష్ట్రాన్ని విడిచిపెట్టారు. 'ప్రధానమంత్రి అధికారంలోకి రావాలని మాత్రమే ఆరాటపడుతున్నారు' అని ఆయన ఎక్స్ వేదికగా మండిపడ్డారు. మణిపూర్ అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా మోడీపై విమర్శలు గుప్పించారు. 147 రోజులుగా మణిపూర్ ప్రజలు బాధపడుతున్నారు. కానీ ప్రధానికి మణిపూర్ రాష్ట్రాన్ని సందర్శించడానికి సమయం లేదు. మణిపూర్ హింసలో విద్యార్థులను లక్ష్యంగా చేసుకున్న భయానక ఫోటోలు మరోసారి యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి. ఈ గొడవలో మహిళలు, పిల్లలను హింసించడం ఆయుధంగా మారిందని ఇప్పుడు స్పష్టమవుతోంది. అందమైన మణిపూర్ రణరంగంగా మారడానికి కారణం బిజెపి. ప్రధాని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్‌ను తొలగిస్తేనే అక్కడ హింసాకాండను ఆపేందుకు మొదటి అడుగు వేసినట్టు అవుతుంద'ని ఖర్గే పేర్కొన్నారు. జాతుల మధ్య వైరంతో అట్టుడికి పోయిన ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో జులైలో అదృశ్యమైన ఇద్దరు విద్యార్థులు, సాయుధ మూకల చేతిలో హతకు గురైన విషయం విదితమే. వారి మృతదేహాల ఫోటోలు ఇంటర్నెట్‌పై ఆంక్షలు ఎత్తివేయడంతో వెలుగులోకి వచ్చాయి. సోమవారం రాత్రి నుంచి సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో మళ్లీ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

# నెల్సన్ మండేలా మనవరాలు కేన్సర్‌తో మృతి



**దక్షిణాఫ్రికా, సెప్టెంబరు 27:** జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన నల్లజాతి సూరీడు, దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు నెల్సన్ మండేలా మనవరాలు జొలేకా మండేలా(43) చనిపోయారు. రచయిత, ఉద్యమకారిణి అయిన జొలేకా రొమ్ము కేన్సర్‌తో పోరాడుతూ కన్నుమూశారు. కేన్సర్ చికిత్స కోసం ఈ నెల 18న జొలేకా మండేలా ఆసుపత్రిలో చేరారు. ఊరిపితిత్తులతో పాటు ఆమె శరీరంలోని ప్రధాన భాగాలకు కేన్సర్ కణాలు వ్యాపించాయి. దీం తో సోమవారం సాయంత్రం ఆమె కన్నుమూశారు. ఇన్ని రోజు లు ఆమెను జాగ్రత్తగా చూసుకున్న వైద్య బృందానికి ధన్య వాదాలు అని ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు వెలువడింది. 1980 లో జన్మించిన జొలేకా మండేలా తన చివరి శ్వాసవరకు రచయితగా, ఆరోగ్య సంరక్షణ కార్యకర్తగా, న్యాయం కోసం ప్రజాగళం వినిపించిన ఉద్యమకారిణిగా పనిచేశారు. జొలేకామండేలాకునలుగురు పిల్లలున్నారు. తనకు కేన్సర్ సోకడంతో దానికి సంబంధించిన చికిత్స, తన చిన్నతనంలో లైంగిక వేధింపులు, డ్రగ్స్‌కు అలవాటు తదితర అంశాలపైఇటీవలే డాక్యుమెంట్‌లో పేర్కొన్నారు. జొలేకామండేలా మృతిపట్ల నెల్సన్ మండేలా ఫౌండేషన్ సంతాపం తెలిపింది. 32 యేళ్ల వయసులో తొలిసారి ఆమెకు కేన్సర్‌సోకడంతో చికిత్సచేయించుకున్నారు. అనంతరం 2016లో మళ్లీ కేన్సర్ తిరగబెట్టడంతో ఆమె మృతి చెందారు.

# నా పేరిట సొంత ఇల్లు లేదు..

## లక్షలాది ఆడబిడ్డలను సొంతింటి యజమానులను చేసిన కేంద్రప్రభుత్వం: ప్రధాని మోడీ



**బొడేలీ, సెప్టెంబరు 27:** తన పేరిట ఓ ఇల్లు లేదని, అయితే దేశంలోని లక్షలాది ఆడబిడ్డలను కేంద్రంలోని తమ ప్రభుత్వం సొంత ఇంటియజమానులుగా మార్చిందని ప్రధానమంత్రి నరేంద్రమోడీబుధవారం అన్నారు. గుజరాత్‌లో మంగళవారం నుంచి ప్రారంభమైన రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోడీ వచ్చిన సందర్భంగా చొటేదేపూర్ జిల్లాలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన తర్వాత మాట్లాడారు. దాదాపు రూ. 5వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల్లో రూ.4.500కోట్ల వ్యయమైన విద్యా రంగప్రాజెక్టులను ప్రధానిమోడీ ఈ జిల్లాలోని బొడేలీ పట్టణం లో ప్రారంభించారు. అయితే ఈ పట్టణంలో ఎక్కువగా గిరి జనుల ఆధిపత్యమే కొనసాగుతుంది. తాను ఈ రాష్ట్ర ముఖ్య మంత్రిగా కొనసాగిన కాలంలో మీతో ఎక్కువ సమయం గడిపే అవకాశంవచ్చిందని, పేదలు ఎదుర్కొంటున్న కష్టాలు, అంశాల గురించి తనకు అవగాహన ఉందని, వాటిని పరిష్కరించేందుకు తాను ప్రయత్నించానని ప్రధాని మోడీ అన్నారు. ప్రస్తుతం తానుఎంతో సంతృప్తిగా ఉన్నానని, కేంద్రంలోని తమ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలకోసం నాలుగుకోట్ల ఇళ్లను నిర్మించిందన్నారు. పేదలకోసం, వారి గూడు కోసం గత ప్రభుత్వాలు చేసిందేమీ లేదన్నారు. తాము వారు ఆత్మగౌరవంతో బతికేందుకు పేదల కోసం ఇళ్ల నిర్మించామని ప్రధాని మోడీ అన్నారు. అయితే దేశంలోని పేదలప్రజల అవసరాల మేరకు మధ్యవర్తుల ప్రమేయంలేకుండా తమ ప్రభుత్వం ఆవాసాలను నిర్మిస్తున్నదని అన్నారు.ఆక్రమంలోనే లక్షలాది ఇళ్లను నిర్మించి మహిళల పేరిట రిజిస్టర్ చేయించామన్నారు. అయితే తనకంటూ తన పేరిట ఇల్లు లేనప్పటికీ, తమ ప్రభుత్వం దేశంలోని ఆడబిడ్డలను సొంత ఇంటి యజమానులను చేయగలిందని, ఈ విషయంలో తాను చాలా సంతృప్తిలో ఉన్నానని ప్రధాని మోడీ అన్నారు. ఇదిలా ఉండగా గుజరాత్‌లోని గాంధీనగర్‌లో రాష్ట్ర ప్రభుత్వ విద్యావిభాగానికి చెందిన విద్య సమీక్ష కేంద్ర పేరిట ఏర్పాటయిన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌పట్ల ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా చాలా ఆకర్షితుదయ్యారని ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇటువంటి విద్య సమీక్ష కేంద్రాలను దేశవ్యాప్తంగా నెలకొల్పాలని తనను ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా కోరినట్లు ప్రధాని మోడీ తెలిపారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఏర్పాటైన విద్య సమీక్ష కేంద్రాన్ని ఇటీవల ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా సందర్శించారు. అయితే కార్యక్రమం తర్వాత దేశంలోని అన్నిజిల్లాల్లోనూ ఇటువంటి విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఈ ప్రాజెక్టుకు తమ వంతు సహకరించేందుకు ప్రపంచ బ్యాంకు సిద్ధంగాఉందని అన్నట్లు ప్రధాని నరేంద్రమోడీ తెలిపారు.మూడుదశాబ్దాల నుంచి సందిగ్ధంలో ఉన్న నూతన జాతీయ విద్యావిధానాన్ని ఎట్టకేలకు తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ప్రధానిమోడీ అన్నారు. ఈ సందర్భంగా పేర్లేవీ ప్రస్తావించకుండానే విపక్షాలపైధ్వజమెత్తారు. రిజర్వేషన్లపై కూడా వారు రాజకీయాలు చేస్తున్నారన్నారు.తానుగుజరాత్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యేవరకు గిరిజన ప్రాంతాల్లో ఓ సైన్సు పాఠశాల లేదని, ఇటువంటి స్థితిలో, సైన్సు స్కూళ్లు లేని స్థితిలో మీరు ప్రతిష్టాత్మకమైన మెడికల్, ఇంజినీరింగ్ కాలేజీల్లో ప్రవేశాలు పొందడం ఎలా సాధ్యమవుతుందని ప్రధాని అన్నారు.



# పెళ్లి వేడుకలో అగ్నిప్రమాదం

## ఇరాక్‌లో 100 మందికిపైగా సజీవదహనం

**మొసూల్, సెప్టెంబరు 27:** ఇరాక్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ పెళ్లి వేడుకలో పేల్చిన బాణసంచా కారణంగా ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకొని 100మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఇరాక్‌లోని నినెవేహ్ ప్రావిన్స్‌లో మంగళవారంరాత్రి ఈ దుర్ఘటన జరిగింది. స్థానిక కథనాల ప్రకారం, హామ్‌దానియా ప్రాంతంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం రాత్రి పెళ్లి వేడుక జరుగుతుండగా ఉన్నట్టుండి మంటలుచెలరేగాయి. చూస్తుండగానే అవి హాల్ అంతా వ్యాపించాయి. దీంతో ఈ వేడుకలో పాల్గొన్న అతిథులు, కుటుంబసభ్యులు అందులో చిక్కుకుపోయారు. సమాచారమందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ దుర్ఘటనలో 114 మంది ప్రాణాలు కోల్పోయినట్లు నినెవేహ్ ప్రావిన్స్ ఆరోగ్యశాఖ వెల్లడించింది. మరో 150 మంది గాయపడ్డారు. క్షతగాత్రుల్లో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గల కారణాలపై స్పష్టతరాలేదు. అయితే పెళ్లి వేడుకలో పేల్చిన బాణసంచా కారణంగానే ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు స్థానిక వర్గాలు పేర్కొన్నాయి. వేడుక జరుగుతున్న సమయంలో కొందరు టపాసులను పేల్చారు. ఈ క్రమంలోనే షాండ్లియర్‌కు మంటలు అంటుకున్న క్షణాల్లో వ్యాపించినట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఘటన సమయంలో వధూవరులు స్టేజీపై డ్యాన్స్ చేస్తున్నారు. ప్రమాదంలో వారు కూడా గాయపడినట్లు తెలుస్తోంది.

# పన్నూపై నిషేధం విధించండి

## కెనడా హిందూ గ్రూపుల విజ్ఞప్తి



**ఒట్టావా, సెప్టెంబరు 27:** ఖలిస్థానీ టెర్రరిస్టు గురుపత్వంత్ సింగ్ పన్నూపై కెనడాలో నిరసన పెరుగుతోంది. అతడు హిందువులపై విద్వేషపూరిత ప్రసంగాలు చేయడంతో ది హిందూ ఫోరం కెనడా (హెచ్‌ఎఫ్‌సి) ఆగ్రహం వ్యక్తం చేసింది. అతడు కెనడాలో అడుగుపెట్టకుండా నిషేధం విధించాలని ప్రభుత్వాన్ని కోరింది. అతడు భారతీయుల్లో భయాన్ని పెంచుతున్నాడని ఆరోపిం చింది. హెచ్‌ఎఫ్‌సికి చెందిన లీగల్ కౌన్సిల్ పీటల్ థ్రోనింగ్ మంగళవారం దేశ ఇమ్మిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్‌ను కలిశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎఫ్‌సి ఆందోళనను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఇమ్మిగ్రేషన్ శాఖ తగిన దర్యాప్తు జరిపి పన్నూపై చర్యలు తీసుకోవాలని కోరారు.' గురుపత్వంత్‌సింగ్ పన్నూ అమెరికాకు చెందిన సిఖ్స్ ఫర్ జస్టిస్‌కు ప్రతినిధిగా ఉన్నారు. అతడు సిక్కులకు ప్రత్యేక దేశం కావాలని కోరుతున్నారు. ఈ క్రమంలో అతడు హార్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై ప్రకటన విడుదల చేశాడు. ఇప్పటికే పన్నూ,అతడి గ్రూపుపై భారత ప్రభుత్వం ఉగ్రవాదులుగా ప్రకటించింది.అతడు హింసాత్మక వేర్పాటు వాదాన్ని ప్రోత్సహిస్తున్నాడు. అతడు ఇటీవల ప్రకటన చేసిన సమయంలో కెనడాలో ఉన్నాడా అనే విషయంపై దర్యాప్తు చేయాలి. ఆ సమయంలో ఇక్కడ ఉంటే తగిన చర్యలు తీసుకోవాలి.అతడిని కెనడాలోకి రాకుండా నిషేధించాలి' అని హెచ్‌ఎఫ్‌సి తరపు పీటర్ కోరారు. సిఖ్స్ ఫర్ జస్టిస్ (ఎస్జేఎఫ్) నేత గురు పత్వంత్ సింగ్‌పన్నూపై ఇప్పటికే భారత్ కన్నెర్ర చేసింది. పంజాబ్‌లోని ఆ వేర్పాటువాద నేత ఆస్తులను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) శనివారం జప్తు చేసింది. ఖలిస్థాన్ మద్దతుదారుడు హార్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్య అంశంపై కెనడాతో వివాదంరగులుతున్నవేళ, సామాజిక మాధ్యమాల్లో హిందువులపై పన్నూ తీవ్రస్థాయిలో రెచ్చిపోయాడు.కెనడా విడచి వెళ్లాల్సిందిగా హెచ్చరికలు జారీ చేశాడు.

# నిజ్జర్ హత్య వెనుక పాక్ ఐఎస్ఐ!



**ఇస్లామాబాద్, సెప్టెంబరు 27:** ఖలిస్థానీ సానుభూతిపరుడు హార్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై జస్టిస్ ట్రూడో చేసిన వ్యాఖ్యలతో భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ క్రమం లో నిజ్జర్ హత్యకు సంబంధించి కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఘటనలో పాకిస్థాన్ గూఢచర్య సంస్థ ఐఎస్ఐ హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు నిఘా వర్గాల సమాచారాన్ని వెల్లడించాయి. భారత్-కెనడా మధ్య సంబంధాలను దెబ్బతీసేందుకే ఐఎస్ఐ. నిజ్జర్‌ను అంతమొందించి ఉంటుందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్ నిజ్జర్‌కు కెనడాలో ఉంటున్న పాక్ ఐఎస్ఐ నిఘా ఏజెంట్లలో సంబంధాలున్నాయి. కెనడాకు వచ్చే తమ గ్యాంగ్ స్టర్లకు పూర్తి మద్దతు ఇవ్వాలని ఐఎస్ఐ గత కొన్నేళ్లుగా నిజ్జర్‌పై ఒత్తిడి పెం చుతోంది. కానీ అతడు మాత్రం ఖలిస్థానీ నేతలకు అనుకూలంగా పని చేస్తున్నాడు. ఇక స్థానికంగా పాపులారిటీ పెంచుకున్న అతడు, డ్రగ్స్ అక్రమ దందాను నియంత్రిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే అతడిపై కోపం పెంచుకున్న ఐఎస్ఐ నిజ్జర్‌ను హత్య చేసేందుకు కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఇద్దరు ఏజెంట్లకు ఈ బాధ్యతను అప్పగించినట్లు నిఘా వర్గాల సమాచారం. ఇక కెనడాలో నిజ్జర్ ఉంటున్న ప్రాంతానికి చుట్టుపక్కల ఐఎస్ఐ మాజీ అధికారులు నివసిస్తున్నట్లు తెలిసింది. వీరిలో మేజర్ జనరల్స్ నుంచి హావల్దార్ స్థాయి అధికారులు ఉన్నారు. వీరి ద్వారానే నిజ్జర్ కదలికలను తెలుసుకున్నట్లు తెలిసింది. ఈ యేడాది జూన్‌లో హార్‌దీప్ సింగ్ నిజ్జర్ కెనడాలో హత్యకు గురయ్యాడు. బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో ఓ గురుద్వారా సాహిబ్ ప్రాంగణంలో గుర్తుతెలియని వ్యక్తులు అతడిని కాల్చి చంపారు. నిషేధిత ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్,' గురునానక్ సిక్ గురుద్వారా సాహిబ్' అధిపతి అయిన హార్‌దీప్, భారత్‌లో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల జాబితాలో ఒకడు. అతడి తలపై రూ.10లక్షల రికార్డు ఉంది. ఈ హత్య వెనుక భారత ఏజెంట్ల హస్తం ఉండొచ్చంటూ కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు రాజుకున్నాయి.

# అమెరికాలో టెక్ సిఇఒ దారుణ హత్య



**వాషింగ్టన్, సెప్టెంబరు 27:** అమెరికాలో ఓ యువ టెక్ సిఇఒ దారుణ హత్యకు గురయ్యారు. బాల్టిమోర్ ప్రాంతంలో ఎకోమ్యాప్ టెక్నాలజీస్ కంపెనీ వ్యవస్థాపకురాలు, సిఇఒ పావాలాపెరి గత సోమవారం తన అపార్ట్‌మెంట్‌లోనే విగత జీవిగా కనిపించారు. ఓ నేరగాడు ఆమెను హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బాల్టిమోర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లాపెరి ఉంటున్న అపార్ట్‌మెంట్ నుంచి సోమవారం ఉదయం పోలీసులకు ఓ ఎమర్జెన్సీ కాల్ వచ్చింది. ఆమె ఫ్లాట్ నుంచి ఎంతకీ బయటకు రావడం లేదని దాని సారాంశం. దీంతో పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని అపార్ట్‌మెంట్ తలుపు తెరిచి చూడగా లాపెరి విగతజీవిగా కనిపించారు. ఆమె తలకు బలమైన గాయ మైనట్లు గుర్తించారు. దీని కారణంగానే ఆమె మరణించినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈమె హత్యకు 32 ఏళ్ల జేసన్ డీన్ బిల్లింగ్‌స్లే అనేవ్యక్తి కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. లైంగిక నేరం కేసులో గతం లో శిక్ష అనుభవించిన అతడు గతేడాది అక్టోబరులో జైలు నుంచి విడుదల య్యాడు. అతడు అత్యంత ప్రమాకరమైన వ్యక్తి అని, అతడివల్ల హానీ జరగొచ్చని బాల్టిమోర్ పోలీసులు ప్రజలను హెచ్చరించారు. అతడి కోసం ముమ్మర గాలింపు చేపట్టారు. అయితే లాపెరితో జేసన్‌కు ఎలాంటి పరిచయంలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. నేరప్రవృత్తిలో భాగంగానే అతడు ఆమెపై దాడిచేసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తు న్నారు. 26 యేళ్ల లాపెరి 2018లో ఎకోమ్యాప్ టెక్నాలజీస్ పేరుతో స్టార్టప్ కంపెనీని ప్రారంభించారు. తక్కువ కాలంలో ఈ కంపెనీకి మంచి పేరొచ్చింది. మెటా వంటి దిగ్గజసంస్థలకు ఈకంపెనీ సేవలందిస్తోంది.దీంతో ఈ యేడాదిప్రఖ్యాత ఫోర్బ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన 30అండర్ 30జాబితాలో చోటు దక్కించుకున్నారు.

## ఇ-మెయిల్ చూడని వైనం..

# 'బెయిల్' వచ్చినా 3యేళ్లు జైల్లోనే!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** ఓ కేసులో శిక్ష అనుభవిస్తోన్న వ్యక్తి, బెయిల్ కోసం ప్రయత్నించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం అతడికి శాపంగా మారింది. న్యాయస్థానం బెయిల్ ఇచ్చినప్పటికీ, అందుకు సంబంధించి ఇ-మెయిల్‌లో వచ్చిన ఆర్డరు కాపీని అధికారులు తెరవకపోవడంతో అతడు మూడేళ్లపాటు జైల్లోనే ఉండాల్సి వచ్చింది. దీని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం నిందితుడికి రూ.లక్ష పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఉదంతం గుజరాత్‌లో వెలుగు చూసింది. గుజరాత్‌కు చెందిన చందన్‌జీ ఠాకూర్ (27) ఓ హత్య కేసులో దోషి. దీంతో అతడు జీవితఖైదు అనుభవిస్తున్నాడు. అయితే సెప్టెంబరు 29, 2020న అతడి శిక్షను గుజరాత్ హైకోర్టు నిలిపివేసింది. ఇందుకు సంబంధించి హైకోర్టు రిజిస్ట్రీ జైలు అధికారులకు ఆర్డరు కాపీని ఇ-మెయిల్‌లో పంపించింది. కానీ జైలు అధికారులు మాత్రం మెయిల్‌లో ఉన్న అటాచ్‌మెంట్‌ను తెరిచి చూడలేదు. దాంతో ఇప్పటివరకు జైల్లోనే ఉండాల్సి వచ్చింది. తాజాగా అతడు బెయిల్ కోసం మళ్లీ హైకోర్టును ఆశ్రయించడంతో అధికారుల నిర్వాకం వెలుగులోకి వచ్చింది. ఈ అంశాన్ని గుజరాత్ హైకోర్టు తీవ్రంగా పరిగణించింది.' బెయిల్ ఆర్డరు కాపీలు కోర్టు రిజిస్ట్రీ నుంచి జైలు అధికారులకు చేరినప్పటికీ అందులోని అటాచ్‌మెంట్‌ను మాత్రం ఓపెన్ చేయలేకపోయారు.అంతేకాకుండా ఆ ఇ-మెయిల్‌ను జిల్లా సెషన్స్ కోర్టుకు పంపినప్పటికీ, అక్కడకూడా సరైన పర్యవేక్షణ కనిపించలేదు. దరఖాస్తుదారుడికి బెయిల్ వచ్చినప్పటికీ ఆ స్వేచ్ఛను అతడు ఆస్వాదిం చలేక పోయాడు' అని హైకోర్టుధర్మాసనం పేర్కొంది.బాధితుడి దీనస్థితిని పరిగణనలోకి తీసుకొన్న ధర్మాసనం,అధికారులు నిర్లక్ష్యం వహించినందుకుగాను అతడికి రూ.లక్ష పరిహారాన్ని అందించాలని గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతేకాకుండా కొవిడ్ సమయంలో ఇలా మెయిల్‌లో ఇచ్చిన ఆదేశాలన్నీ అమలయ్యాయా? లేదా అనే విషయాన్ని తెలియచేయాలని జిల్లా లీగల్ సెల్ అథారిటీకి సూచించింది.

# రోడ్డుపై అత్యాచార బాధితురాలు, సాయం కోరినా కనికరించని వైనం



**భోపాల్, సెప్టెంబరు 27:** సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోతోంది. ఇంటా, బయటా నిత్యం ఏదో ఒకచోట వేధింపులు ఎదరవుతూనే ఉన్నాయి. చిన్నారుల నుంచి పండు ముసలి వరకు ఎవరిని వదిలిపెట్టడం లేదు. దాడులు, వేధింపులు, అఘాయిత్యాలు, అత్యాచారాలతో మృగాళ్లు రెచ్చిపోతున్నారు. ఎన్ని కఠిన చట్టాలు తీసుకొచ్చినా మహిళలపై నేరాలు తగ్గడం లేదు. దుర్మార్గుల ప్రవర్తనలో ఎలాంటి మార్పు రావడంలేదు. తాజాగా మధ్యప్రదేశ్‌లో సభ్యసమాజం తలదించుకునే ఘటన ఒకటి వెలుగు చూసింది. మైనర్ (12) కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అత్యంత పాశవికంగా అఘాయిత్యానికి ఒడిగట్టారు. అత్యాచార బాధితురాలు ఒంటిపై గాయాలతో, ప్రతి ఇంటికి వెళ్తూ సాయం కోసం అర్థించే దృశ్యాలు సోషల్ మీడియాలో కలవరం రేపుతున్నాయి. అర్ధనగ్నంగా, రక్తస్రావంతో బాలిక బాధపడుతూ కనిపిస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ దారుణ ఘటన ఉజ్జయిని సమీపంలోని బాద్‌నగర్ రహదారిపై చోటుచేసుకుంది. ఈ దిగ్భ్రాంతికర దృశ్యాలు రోడ్డుపై ఉన్న సిసికెమెరాల్లో రికార్డయ్యాయి. షాక్‌కు గురిచేస్తోన్న ఈ వీడియో 12 ఏళ్ల వయసున్న ఓ బాలిక ఇంటిపై ఓ క్లాత్‌తో వీధుల్లో తిరుగుతూ కనిపిస్తుంది. రోడ్డు మీద ప్రజలు ఆమెను చూస్తూ ఉన్నారే తప్ప సాయం చేసేందుకు మాత్రం ముందుకు రాకపోవడం మరింత సిగ్గుచేటు. సహాయం కోసం ఓ వ్యక్తిని సంప్రదించగా అతను బాలికను వెళ్లిపొమ్మంటూ నెట్టేయడం వీడియోలో స్పష్టంగా తెలుస్తోంది. చివరికి బాధితురాలు ఓ ఆశ్రమానికి చేరుకుంది. అక్కడ ఓ పూజారి ఆమెను చూశారు. ఆమెపై టవల్ కప్పి జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు జరిపిన పరీక్షల్లో బాలికపై అత్యాచారం జరిగినట్లు నిర్ధారించారు. బాలిక ఒంటిపై తీవ్ర గాయాలుండటంతో మెరుగైన చికిత్స కోసం ఇండోర్ తరలించారు. ప్రస్తుతం చిన్నారి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు దీనిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను వీలైనంత త్వరగా గుర్తించి చర్యలు తీసుకుంటామని ఉజ్జయిని పోలీస్ చీఫ్ సచిన్ శర్మ తెలిపారు. బాలికపై ఎక్కడ అఘాయిత్యం జరిగిందో ఇంకా తెలియరాలేదని, దీనిపై విచారణ జరిపి త్వరలోనే వివరాలు వెల్లడిస్తామన్నారు. ప్రస్తుతానికి బాధితురాలి వివరాలు కూడా తెలియలేదని అయితే ఆమె మాటలు చూస్తుంటే ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కి చెందినట్లు తెలుస్తుందన్నారు. ఈ భయానక సంఘటన మధ్యప్రదేశ్‌లో మహిళలపై జరుగుతున్న ఘోరాలను మరోసారి వెలుగులోకి తెచ్చింది. 2019 నుంచి 2021 మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో అత్యధికంగా మహిళలు, బాలికల అదృశ్యం కేసులు నమోదయ్యాయి. ఎక్కువ అత్యాచారాల ఘటనలు నమోదయ్యాయి. వాటిలో 50 శాతానికి పైగా నేరాలు మైనర్లపైనే జరిగాయి.

# విద్యార్థుల హత్యతో మణిపూర్‌లో మళ్లీ కలకలం

## అఫ్‌స్పా చట్టం మరో 6 నెలలు పొడిగింపు



**ఇంఫాల్, సెప్టెంబరు 27:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మళ్లీ కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. తాజాగా వెలుగులోకి వచ్చిన విద్యార్థుల హత్య దృశ్యాలతో రాష్ట్రంలో మరోసారి నిరసనలు పెల్లుబికాయి. పలు చోట్ల హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో దాదాపు రాష్ట్రమంతటా అఫ్‌స్పా చట్టం పరిధిని విస్తరించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. జాతుల మధ్య వైరంతో అట్టుడికిపోయిన ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో అల్లర్ల సమయంలో మైతేయ్ వర్గానికి చెందిన ఇద్దరు విద్యార్థులు దారుణ హత్యకు గురయ్యారు. వారి మృతదేహాల ఫొటోలు తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో మరోసారి నిరసనలు చోటుచేసుకున్నాయి. ఈ హత్యలను ఖండిస్తూ విద్యార్థులు కూడా బుధవారం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. సిఎం నివాసానికి సమీపంలో నిరసనకు దిగారు. ఈ క్రమంలోనే పోలీసులు, ఆందోళనకారుల మధ్య ఘర్షణ చెలరేగింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు నిరసనకారులపై లాఠీచార్జ్ చేశారు. భాష్పవాయువు ప్రయోగించి వారిని చెదరగొట్టారు. ఈ ఘర్షణల్లో పలువురు గాయపడ్డారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రం మొత్తం కల్లోలంగా ఉందని ప్రకటించిన సర్కార్ సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం పరిధిని విస్తరించింది. 19 పోలీస్ స్టేషన్ల పరిధులు మినహా రాష్ట్రవ్యాప్తంగా ఈ చట్టం అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. అక్టోబరు 1వ తేదీ నుంచి ఆరు నెలల పాటు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని వెల్లడించింది. అఫ్‌స్పా చట్టం అమల్లో ఉన్న ప్రాంతాల్లో భద్రతా బలగాలకు విశేషాధికారాలు లభిస్తాయి. వారంట్ లేకుండా వారు ఎక్కడైనా సోదాలు నిర్వహించవచ్చు. ఎవరినైనా అరెస్ట్ చేయవచ్చు. ఈ క్రమంలో సైనికులు ఎవరిని కాల్చి చంపినా వారిపై ఎలాంటి విచారణ జరగదు. ఈశాన్య రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో కొన్నేళ్లుగా ఈ చట్టం అమల్లో ఉండగా గతేడాది మణిపూర్‌లో ఈ చట్ట పరిధిని కుదించారు.

# కావేరీ జలాలపై సుప్రీం కోర్టులో సవాల్ చేస్తాం

## కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య



**బెంగళూరు, సెప్టెంబరు 27:** తమిళనాడుకు కావేరీ జలాలు విడుదల చేయాలంటూ కావేరీ జల నియంత్రణ కమిటీ జారీ చేసిన ఆదేశాలను సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామన్నారు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య. బుధవారం మాలె మహదేశ్వర హిల్స్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడిన సిఎం సిద్ధరామయ్య తమ వద్ద తగినంత నీరు లేదని జల నియంత్రణ కమిటీకి నివేదిక సమర్పించామని సెప్టెంబరు 25 నాటికి కావేరీ బేసిన్‌లోని నాలుగు రిజర్వాయర్ల ఇన్‌ఫ్లో చాలా తక్కువగా ఉందని వాటి సామర్థ్యంలో 53.04 మాత్రమే ఉందన్నారు. ఈ ఆగస్టు సెప్టెంబరు నెలల్లో గత 123 ఏళ్లలో ఎన్నడూ లేనంత తక్కువ వర్షపాతం నమోదైందని అన్నారు. 12000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలంటూ తమిళనాడు కావేరీ జల నియంత్రణ కమిటీని కోరగా సెప్టెంబరు 28 నుంచి అక్టోబర్ 15 వరకు రోజుకు 3000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సిందిగా కమిటీ కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదేశించింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు చాలా తక్కువ వర్షపాతం నమోదైందని ఇప్పటికీ తాగునీటి సమస్య ఉన్నా వ్యవసాయానికి మాత్రమే నీటిని సమకూర్చగలుగుతున్నామన్నారు. ఇదిలా ఉండగా తమిళనాడు ప్రభుత్వం మొత్తం 12000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కోరగా 3000 క్యూసెక్కుల నీటి ని విడుదల చేస్తే సరిపోతుందన్న సిడబ్ల్యుఆర్‌సి ఆదేశాలపై కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ సంతృప్తిని వ్యక్తం చేశారు.

# ఎంపిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రమేశ్ బిధూరీకి కీలక బాధ్యతలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** పార్లమెంట్‌లో బిఎస్పీ ఎంపి డానిష్ అలీపై మతానికి సంబంధించి వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎంపి రమేష్ బిధూరికీ ఆ పార్టీ కీలక బాధ్యతలు అప్పగించింది. రానున్న రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన సేవల్ని వినియోగించుకునేందుకు ఓ నియోజకవర్గ ఇంఛార్జిగా పార్టీ నియమించింది. రాజస్థాన్ ఉపముఖ్యమంత్రి సచిన్‌పైలట్ టోంక్ నియోజకవర్గం నుంచి పోటీలో దిగనున్నారన్న ఊహాగానాల నేపథ్యంలో అక్కడ ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుతో ఉన్న బిజెపి రమేహ్ బిధూరికీ పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జిగా బాధ్యతలు అప్పగించింది. ఇటీవల ఆయన ఎంపిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై స్పీకర్‌తో సహా ప్రతిపక్షాలు విరుచుకుపడ్డాయి. స్పీకర్‌కు కాంగ్రెస్ పార్టీ రాసిన లేఖలో పార్లమెంట్ చరిత్రలో ఎన్నడూ మైనారిటీ వర్గానికి చెందిన సభ్యుడిపై ఇలాంటి పదాలు ఉపయోగించలేదు అని పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలు రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు. వివాదం నేపథ్యంలో బిధురి చేసిన వ్యాఖ్యలపై బిజెపి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బిజెపి సైతం ఆయన కామెంట్స్‌ని సీరియస్‌గా తీసుకుంది. ఇంతలో ఎన్నికల బాధ్యతలు అప్పగించడం చర్చనీయాంశం అయింది.



బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మధుయాష్కి

# హైకోర్టు తీర్పుచరిత్రాత్మకం

## రాష్ట్రంలో 12సార్లు ప్రశ్నపత్రాలు లీకు

## రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ హైకోర్టు గ్రూప్ 1 పరీక్ష రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం అని తెలంగాణ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపి మధుయాష్కి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ కెటిఆర్ యువత జీవితాలతో ఆడుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికి 12 సార్లు పరీక్షా పత్రాలు లీక్ చేశారని ఆరోపించారు. యువతను ఉద్యోగాల పేరుతో మోసం చేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగులకు ఆర్థిక సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వయోపరిమితి సడలించాలని ఆయన కోరారు. కెసిఆర్ కెటిఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు బల్మూరి వెంకట్ మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి పై సిబిఐ దర్యాప్తు ప్రభుత్వం ఎందుకు వెనకాడుతుందని ప్రశ్నించారు. అక్రమాలు నిగ్గుతేల్చాలంటే వెంటనే సిబిఐతో విచారణ జరిపించాలి. టిఎస్‌పిఎస్ స్వతంత్రప్రతిపత్తి కలిగిన సంస్థను జేబు సంస్థగా కెసిఆర్ మార్చినాడని ఆరోపించారు.

# విభజన హామీలపై పిఎం మోడీని ఎందుకు ప్రశ్నించడం లేదు?

## పిఎం వచ్చిన ప్రతిసారి మొహాలు ఎందుకు చాటేశారు?

## వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రధాని అడుగు పెట్టే అర్హత లేదంటున్న ఈ బందిపోట్లకు ఎదురెళ్లి మోడీని నిలదీసే దమ్ముమాత్రం లేదంటూ వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవాచేశారు. ఈయన అడుగు, ఆయన ఇవ్వడు 10 సంవత్సరాలుగా ఇదే తంతు అన్నారు. నిజంగా దొరకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమైతే, ఐదు సంవత్సరాలలో మోడి వచ్చిన ప్రతిసారి మొహాలు ఎందుకు చాటేశారన్నారు. విభజన హామీల సంగతి ఏంటని ఎందుకు ప్రశ్నించారు. తెలంగాణా దక్కాల్సిన నిధులపై ఎందుకు నిలదీయలేదన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అనుమతులపై చేసిన పోరాటాలు ఎక్కడ అన్నారు. కేంద్రం ఇస్తామన్న రెండు కోట్ల ఉద్యోగాల్లో రాష్ట్రవాటా ఏదని అడిగారా? బయ్యారం స్టీల్ ప్యాక్టరీ, ములుగు గిరిజన విశ్వవిద్యాలయం, ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీల సంగతిపై పోరాటం చేశారా అంటూ ప్రశ్నించారు. యేటా బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి ఇస్తుంటే, మీ ఎంపిలు చేతకాని దద్దమ్మలు కాలేదా అన్నారు. గల్లీలో కుస్తీ, ఢిల్లీలో దోస్తీ ఇదే బిజెపి రాష్ట్ర సమితి దోస్తానా అన్నారు. దొరకు కుటుంబ క్షేమంపై ఆరాటం తప్ప రాష్ట్ర ప్రజల సంక్షేమంపై సోయి లేదన్నారు. కేసుల నుంచి తప్పించుకునేందుకు మోడి వద్ద మోకరిల్లి, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టిన ఈ కెసిఆర్ అండ్ కో కు రాష్ట్రంలో ఉండే అర్హత లేదన్నారు.



# ఎస్టీలకు జనరల్ సీట్లలో 8 నియోజకవర్గాలు కేటాయించాలి

## మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** గిరిజనలకు రాజకీయాధికారం లభించాలంటే జనరల్ స్థానాల్లో 8 సీట్లు కేటాయించాలని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, నల్లగొండ డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఢిల్లీకి వెళ్ళి ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను సోనియాగాంధీని కలుస్తామని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే 53 నియోజకవర్గాల్లో గిరిజన ఓట్లు కూడా కీలకమని ఆయన తెలిపారు. లంబాడా సామాజిక వర్గంకు జనరల్ స్థానాల్లో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు కేటాయించాలని కోరారు. మిర్యాలగూడలో శంకర్‌నాయక్ ఇస్తే సులభంగా గెలవడం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.మిర్యాలగూడ మమబూబ్‌బాద్, డోర్నకల్, ఇల్లందు, వైరా, ఖనాపూర్, దేవరకొండ, బోథ్, ఆసిఫాబాద్, ములుగు, భద్రాచలం, అశ్వారావుపేట, పినపాక వైరా డోర్నకల్ దేవరకొండ లంబాడాలకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. శంకర్‌నాయక్ మాట్లాడుతూ 50వేల ఓట్లు లంబాడ సామాజిక వర్గం ఓట్లు మిర్యాలగూడలో వున్నాయని తెలిపారు.

# హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కెసిఆరే

## గవర్నర్‌ను అడ్డంపెట్టుకొని బిజెపి గలీజ్ రాజకీయాలు

## కేంద్రీయ విద్యాలయాల కేటాయింపులో తెలంగాణకు మొండి చెయ్యి

## తాండూరులో రెండోసారి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డినే

## వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు

## రూ.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

**తాండూరు, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కేసీఆరే అని వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా తాం దూరులో ఎమ్మెల్యే ఫైలట్ రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా మంత్రులు హరీశ్‌రావు, పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. విలియమూన్ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కేసీఆరే అని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రహ్మాండంగా పనిచేస్తున్నదని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభు త్వం రాష్ట్రంలో గవర్నర్‌ను అడ్డం పెట్టుకొని గలీజ్ రాజకీయాలు చేస్తున్నదని విమర్శిం చారు. దేశాన్ని కాంగ్రెస్ పార్టీ 6 యేళ్లు, బిజెపి 15ఏళ్లు పాలించిందని.. కానీ ఈరోజు దేశంలోనే తెలంగాణ పాలన అద్భుతంగా ఉందన్నారు. ఈరోజు దేశం మొత్తం కేసీఆర్ పాలన కావాలని రైతులు, ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపుతుందన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి 8కేంద్రీయ విద్యాలయాలను కేటాయించి తెలంగాణ మెండిచేయి చూపించిందని మండిపడ్డారు. ఈ విషయంపె బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.

తెలంగాణలో బీజేపీ లేచేది లేదు... కాంగ్రెస్ వచ్చేదీ లేదని మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఎవరు ఔనన్నా.. కాదన్నా హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కేసీఆరే అని అన్నారు. కేసీఆరే తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తారని తెలిపారు. తాండూరులో రోహిత్ రెడ్డిని రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని తెలిపారు. మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపి రంజిత్‌రెడ్డి సహకారంతో మరోసారి రోహిత్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని అన్నారు. మరోవైపు రూ. 40కోట్లు కోట్‌పల్లి ఆధునీకరణకు సంబంధించిన ఫైల్ ఫైనాన్స్‌లో ఉందని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే తప్పకుండా ఫైలను క్లీయర్ చేపిస్తానని మంత్రి హామి ఇచ్చారు. అంతకుముందు మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. 9ఏళ్ల టీఆర్ఎస్ పాలనలో తాండూరుకు రూ. కోట్లాది నిధులు తీసుకురావడం జరిగిందని గుర్తుచేశారు. ఎంపి రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రాష్ట్రాలలో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. కేంద్రం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో అడ్డువేస్తుందని విమర్శించారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. తాండూరు ప్రాంతానికి అడగగానే కోట్లాది నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు, మంత్రులు కటీఆర్, హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఎదురుదాడులు

## తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క గ్రూప్-1 పరీక్ష నిర్వహించడం చేతకాదు

## బిజెపి రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్



**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఒక్క గ్రూప్ 1 పరీక్ష నిర్వహించడం చేతకావడం లేదని బిజెపి రాజ్యసభ సభ్యులు డా.లక్ష్మణ్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ కుటుంబం ప్రస్టేషన్ ఒకరిని మించి ఒకరు ఏది పడితే అది మాట్లాడుతున్నారన్నారు. ప్రధాని, బిజెపి మీద కెసిఆర్ కుటుంబం అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు బిజెపిపై ఎదురుదాడి చేస్తున్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి వ్యాఖ్యలను వక్రీకరించి ప్రజల్లో బిజెపిపై వ్యతిరేక భావన కలిగించేందుకు బిఆర్ఎస్ కుట్ర చేస్తుందన్నారు. 1200 మంది ప్రాణాలు ఆ నాటి ప్రభుత్వం బలి తీసుకుందన్నారు. 1200 మంది ప్రాణాలు పోవడానికి కాంగ్రెస్ కారణం కాదా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో పోటీ పడి కెటిఆర్ విమర్శిస్తున్నారన్నారు. కాంగ్రెస్‌ను విమర్శిస్తే కెటిఆర్‌కు ఎందుకు బాధ అవుతుందన్నారు. 575 టిఎంసిలు రావాల్సి ఉంటే 299 టిఎంపిసలకు కెసిఆర్ అంగీకరించింది వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. పాలమూరు ప్రజలను మోసం చేసిన మీరు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ప్రాజెక్టులను అడ్డంపెట్టుకుని కెసిఆర్ కుటుంబం కోట్లు గడిస్తుందన్నారు. రాష్ట్రంలో లీకులు, లిక్కర్ ప్రభుత్వం నడుస్తుందన్నారు. బిజెపి బిసి వ్యతిరేక పార్టీ అని కవిత విమర్శిస్తే ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. బిజెపి బిసిని దేశానికి ప్రధానిని చేసింది, బిఆర్ఎస్ బిసిల ముఖ్యమంత్రి చేసే దమ్ముందా అంటూ ప్రశ్నించారు. రాజకీయంగా ఎదిగేందుకు ఎన్‌టిఆర్ బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే బిఆర్ఎస్ గండికొట్టిందన్నారు. 34శాతం ఉన్న రిజర్వేషన్లు 24 శాతానికి కుదించింది వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు మోడి వస్తుంటే బిఆర్ఎస్ నేతలు జీర్ణియించుకోలేకపోతున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నందుకు ప్రధానికి క్షమాపణ చెప్పాలా? ఈ విషయాన్ని మంత్రి కెటిఆర్ సమాధానం చెప్పాలన్నారు. బిజెపినీ ఎవ్వరూ వీడరు, ఎవరైనా పోయిన పార్టీకి ఎలాంటి నష్టం లేదన్నారు.

# తొమ్మిదేళ్ల క్రితం ఇంట్లో నుంచి పారిపోయిన బాలుని గుర్తింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** మిస్సింగ్ కేసులను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్న మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలోని యాంటి హ్యూమన్ ట్రాఫికిం గ్ యూనిట్ (ఎహెచ్‌టియు) తొమ్మిదేళ్ల క్రితం కనిపించకుండా పోయిన 15 ఏళ్ల బాలుడి ఆచూకిని మంగళవారం నాడు గుర్తించింది. దీనికి సంబంధించిన వివరాలను మహిళా భద్రత విభాగం అదనపు డిజి శిఖా గోయల్ బుధవారం మీడియాకు వెల్లడించారు. బెంగాల్‌లోని హౌరాకు చెందిన సబ్యాసాచి దాస్ హైదరాబాద్‌లోని చార్మినార్ వద్ద ఓ నగల వ్యాపారి వద్ద పనిచేసేవాడు. 2014 జూలై నెల 26వ తేదీన 15 ఏళ్ల వయస్సులో అతను హైదరాబాద్‌లోని ఇంటి నుంచి కనిపించకుండా పోయాడు. దీనిపై అతను పనిచేసే దుకానం యజమానితో పాటు తండ్రి కలిసి చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసు ఆ తరువాత సిఐడి ఎహెచ్‌టియు విభాగానికి బది లీ అయ్యింది. దాస్ కనిపించకుండా పోయిన కేసును సిఐడి ఎహెచ్‌టియు తొమ్మిదేళ్లుగా విచారించసాగింది. ఈ క్రమంలో అతని ఫోటోను, ఎదిగిన తరువాత ఎలా వు ంటాడనే దానిపై కంప్యూటర్ ద్వారా రూపొందించిన ఫోటోలను మ్యాచింగ్ చేశారు. అనంతరం అతని సెల్‌ఫోన్ సహా ఇతర అంశాలపై దృష్టిసారించారు. అయినప్పటికీ పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. అయితే కొన్ని రోజుల క్రితం దాస్ తన ఆధార్‌కార్డును అప్‌డేట్ చేసుకున్నాడు. ఈ సమాచారం ఢిల్లీలోని ఆధార్‌కార్డు ప్రధాన కేంద్రానికి వెళ్లింది. దీనికి సంబంధించిన సమాచారం ఎహెచ్‌టియుకు అందింది. దీనిద్వారా రంగంలో దిగిన ఎహెచ్‌టియు ఇన్‌స్పెక్టర్ ముత్యాలు, ఎస్ఐ హరీష్ సహా వారి బృందం విచారణ చేయగా దాస్ ఒడిషా లోని కటక్‌లో ఓ లాడ్జిలో పనిచేస్తున్నట్లు తేలింది, అనంతరం ఎహెచ్‌టియు బృందం మంగళవారం అక్కడికి వెళ్లి దాస్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. తనకు చదువుకోవాలని వుందని, అయితే తన తల్లిదండ్రులు పనిచేయాలని ఒత్తిడి చేయడంతో విధిలేక పారిపోయానని, ఇప్పుడు తాను డిగ్రీ చదువుతున్నానని, ఉద్యోగం కూడా చేస్తున్నానని దాస్ చెప్పాడు. అయితే దాస్‌ను అదుపులో తీసుకున్న ఎహెచ్‌టియు బృందం అతన్ని హైద రాబాద్‌కు తర లించి అతని సోదరులకు అప్పగించారు. దీంతో తొమ్మిదేళ్ల క్రితం నమోదైన మిస్సింగ్ కేసును మూసివేశారు.



ఎహెచ్‌టియు బృందం కాపాడిన వ్యక్తి (మధ్యలో వున్న వ్యక్తి)

# అక్టోబరు 28న సింగరేణి ఎన్నికలు

## 6, 7 తేదీల్లో నామినేషన్ల స్వీకరణ

## ఎట్టకేలకు నోటిఫికేషన్ విడుదల

**హైదారాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు సంఘానికి ఎట్టకేలకు ఎన్నికల తేదీ ఖరారైంది. అక్టోబరు 28వ తేదీన గుర్తింపు సంఘానికి ఎన్నికలు జరగనున్నాయి.ఎన్నికలను వాయిదా వేస్తూ వస్తునన సింగరేణి యాజమాన్యం మరోసారి ఆ ప్రయత్నం చేసినా కోర్టు అందుకు అంగీకరించకపోవడంతో అనివార్య పరిస్థితుల్లో యాజమాన్యం ఎన్నికల ప్రక్రియకు సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు బుధవారం ఎన్నికల నోటిఫికేషన్‌ను కార్మిక అధికారులు విడుదల చేశారు. అక్టోబరు 6, 7 తేదీల్లో నామినేషన్ల స్వీకరణకు అవకాశం కల్పించారు. తదుపరి 9వ తేదీన నామినేషన్ల ఉపసంహారణ, 10వ తేదీన నామినేషన్ల స్క్రూటినీ జరుగుతుంది. అనంతరం ఎన్నికల రంగంలో ఉన్న కార్మిక సంఘాలకు 10వ తేదీనే గుర్తులను కేటాయించనున్నారు. 28వ తేదీన పోలింగ్ నిర్వహించి అదే రోజు రాత్రి 7 గంటలకు కౌంటింగ్‌ను నిర్వహించనున్నారు. కాగా సింగరేణి కాలరీస్‌లోని గుర్తిపు సంఘానికి 2019 సంవత్సరంలో కాలపరిమితి ముగిసింది. అయితే సింగరేణి యాజమాన్యం ఎన్నికలు నిర్వహించకుండా ఏదో ఒక కారణంతో వాయిదా వేస్తూ వస్తోంది. ఇందుకు కరోనా వైరస్ మహమ్మారి, భారీ వర్షాలు, బొగ్గు కొరత తదితర అంశాలను చూపిస్తూ పలుమార్లు వాయిదా మీద వాయిదాలు వేస్తోంది. ఈ నేపథ్యంలో సింగరేణిలో గుర్తింపు సంఘానికి ఎన్నికలు జరపాలని హైకోర్టులో పిటీషన్ దాఖలు అయింది. ఈ విషయమై జరిగిన విచారణలో సైతం సింగరేణి యాజమాన్యం ఎన్నికలను వాయిదా వేయాలని వాదించింది. వాద ప్రతివాదనలు విన్న ధర్మాసనం అక్టోబరు నెలలో ఎన్నికలు జరపాల్సిందేనని కార్మిక శాఖ, సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కార్మిక అధికారులు ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేశారు.



# తెలంగాణ అస్తిత్వం నిలిపిన కొండా లక్ష్మణ్‌బాపూజీ

## సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క

**హైదారాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ అస్థిత్వం నిలిపిన మహనీయుడు కొండా లక్ష్మన్ బాపూజి అని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క కొనియాడుతూ నివాళ్ళు అర్పించారు. బుధవారం గాంధీభవన్‌లో కొండా లక్ష్మణ్ బాపూజి 108 జయంతి సందర్భంగా గాంధీభవన్‌లో రంగరెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు రవికుమార్ నేతృత్వంలో కార్యక్రమం జరిగింది. ముస్నారవికుమార్, వంశీచందర్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సంగిశెట్టి జగదీశ్వర రావు, బలరామ్‌నాయక్, వరలక్ష్మీ, అంకం శ్రీనివాస్, సంగిశెట్టి సత్య సాయి బాబు, బిక్షపతి చంద్రశేఖర్, వెంకటేశం, వంశి తదితరుల పాల్గొన్నారు. సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ లక్ష్మణ్ స్పూర్తితో చేతి వృత్తుల పనివారి ఆర్థిక స్వావలంభనకు కృషిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

# కొత్త మనోహర్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్

**హైదారాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపలకు పాల్పడుతున్న కొత్త మనోహర్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఉత్తర్వులు జారీచేశారని రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ టికెట్లు అమ్ముకుంటున్నారని నిరాధార ఆరోపణలు బహిరంగ ప్రకటనలు చేస్తూ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించేలా మనోహర్‌రెడ్డి వ్యహరిస్తున్నారని సస్పెన్షన్ లేఖలో మహేష్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మనోహర్ రెడ్డి సీనియర్ నాయకుల అవినీతిపై పార్టీ ప్రతిష్ఠ దెబ్బతీసేలా బహిరంగంగా ఎవరు చేసినా కఠిన చర్యలు తప్పవని మహేష్ హెచ్చరించారు. ఏదైనా ఆరోపణలు సమస్యలు వుంటే ఏఐసిసి ఇంచార్జ్ మాణిక్‌రావుఠాక్రే దృష్టికి తీసుకొని రావాలని మీడియాలో మాట్లాడకూడదని రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి సూచించారు.

# కరీంనగర్ జిల్లా సహకార బ్యాంకుకు అవార్డు

**హైదారాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** తెలంగాణ స్టేట్ కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్, కోపరేటివ్ ట్రైనింగ్ ఇన్ఫర్మేషన్ ఆఫ్ టెస్కాబ్‌లకు 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరానికి ఉత్తమ పనితీరు కనపరచినందుకు అవార్డులు అందుకున్నాయి. అలాగే కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డిసిసిబి) ఆల్ రౌండ్ పనితీరుకు గాను 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాలకు గాను నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కోపరేటివ్ బ్యాంక్స్ లిమిటెడ్ (ఎన్ఎఫ్ఎస్‌సిఒబి) మొదటి, రెండవ ఉత్తమ అవార్డులను పొందింది. జైపూర్‌లో జరిగినిన నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కోపరేటివ్ బ్యాంక్స్ లిమిటెడ్ వార్షిక సర్వసభ్య సమావేశంలో రాజస్థాన్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి లాల్‌చంద్ కటారియా కరీంనగర్ డీసీసీబీ సీఈఓ సత్యనారాయణరావుకు అవార్డులను ప్రదానం చేశారు. అంతేకాకుండా దేశంలోని 95 వేల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ఉండగా, తెలంగాణలోని చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఉత్తమ పనితీరు కనపరచినందుకు అవార్డును సొందంత చేసుకుంది. ఈ అవార్డును చొప్పదండి సహకార సంఘం ప్రెసిడెంట్ మల్లారెడ్డి అందుకున్నారు.

# బిఆర్ఎస్‌తోనే మల్కాజిగిరి అభివృద్ధి

## కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి

**మల్కాజిగిరి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మల్కాజిగిరి అసెంబ్లీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ దక్కించుకోవడం కోసం తన బలాన్ని నిరూపించుకునేందుకు బల ప్రదర్శనగా భారీ జన సందోహంతో నిండిన ర్యాలీతో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి మల్కాజిగిరి చౌరస్తాలో భారీబహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఆనంద్ బాగ్ చౌరస్తా నుంచి మల్కాజిగిరి చౌరస్తావరకు బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మల్కాజిగిరి చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. పార్టీలో క్రమశిక్షణ లోపించిన వ్యక్తులను పార్టీ వేటు వేస్తుందని ఎంతోమందికి పార్టీ వేటు వేసిందన్నారు మల్కాజిగిరి ఎంపీ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తి ఒక రోజు కూడా మల్కాజిగిరి ప్రజలకు ముఖం చూపలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీలో క్రమశిక్షణ లేకుంటే ఊరుకునేది లేదని నాటి పొంగులేటి వివేక్ వెంకటస్వామి, ఎంపీ జితేందర్‌రెడ్డి లాంటి వారిపైనే పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుందని ఆయన తెలిపారు. నవంబర్ 16న ఆసరా పెన్షన్లను దళిత బంధు, గృహలక్ష్మి లాంటి పథకాలకు అమలు చేస్తున్నాయని ఆయన తెలిపారు.



విజయకేతనం చూపిస్తున్న మంత్రి మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి



కొండాలక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పిస్తున్న వి.శ్రీనివాస్‌గౌడ్, వకుళాభరణం, ఎల్.రమణ, ప్రభాకర్‌రావు, కందగట్లస్వామి తదితరులు

# చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పిస్తేనే బడుగువర్గాలకు న్యాయం

- సాంస్కృతిక, పర్యాటక, క్రీడా శాఖల శ్రీనివాస్‌గౌడ్
- వైభవంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి మహోత్సవం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** నేటి ఆధునిక సాంకేతికయుగంలో ఏకులానికైనా విద్యతోనే అభ్యున్నతి, హక్కుల సాధన, రాజ్యాధికారం, సమస్యల పరిష్కారం సాధించగలవని స్పష్టం చేసిన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ చట్టసభల్లో మహిళల రిజర్వేషన్లు పొందినట్లే దేశవ్యాప్తంగా జనగణన జరిపి వెనుకబడిన తరగతుల జనాభా ప్రాతిపదిక చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే అట్టడుగు వర్గాలకు న్యాయం చేకూరి సర్వతోముఖాభివృద్ధి చెందగలరని స్పష్టం చేశారు. బాపూజీ బిసిల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం, న్యాయమైన రిజరేషన్ల కోసం జీవితాంతం పోరాడారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎముకలు కొరికే చలిలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరాహారదీక్ష చేశారని, మంత్రి పదవిని త్యజించి బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడ్డారంటూ ఆయనకు ఘననివాళులర్పించారు.

తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, చేనేత జౌళిశాఖ, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి ఆహ్వాన కమిటీ 2023 సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగిన కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి ఉత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ విశిష్ట అతిథులు తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఆత్మీయ అతిథులు ఆహ్వాన కమిటీ గౌరవాధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎల్.రమణ, తెలంగాణ పద్మశాలి సంఘం చైర్మన్ మచ్చ ప్రభాకర్‌రావు, కందగట్ల స్వామి, గూడూరు ప్రవీణ్, శివశంకర్, ఎ.భాస్కర్, బి.తిరుపతి, జి.యాదగిరి, వనం దుశ్యంతల, ప్రత్యేక ఆహ్వానితులు టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లి శ్రీనివాసయాదవ్, బిసి కమిషన్ సభ్యులు సిహెచ్.ఉపేంద్ర, శుభప్రద పటేల్, కె.కిషోర్‌గౌడ్, మార్కండేయులు తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి కొండాలక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి ప్రసంగించారు.

డా. వకుళాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ జీవించినంతకాలం బిసిలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయరంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు, ప్రయోజనాలు కల్పించాలని పోరాటం చేసిన మహనీయుడని, ఆయన జీవితమే ఆదర్శసందేశమని పేర్కొన్నారు. బిసిల న్యాయపరమైన సమస్యలు పరిష్కరింపబడేలా కృషిచేసి బిసి రిజర్వేషన్లను అమలుకు కృషి అనితరసాధ్యమన్నారు. చేనేతవర్గాల అభ్యున్నతికి విశేషంగా పనిచేశారని, ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షదాయకమని, ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.



సచివాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

## యాసంగిలో 80 లక్షల ఎకరాల్లో సాగు

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** రానున్న యాసంగి సీజనులో తెలంగాణలో 75 నుండి 80 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి చెప్పారు. సచివాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత యాసంగి కన్నా ఈ సారి భారీగా పెరిగే అవకాశం ఉందని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని రకాల ఎరువులు కలిపి 18.64 లక్షల టన్నులు కేటాయింపు జరిగిందన్నారు. యూరియా విషయంలో 9.8 లక్షల టన్నుల యూరియా అవసరమని కేంద్ర ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. దీంతో 9.2 లక్షల టన్నుల యూరియాను కేంద్రం కేటాయించిందన్నారు. మరోపక్క ఇప్పటి వరకూ 21,34,949 మంది రైతులకు చెందిన 11,812 కోట్ల రూపాయల మేర రుణ మాఫీ చేసినట్లు పేర్కొన్నారు. అర్హులైన రైతు లందరికీ రుణ మాఫీని పూర్తి చేస్తామని తెలియచేశారు. కాగా పెండింగ్‌లో ఉన్న రైతు బీమా క్లెయిములన్నీ వేగంగా క్లియర్ చేయాలన్నారు. మరోపక్క ఈ వానాకాలంలో 65 లక్షల ఎకరాల్లో వరి సాగైందని, తెలంగాణ చరిత్రలో ఇది ఒక రికార్డ్ అని వెల్లడించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## 17వ రోజుకు అంగన్వాడీల సమ్మె

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణలో అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె 17వ రోజుకు చేరింది. ఈ నేపథ్యంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సమ్మెలో ఉండగా, బుధవారం హైదరాబాద్‌లోని చందానగర్ తదితర ప్రాంతాల్లో సమగ్ర శిశు అభివృద్ధి సంస్థకు (ఐసిడిఎస్) చెందిన కొందరు సూపర్‌వైజర్లు గుట్టు చప్పుడు కాకుండా అంగన్వాడీ సెంటర్లకు సామాగ్రిని తరలించే ప్రయత్నం చేశారు. దీంతో ఇది తెలిసిన అంగన్వాడీ టీచర్లు, ఆయాలు హాఫీజ్‌పేట్ మహిళా భవన్ వద్ద వారిని అడ్డుకున్నారు. వారికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అలాగే రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ ఉద్యోగులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ నేతలు మాట్లాడుతూ గత 17 రోజులుగా తాము న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే, కొంద మంది పై అధికారులు దాన్ని విచ్చిన్నం చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం తమ సమస్యలపై చర్చించి వాటిని పరిష్కరించేలా చేయాలని డిమాండ్ చేశారు. కాగా కొందరు అధికారులు బలవంతంగా విధుల్లో చేరాలని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు విమర్శించారు.

## సింగరేణిని ప్రైవేటీకరించాలన్న కేంద్రం కుట్రలను అడ్డుకున్న కెసిఆర్: ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 27:** ప్రతిష్ఠాత్మక సింగరేణి సంస్థను ప్రైవేట్ పరం చేయాలన్న కేంద్రంలోని బిజెపి సర్కార్ కుట్రలను సిఎం కెసిఆర్ అడ్డుకున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కెసిఆర్ కార్మికుల పక్షపాతి అని,అందుకే దేశంలో ఏ రాష్ట్రం ప్రకటించని విధంగా అత్యధిక బోనస్ ప్రకటించి కార్మికుల మన్ననలు పొందారని తెలిపారు. బుధవారం సింగరేణి టిబిజికెఎస్ సంఘం నేతలు కవితను ఆమె నివాసంలో కలిశారు. సింగరేణి కార్మికుల సమస్యలు,లాభాల బాట పట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం మీడియాతో కవిత మాట్లాడారు. సింగరేణి సంస్థ లాభాల్లో 32శాతం వాటాను కార్మికులకు పంచాలని సిఎం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని, అందుకే సంస్థ తరఫున సిఎంతోపాటు అందుకు సహకరించిన కవితకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించిన సింగరేణి కార్మికులను బిఆర్ఎస్ ప్రభుత్వం,సిఎం కెసిఆర్ ఎప్పుడు మరచిపోబోరని చెప్పారు. అవకాశం ఉన్న ప్రతిసారి కార్మికులకు ప్రయోజనం కల్పిస్తున్నారని గుర్తు చేశారు. 2014లో కార్మికులకు 18శాతం బోనస్ ఉండగా, 2022 నాటికి 30శాతం పెంచామని,2023కి 32 శాతానికి పెంచినట్లు తెలిపారు. ఈ సమావేశంలో టిబీజేకెఎస్ ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ కంగర్ల మల్లయ్య,ఇతర నాయకులు పాల్గొన్నారు.




పురస్కార గ్రహీతలతో ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి తదితరులు

## అక్కినేని 'భారతరత్న'కు అర్హుడు

### ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణచారి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** దాదాసాహెబ్‌ఫాల్కే అవార్డుగ్రహీత డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు భారతరత్న' పురస్కారానికి అర్హులని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణపరిషత్ చైర్మన్ డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. అక్కినేని నాగేశ్వరరావు కారణజన్ముడు అని అన్నారు. విఖ్యాతనటుడు, ప్రముఖ మహిళా సాంస్కృతిక సంస్థ రాగసప్తస్వరమ్, తిరుమల గ్రూప్ అధినేత నంగునూరి చంద్రశేఖర్ సహకారంతో వివిధ రంగాలలో ప్రతిభావంతులకు బుధవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో రజత పతక ప్రదానోత్సవ కార్యక్రమం నంగునూరి చంద్రశేఖర్ సంస్థ అధ్యక్షురాలు విఎస్.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ పురస్కారాలను మానేపల్లి జువెల్లర్స్ సహకారంతో రజిత పతకాలు, సినీ జర్నలిస్ట్ ఇమంది రామారావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ విజయభాస్కర్, సీనియర్ డబ్బింగ్ కళాకారిణి జానకీ, రచయిత్రి ఉషారాణి, గాయకుడు రామాచారి, వినోద్‌బాబు, శశికళ, సురేఖలకు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కె.వి.రమణాచారి బహుకరించారు. నంగునూరి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సభలో వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు, డాక్టర్ వంశీమోహన్, మానేపల్లి మురళీకృష్ణ, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. అక్కినేని నాగేశ్వరరావు చలనచిత్రనటజీవితంలో విప్రనారాయణ,జయదేవుడు, కాళిదాస్, వీరందరి పాత్రలను పోషించి వాటి ప్రాముఖ్యతను తెలిపారన్నారు. క్రమశిక్షణకు మారుపేరు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు అని, ఈనాడు యువతకు అక్కినేని జీవితం ఒక పాఠ్యాంశం అని ఇది చాలా ముఖ్యం అని అన్నారు. రామాపురంలో పుట్టి విఖ్యాతనటుడిగా ఎదిగారని, అక్కినేని జీవితం యువతకు ఆదర్శం, ప్రతి ఒక్కరు అక్కినేని నాగేశ్వరరావుకు భారతరత్న ఇస్తే బాగుంటుందని, శతజయంతి ఉత్సవాల సందర్భంగా అవార్డు రావాలని కోరుకుందామని అన్నారు.

# మోసపోతే ఐదేళ్లు గోస పడతాం

- వారంటీ లేని కాంగ్రెస్ గ్యారంటీలను నమ్మొద్దు
- ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపిలు డబ్బులిస్తే తీసుకొని కెసిఆర్‌కు ఓటు వేయాలి
- మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** ఇతర రాష్ట్రాల్లో దోచిన పైసలున్నాయి..కాంగ్రెస్, బిజెపిలు ఎన్నికల్లో పైసలిస్తే తీసుకోండ్రి.. ఈమానాలు, ప్రమాణాలు చేయకండి..ఇచ్చిన పైసలు జేబులో పెట్టుకుని మీకు మంచిగా పని చేస్తోన్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఓటు వేయండి... మోసపోతే ఐదేండ్లు గోసపడుతాం..ఆగం కావద్దు హ్యాట్రిక్ సిఎంగా కెసిఆర్‌ను గెలిపించాలని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో డబుల్ బెడ్ ఇళ్ల ప్రారంబోత్సవ కార్యక్రమంలో మంత్రి కెటిఆర్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది రాజకీయ సభ కాదంటూనే కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో చెరువులు ఎడారులను తలపించేవని ఇప్పుడు తెలంగాణలో ఏ చెరువు చూసిన నిండు కుండల్లాగా కనిపిస్తున్నాయని తెలిపారు. గతంలో నర్మాల జలాశయంను నింపాలని ఈ ప్రాంత ప్రజలు గంభీరావుపేట నుంచి హైదరాబాద్‌లోని సిఎంను కలిసేందుకు వెళ్లిన రోజులను గుర్తుకు తెచ్చుకోవాలని అప్పటి పాలకులు శిలాఫలకం వేసి చేతులు దులుపుకున్నారని తెలిపారు. ఇపుడు నర్మాల డ్యాం 365 రోజులు నిండు కుండాల ఉంటుందన్నారు. స్వరాష్ట్రంలో సిఎం కెసిఆర్ గ్రామీణ స్థితిగతులను అర్థం చేసుకుని రైతుల కోసం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. 9 ఏండ్లలో రైతులకు సంబందించి జరిగిన పనులు దేశంలో ఎక్కడ జరగలేదన్నారు. రైతుల ఖాతాల్లో రైతుబంధు పేరిట 73 వేల కోట్లు జమ చేయడం జరిగిందని, 24 గంటల ఉచిత విద్యుత్, రైతుభీమా తదితర అనేక పథకాలు అమలు చేస్తున్నామన్నారు. 65 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఇపుడు వచ్చి 200 పింఛన్ ఇవ్వనోళ్లు 4 వేలు ఇస్తామంటూ అడ్డంపొడుగు నరుకుతుండ్రంటూ మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు అంటున్నారని ఆ పార్టీకే వారంటీ అయిపోయిందని మాటలకు గ్యారంటీ ఎక్కడదని మంత్రి ప్రశ్నించారు. వారంటీ లేని కాంగ్రెస్ పార్టీ ఇచ్చే గ్యారంటీలను నమ్మి మరోసారి మన మెడ వారి చేతిలో పెట్టవద్దని అన్నారు. 65 ఏండ్లు అధికారం ఇస్తే కరంట్ ఇవ్వలేదని, మంచినీళ్లు తాగిపించ చాతగాలేదని, సాగునీరు ఇచ్చే తెలివి లేదని, పింఛన్ ఇచ్చే మొఖం లేదని, ఆడబిడ్డల లగ్గంకు సాయం చేసే గుణం లేదని ఇపుడు వచ్చి ఆరు గ్యారంటీలంటే ఎవరు నమ్ముతారని కెటిఆర్ ప్రశ్నించారు.

కెసిఆర్ చేసిన పనులు మర్చిపోవద్దని ఆ దిక్కుమాలిన పరిస్థితులు మళ్ళీ వస్తాయని పొరపాటున కూడ మొండి చెయ్యికి ఓటు వేస్తే రైతులకు కరంట్ కష్టాలు వస్తాయన్నారు. మిషన్ భగీరథ ద్వారా రాష్ట్రంలో ఇంటింటికి తాగునీరు అందిస్తున్నామని దిక్కుమాలిన పార్టీకి ఓటు వేస్తే గతంలో పరిస్థితి వస్తుందన్నారు. ఎరువులు విత్తనాలకు రోడ్లు ఎక్కాల్సిన పరిస్థితి వస్తాదని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే సంవత్సరానికి ఒక ముఖ్యమంత్రి చొప్పున ఐదేండ్లలో ఐదుగురు కృష్ణలు మారుతారని డిల్లీ నుంచి వచ్చిన షిల్డ్ కవర్‌లో ఎవడో దిగుతాడో తెలువదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వెనుకకుడ పోతాయని ప్రజలు ఆలోచించాలని కోరారు. పక్కనున్న చత్తీస్‌ఘడ్, కర్నాటక రాష్ట్రాల్లో 4 వేల పింఛన్ చేయలేని వారు ఇక్కడ మాత్రం ఇస్తామని నమ్మబలికి డబ్బాలో ఓట్లు వేయించుకోవాలనుకుంటున్నారని విమర్శించారు. ఎన్నికలనగానే కర్నాటక, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుంచి అడ్డగోలుగా పైసలు తెచ్చి పంచుతూ ఆగమాగం చేస్తారని చెప్పారు. కాంగ్రెస్, బిజెపిలు పైసలిస్తే తీసుకుని కెసిఆర్ ఓటు వేయలన్నారు.

ప్రజలు ఆలోచించి పని చేసే ముఖ్యమంత్రి కెసిఆర్‌ను గెలిపించి హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలను మంత్రి కెటిఆర్ కోరారు. తాను ఎన్నికల్లో మందు, పసలు పంచనని ఇక్కడి ప్రజలపై తనకు నమ్మకం ఉందని తనపై కూడ ప్రజలకు అంతే నమ్మకం ఉందని తనను మళ్ళీ గెలిపిస్తే ఇక్కడి ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తదితరులు పాల్గొన్నారు.



డబుల్‌బెడ్ ఇళ్ల ప్రారంబోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

## హైదరాబాద్ ఉమ్మడి రాజధాని నిరసన వద్దనడం అర్థరహితం

### మాజీ సిఎం కోసం ఐటి ఉద్యోగుల నిరసనల్లో తప్పేముంది?

### మైనంపల్లి కుటుంబానికి రెండు టికెట్లు, నేడు కాంగ్రెస్‌లో చేరిక

### టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్ చాట్

**హైదరాబాద్, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన అంశం పై ఇక్కడ నిరసన జరపొద్దని మంత్రి కెటిఆర్ అనడం ఏంటని హైదరాబాద్ పదేళ్ల పాటు తెలుగు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధాని అని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అరెస్టుపై మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కెటిఆర్‌కు గట్టిగా కౌంటర్ ఇచ్చారు. బుధవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ మంత్రి కెటిఆర్‌కు చంద్రబాబుకి మద్దతుగా నిరసన తెలిపే వాళ్ళ ఓట్లుకావాలి కానీ వాళ్ళ హక్కులు లేకుండా చేస్తారు. నిరసన తెలియజేసేవాళ్ళను అడ్డుకుంటే ప్రజలు చెంపలు వాయిస్తారు. అవసరమైతే వినతిపత్రం తీసుకొని అనుమతి ఇవ్వాలి తప్ప తిరస్కరించడం తప్పు. హైదరాబాద్ వేదికగా నిరసనలు చేయవద్దన కెటిఆర్ వ్యాఖ్యలు అర్థరంహితం అని ఆయన అన్నారు. ఎన్నికల్లో సెటిలర్స్ బిఆర్ఎస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెడుతారు పన్నులు కట్టించుకొని ఓటువేయించుకొని మా రాష్ట్రం సమస్య కాదని అంటే ప్రజలు మూతి పండ్లు రాలగొడుతారు అని రేవంత్ హెచ్చరించారు ఐటి రంగం వాళ్ళ ప్రొటెస్ట్ చేస్తా అంటే ఒప్పుకోక పోవడానికి హైదరాబాద్ కెటిఆర్ జాగిరా ? ఐటి ఉద్యోగుల నిరసనలో తప్పేముంది . నీవు తెలంగాణ ఉద్యమం సమయంలో అమెరికాలోనూ నిరసనలు చేశావుఏం హక్కు ఉందని అమెరికాలో నిరసనలు చేశారు? అని రేవంత్ నిలదీశారు. ప్రతి సమస్యకు ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ఢిల్లీ జంతర్‌మంత్ వద్ద ఆందోళన చేస్తున్నారు ?ఏం హక్కు ఉందని ఢిల్లీలో నిరసనలు చేశారు. చంద్రబాబు జాతీయస్థాయి వ్యక్తి, చంద్రబాబు అంత అనుభవం కలిగిన వ్యక్తులు వేళ్ళపై లెక్కబెట్టవచ్చు అని రేవంత్‌రెడ్డి మంత్రి కెటిఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు . గురువారం సాయంత్రం మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ పార్టీలో చేరుతారు.

మైనంపల్లి ఫ్యామిలీకి రెండు టికెట్లు ఇవ్వాలని కాంగ్రెస్ డిసైడ్ అయింది. వేముల వీరేశం కూడా చేరుతారు. కెటిఆర్ గవర్నర్‌ను విమర్శించడం తగదు. ఎమ్మెల్సీ ఎంపిక చాలా కేటగిరిలో జరుగుతుంది చట్టం ఆయనకు తెలియదు. విజయభేరి విజయవంతం కావడంతో చంద్రశేఖర్‌రావు కు చలిజ్వరంవచ్చింది. ప్రగతి భవన్ ఖాళీచేయాల్సి వస్తుందని భయం కెసిఆర్‌కు పట్టుకొంది. కెసిఆర్‌పై నమ్మకంలేకనే కవిత కోర్టుకు పోయారు, కవిత అరెస్టు కోర్టు జోక్యంతో ఆగిపోయింది.

తొమ్మిదేళ్లలో లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణను కెసిఆర్ దివాళాతీయించారు. ఎంఐఎం బిఆర్ఎస్ లేని చోట బిజెపికి ఓటు వేయాలని అసద్ చెబుతున్నారని రేవంత్ నిందించారు. కెటిఆర్‌కు ఆయన పార్టీపేరు మీద క్లారిటీ లేదు ఆయన ఓ సారి బిఆర్ఎస్ అంటడు మరోసారి టిఆర్ఎస్అంటరు అని చమత్కరించారు.

# మిర్యాలగూడలో బంద్ ప్రశాంతం

### సకలజనుల సంపూర్ణ మద్దతు.. భారీ ర్యాలీలు

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** మిర్యాలగూడ జిల్లా ఏర్పాటే లక్ష్యంగా బుధవారం చేపట్టిన మిర్యాలగూడ పట్టణ బంద్ కార్యక్రమం సంపూర్ణంగా ప్రశాంతంగా జరిగింది. మిర్యాలగూడ జిల్లా సాధన సమితి అధ్వర్యంలో జరిగిన బంద్ కార్యక్రమంలో భాగంగా ఉదయం 6గంటల నుండి సాధ సమితి నాయకులు ప్రధాన వీధులగుండా తిరుగుతూ దుకాణాలను, వాణిజ్య సముదాయాలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత జిల్లాల విభజనలో మిర్యాలగూడకు అన్యాయం జరిగిందన్నారు. అన్ని అర్హతలు ఉన్న మిర్యాలగూడను జిల్లా చేయాలని, పాలక పక్షాలు ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఏర్పాటు కోసమే అన్ని అర్హతలు, సహజవనరులు, రైల్వేమార్గం, జాతీయ రహదారులు, రైస్‌మిల్లులు,థర్మల్ విద్యుత్ కేంద్రం ఉన్నందున తక్షణమే జిల్లా చేయాలని పేర్కొన్నారు. మిర్యాలగూడలోని బస్టాండ్,హనుమాన్‌పేట, ఈదులగూడ, నల్లగొండ రోడ్డు వరకు ద్విచక్రవాహనాల ర్యాలీ, ఆటో ర్యాలీ నిర్వహించారు. జిల్లా సాధన సమితి న్యాయవాది జెఎసి అధ్వర్యంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎం.కోటిరెడ్డి అర్డీఓ చెన్నయ్యకు మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు డాక్టర్ జాడి రాజు, మాలహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, బంజార ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, మాద్గుల శ్రీనివాస్, రవినాయక్, నాగేశ్వర్‌రావు, బెజ్జం సాయి, సిద్దునాయక్, న్యాయవాది శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**బంద్‌కు పలు సంఘాల మద్దతు సంఘీభావం**

మిర్యాలగూడను జిల్లాగా చేయాలని కోరుతూ జిల్లా సాధన సమితి అధ్వర్యంలో బుధవారం చేపట్టిన మిర్యాలగూడ పట్టణ బంద్ విజయవంతమైంది. బంద్‌కు పలు సంఘాలు, స్వచ్చంద సంస్థలు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి, ఉద్యోగ సంఘాలు మద్దతు పలికాయి. మిర్యాలగూడను జిల్లాగా చేయాలని కోరుతూ మిర్యాలగూడ యోగా సభ్యుల అధ్వర్యంలో అమరవీరుల స్థూపం నుండి రాజీవ్‌చౌక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఏర్పాటు ఉద్యమానికి పూర్తి సంఘీభావం మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. మిర్యాలగూడ పట్టణంలో బుధవారం తిరునగరు నాగలక్ష్మిభార్గవ్ ఫౌండేషన్ అధ్వర్యంలో మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు ఉద్యమానికి మద్దతుగా బంద్‌లో పాల్గొన్నారు.

**న్యాయవాదుల ఆధ్వర్యంలో..**

మిర్యాలగూడ బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు బంద్‌లో భాగంగా మిర్యాలగూడ బార్‌అసోసియేషన్ అధ్వర్యంలో విధులను బహిష్కరించి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్ని వనరుల ఉన్న మిర్యాలగూడను జిల్లా చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ మిర్యాలగూడ అర్డీఓ చెన్నయ్యకు స్థానిక ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్,పవన్‌కుమార్, ప్రసాద్,మల్లేష్, బట్టు వెంకట్‌యాదవ్, సైదులు, శ్రీదేవి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటకకు రండి.. పథకాల అమలు చూపిస్తాం

### కెసిఆర్, కెటిఆర్, హరీశ్, కవితలకు భట్టి ఆహ్వానం

### రాహుల్‌పై అసదుద్దీన్ వ్యాఖ్య బిజెపికి లబ్ధి కలిగించడానికే

### తెలంగాణ వార్ రూమ్ ప్రారంభించిన మాణిక్, భట్టి



**హైదరాబాద్, సెప్టెంబరు 27,ప్రభాతవార్త :** కర్ణాటకలో అమలు చేసే సంక్షేమపథకాల అమలు చూడటానికి ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు కెటిఆర్,హరీష్‌రావు,ఎమ్మెల్సీ కవిత నలుగురికి వోల్వో బస్సు కానీ ఫ్లైట్ టికెట్లు బుక్‌చేస్తాం మాతో రండి అంటూ సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క ఆహ్వానించారు. హైదరాబాద్ గాంధీభవన్ ఆవరణలోని ఇందిరాభవన్ లో "అభయహస్తం తెలంగాణ కాంగ్రెస్ వార్ రూమ్"ను ఏఐసిసి జనరల్ సెక్రటరీ కాంగ్రెస్ ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రేతో కలిసి సిఎల్‌పి నేత భట్టి విక్రమార్కతో కలిసి ప్రారంభించారు.అనంతరం విక్రమార్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు,ఆయన కుటుంబ సభ్యులు కర్నాటక ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మాతో వచ్చి అక్కడ అమలు చేస్తున్న పథకాలు చూసి వద్దామా అని సవాల్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు! కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ఆగం కాకండని ప్రజలకు పిలుపు ఇవ్వడం మానుకో ముందు మీరు ఆగం కాకండని అని భట్టి ఛలోక్తి విసిరారు. బిఆర్ఎస్ పార్టీ హామిలు ఇచ్చి ఆచరించదని ఆయన ఎద్దేవా చేశారు. దళిత ముఖ్యమంత్రి,కెజిటు పిజి, ఇటికో ఉద్యోగం, లక్ష ఎకరాలకు సాగునీరు, దళితులకు మూడెకరాల భూమి వంటి పథకాలు ప్రకటించి మోసం చేసిన చరిత్రమీది అని బిఆర్ఎస్ ప్రభుత్వంను నిందించారు. మీలాగా కాంగ్రెస్ ప్రజలను మోసం చేయదని ఆయన తెలిపారు. ఎంపి అసదుద్దీన్ ఓవైసి కాంగ్రెస్ అగ్రనేత రాహూల్‌గాంధీపై చేసిన వ్యాఖ్య బిజెపికి లబ్ది కలిగించాలనే ఉద్దేశ్యంతో చేసినవని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ అధినేత రాహూల్‌గాంధీ లౌకికవాది, దేశనాయకుడు లౌకికత్వం కాపాడటానికి కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసినగొప్ప నాయకులు. అలాంటి రాహూల్‌పై ఓవైసి వ్యాఖ్యలు చేయడం ఆయన ఆలోచన రీతికి దర్పం పడుతుందని ఆవేదన చెందారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు కర్నాటకలో అమలు చేస్తూ ఉన్నాం రేపు తెలంగాణలో కూడా అధికారంలోకి రాగానే అమలు చేస్తాం అని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌కు ఈ దేశాన్ని ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన అపారమైన అనుభవం బడ్జెట్‌పై అవగాహన ఆలోచన మేధోసంపత్తి కలిగిన కాంగ్రెస్ నాయకత్వానికి వీటిని అమలు చేయడానికి అవసరమైన ప్రణాళికలు తెలుసు. ఒకటికి రెండు సార్లు ఆలోచనచేసి లోతుగా అధ్యయనం చేసి ఆ తరువాతనే గ్యారెంటీ కార్డులు ప్రకటన చేస్తాం అని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్యారెంటీ కార్డు తీసుకొని వచ్చి మీ హామిలు నెరవేర్చుకోండి అని అన్నారు. కొందరు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన డిక్లరేషన్స్ అమలు చేయరని తప్పుడు ప్రచారం చేస్తున్నారని వరంగల్‌లో ప్రకటించిన రైతు డిక్లరేషన్ హైదరాబాద్ సభలో ప్రకటించిన యూత్ డిక్లరేషన్ అన్ని కూడా అమలు చేస్తామని అవి మేనిఫెస్టోలో పెడుతామని భట్టి విక్రమార్క తెలిపారు. టిపిసిసి ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రే మాట్లాడుతూ వార్‌రూమ్ కనెక్ట్‌సెంటర్ ద్వారా రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో కార్యకర్తల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించి పార్టీక్యాడర్‌కు సూచనలు ఇస్తాము, కాంగ్రెస్ ఆరు డిక్లరేషన్లపై మంచి స్పందన వస్తున్నది.

## చింతల్‌బస్తీలోని నాలాలో మొసలి పిల్ల ప్రత్యక్షం

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభావార్త:** నగరంలో బుధవారం కురిసిన వర్షాలకు పలు ప్రాంతాల్లో నాలాలు పొంగిపొర్లాయి. కొన్నిచోట్ల నీళ్ల నిలిచాయి. ఈ క్రమం లోనే ఖైరతాబాద్ చింతల్ బస్తీలోని నాలా లో మొసలిపిల్ల ప్రత్యక్ష మైంది. దీంతో దాన్ని చూస స్థానికులు భయంతో పరుగులు తీశారు. బస్తీలో నాలా వంతెన నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో ఈమొసలిపిల్ల కనిపించింది. దీంతో స్థానికులు వెంటనే జిహెచ్ఎంసి అధికారులకు సమాచారం ఇచ్చారు.అప్పటికే కొందరు మొసలి బయటకు రాకుండా కర్రలతో నాలాలోకి నెట్టే ప్రయత్నం చేశారు. ఒడ్డుకు వచ్చిన మొసలిపిల్ల జనాన్ని చూసి అరవడంతో జనం కంగారుపడ్డారు.



## రెవెన్యూ డివిజన్‌గా చండూరు, మరో 3 మండలాల ఏర్పాటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు 27:** తెలంగాణలో కొత్తగా మరో రెవెన్యూ డివిజన్ ఏర్పాటైంది. నల్లగొండ జిల్లా చండూరు డివిజన్‌ను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తుది నోటిఫికేషన్ జారీ చేసింది. కొత్త రెవెన్యూ డివిజన్లు బుధవారం నుంచే అమల్లోకి వస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. నల్లగొండ జిల్లాలోని చండూరు, మునుగోడు, గట్టుప్పల్,నాంపల్లి,మర్రిగూడ మండలాలతో చండూరు డివిజన్ ఏర్పాటైంది. కామారెడ్డి జిల్లాలో కొత్తగా మహమ్మద్‌నగర్ మండలం ఏర్పాటైంది. గతంలో నిజాంసాగర్ మండలంలో ఉన్న 18 గ్రామాలతో కొత్త మండలాన్ని ఏర్పాటు చేశారు. మహమ్మద్‌నగర్ మండలం కూడా బుధవారం నుంచే అమల్లోకి వస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. నల్లగొండ జిల్లాలో అమ్మనబోలు పేరిట మరో మండలం ఏర్పాటుకూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. నల్లగొండ జిల్లాలోని అమ్మనబోలు,ఉప్పలంచ,యాదాద్రి భువనగిరి జిల్లాలోని సూరారం,భీతుర్కపల్లి,కుంకుడు పాముల గ్రామాలతో కొత్త మండలాన్ని ప్రతిపాదించారు. జగిత్యాల జిల్లాలోని తిర్మలాపురం, ఇబ్రహీం నగర్ గ్రామాల పేర్లను మల్లన్నపేట, శ్రీరాములపల్లిగా మార్పు చేశారు. రెండు గ్రామాల పేర్ల మార్పు కూడా బుధవారం నుంచే అమల్లోకి వచ్చింది.

## జిహెచ్ఎంసిలో బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు 27:** జిహెచ్ఎంసీలో భారత రాష్ట్ర సమితి ఫ్లోర్ లీడర్‌ను పార్టీ నియమించింది. మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్‌ని ఫ్లోర్ లీడర్‌గా నియమిస్తూ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు నిర్ణయం తీసుకున్నారు. జిహెచ్ఎంసీలో ఫ్లోర్ లీడర్‌గా తనను నియమించినందుకు జగదీశ్వర్‌గౌడ్ పార్టీ అధిష్ఠానానికి,భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన బాధ్యతను నెరవేరుస్తూ నగర ప్రజలకు అవసరమైన అంశాలను జిహెచ్ఎంసీ దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు.

## పరిహారమా.. పరిహాసమా?

### రూ.2లక్షల పరిహారానికి భూ సేకరణ సాధ్యమేనా.?

### బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా వట్టెం రిజర్వాయర్ భూ నిర్వాసితుడైన అల్లాజీ కుటుంబానికి ఎకరాకు రూ. 2లక్షల 4వేల పరిహారాన్ని నిర్ణయించడం దారుణమని, రూ. 2లక్షలకు ఎక్కడైన ఎకర పొలం దొరకడం సాధ్యమేనా అని బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ బీఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని కుమ్మెర గ్రామంలో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన అల్లోజి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణానికి భూ సేకరణ అవసరమే కానీ వాటికి ఆర్భాటాలు చేసేందుకు భూమిని సేకరించడం న్యాయం కాదని, స్థానిక ఎమ్మెల్యే అధికారులు న్యాయ స్థానాన్ని కూడా మోసం చేశారని ఆరోపించారు. జంగయ్య కుటుంబానికి సంబంధించి 19 ఎకరాల వ్యవసాయ భూమి మొత్తం ముంపుకు గురి కావడం లేదని, క్యాంపుల ఏర్పాటుకు, ఇతర పనులకు భూములను ఉపయోగించడం వల్ల ఆ కుటుంబంలోని ఇద్దరు వ్యక్తులకు ఆత్మహత్య శరణ్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని పక్క వ్యవసాయ భూమికి రూ.10లక్షల పరిహారం చెల్లించి ఇతనికి తక్కువ చెల్లించడం వల్ల కోర్టును ఆశ్రయించారని, ఇక్కడి అధికారులు న్యాయ స్థానాన్ని కూడా మోసం చేసి ఎకరాకు రూ.2లక్షల పరిహారం తీర్పు ఇవ్వడం వల్లే ఈ సంఘటన చోటు చేసుకుందని, ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని ఆయన ఆరోపించారు. ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 25లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సభ్య సమాజం తలదిం చుకునే విధంగా తల్లోజు అంత్యక్రియలు దౌర్జన్యాలతో పూర్తి చేశారని, భూమి కేటాయించిన ధరపై స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని, మృతదేహాన్ని 3 రోజుల పాటు గ్రామంలో ఉంచిన జిల్లా అధికారులు, సాగునీటి ప్రాజెక్టు అధికారులు, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం వారి చిత్తశుద్ధికే నిదర్శనమని ఆయన అన్నారు.



# ఆసీస్ చేతిలో భారత్ చిత్తు!

## రీఎంట్రీలో మ్యాక్సీ మాయ, తేలిపోయిన మిడిలార్డర్

**రాజ్‌కోట్:** ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో భారత బ్యాటింగ్ విభాగం తేలిపోయింది. రాజ్‌కోట్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఏకంగా 66 పరుగుల తేడాతో టీమిండియా ఓటమిపాలైంది. గాయం నుంచి తిరిగొచ్చి తొలి మ్యాచ్ ఆడుతున్న ఆసీస్ ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ బ్యాటుతో తేలిపోయినా, బంతితో చెలరేగాడు. ఏకంగా నాలుగు వికెట్లు తీసుకున్నాడు. స్పెషలిస్ట్ ఓపెనర్ లేని టీంలో వాషింగ్టన్ సుందర్‌తో కలిసి రోహితశర్మ ఇన్నింగ్స్ ఆరంభించాడు. అయితే వాషింగ్టన్ పెద్దగా ఆకట్టుకోలేదు. మొత్తం 30 బంతుల్లో కేవలం 18 పరుగులే చేసి మ్యాక్స్‌వెల్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. రోహిత్ 81 పరుగులతో ఆకట్టుకున్నాడు. ఆ తర్వాత వచ్చిన కోహ్లి కూడా చూడచక్కని షాట్లతో రాణించాడు. రోహిత్‌పై ఒత్తిడి తగ్గించేందుకు తను బౌండరీల కోసం ప్రయత్నించాడు. అయితే మాక్స్‌వెల్ బౌలింగ్‌లో స్ట్రెయిట్ షాట్ ఆడబోయిన రోహిత్ అవుటయ్యాడు. మాక్స్‌వెల్ అందుకున్న షాకింగ్ క్యాచ్‌తో అతను పెవిలియన్ చేరాడు. దీంతో ఇన్నింగ్స్ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత విరాట్ కోహ్లిపై పడింది. అప్పటికే భారత్ చేయాల్సిన రన్‌రేట్ పెరిగిపోతోంది. దీంతో ఇన్నింగ్స్ వేగం పెంచేందుకు ప్రయత్నించిన కోహ్లి మ్యాక్స్‌వెల్ బౌలింగ్‌లో బౌండరీలకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో మ్యాక్సీ వేసిన బంతిని పుల్ చేయబోగా ఎడ్జ్ తీసుకున్న బంతిని స్టీవ్ స్మిత్ పట్టేశాడు. దీంతో కోహ్లి కూడా అవుటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లలో ఎవరూ కూడా పెద్దగా రాణించలేదు. శ్రేయాస్ అయ్యర్ ఫర్వాలేదనిపించగా కెఎల్‌రాహుల్ పెద్దగా ఆకట్టుకోలేదు. సూర్యకుమార్ యాదవ్ కీలకమైన సమయంలో విఫలమయ్యాడు. చివర్లో రవీంద్రజడేజా పెద్దగా ప్రభావం చూపలేదు. ఇక చివర్లో ఆసీస్ బౌలర్లు పుంజుకోవడంతో భారత బ్యాటర్లు తేలిపోయారు. మ్యాక్స్‌వెల్ ఏకంగా నాలుగు వికెట్లతో చెలరేగాడు. జోష్ హాజిల్‌వుడ్ రెండు వికెట్లు తీయగా, ప్యాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, కామెరూన్ గ్రీన్, తన్వీర్ సంఘా తలో వికెట్ తీసుకున్నారు. దీంతో భారత జట్టు 49.4 ఓవర్లలో కేవలం 286 పరుగులే చేయగలిగింది. భారత్‌ను 66 పరుగులతో ఆసీస్ ఓడించింది. అయితే ఇప్పటికే రెండు మ్యాచ్‌లు గెలిచిన భారత్ ఈ సిరీస్‌ను తమ ఖాతాలో వేసుకుంది.

## అఫ్ఘానిస్థాన్ పేసర్ నవీన్ ఉల్ హాక్ సంచలన నిర్ణయం



**కాబూల్:** ఆఫ్ఘనిస్తాన్ పేసర్ నవీన్ ఉల్ హాక్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. 2023 వరల్డ్‌కప్ తర్వాత వన్డే ఫార్మాట్ నుంచి వైదొలుగుతానని తెలిపాడు. గాయాల బారిన పడకుండా కెరీర్‌ను ప్రొలాంగ్ చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇన్‌స్టా వేదికగా వెల్లడించాడు. వన్డేలకు గుడ్‌బై చెప్పినా పొట్టి క్రికెట్‌కు అందుబాటులో ఉంటానని అన్నాడు. 2016లో ఆఫ్ఘనిస్తాన్ తరఫున వన్డేల్లో ఆరంగేట్రం చేసిన నవీన్ 2021లో తన చివరి వన్డే ఆడాడు. కెరీర్‌లో కేవలం 7 వన్డేలు మాత్రమే ఆడిన నవీన్ 24 ఏళ్ల వయసులోనే రిటైర్మెంట్ నిర్ణయం తీసుకుని అందరినీ ఆశ్చర్యపరిచాడు. నవీన్ తన వన్డే కెరీర్‌లో 14 వికెట్లు పడగొట్టాడు. అతని అత్యుత్తమ గణాంకాలు 4,42గా ఉన్నాయి. నవీన్ ఐపిఎల్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా జరిగే వివిధ ఫ్రాంచైజీ లీగ్‌ల్లో పాల్గొంటున్నాడు. ఐపిఎల్ 2023లో కోహ్లితో గొడవతో నవీన్ ఒక్కసారిగా పాపులర్ అయ్యాడు. ఆఫ్ఘనిస్తాన్ జట్టులో రషీద్‌ఖాన్ తర్వాత అంతటి పాపులారిటీ ఉన్న నవీన్ ఫ్రాంచైజీ క్రికెట్ కోసం తన అంతర్జాతీయ కెరీర్‌ను వదులుకున్నాడు. ఇదిలా ఉంటే ఆఫ్ఘనిస్తాన్ జట్టు తమ రెండో వరల్డ్‌కప్ ఆడేందుకు నిన్ననే భారత్‌కు వచ్చింది. వార్మప్‌గేమ్ కోసం ఆఫ్ఘన్‌క్రికెటర్లు త్రివేండ్రంలో ల్యాండయ్యారు. తమ తొలి వరల్డ్‌కప్‌లో లీగ్‌స్టేజ్ దాటలేని ఆఫ్ఘన్ టీమ్ ఈసారి అగ్రశ్రేణి జట్లకు షాక్ ఇచ్చి సంచనాలు క్రియేట్ చేయాలని భావిస్తుంది. ఆఫ్ఘన్ జట్టులో నవీన్, రషీద్‌ఖాన్, మొహ్మద్ నబీ, రహ్మానుల్లా గుర్బాజ్, ముజీబ్ ఉర్ రెహ్మాన్ లాంటి స్టార్ క్రికెటర్లు ఉన్నారు.

## ఎవర్ని సెలెక్ట్ చేయాలో మీరు చెప్తారా?

### జర్నలిస్టులపై మండిపడిన బాబర్ ఆజమ్!

**ఇస్లామాబాద్:** భారత్‌లో జరిగే వరల్డ్‌కప్ కోసం అన్ని జట్లు వరుసగా ఇక్కడకు చేరుకుంటున్నాయి. ఈ క్రమంలో పాకిస్తాన్ కూడా భారత్‌కు బయల్దేరింది. దీని కన్నా ముందు మీడియాతో ఆ టీం కెప్టెన్ బాబర్ ఆజమ్ మాట్లాడాడు. ఈ ప్రెస్ మీట్‌లో విలేకరుల ప్రశ్నలకు బాబర్ వెటకారంగా సమాధానాలు చెప్పడం వైరల్ అవుతోంది. ఇటీవలే పాకిస్తాన్ వరల్డ్ కప్ టీంను ఆ దేశ క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ జట్టులో యువ పేస్ సంచలనం నసీంషాకు చోటు దక్కలేదు. గాయంతో ఇబ్బంది పడుతున్న అతను వరల్డ్ కప్ మిస్సయ్యాడు. అయితే పాక్ జట్టులో సరైన క్వాలిటీ స్పిన్నర్ లేదని వైస్ కెప్టెన్ షాదాబ్‌ఖాన్, మహ్మద్ నవాజ్, ఉసామా మిర్‌ను స్పిన్ బౌలింగ్ ఆప్షన్లుగా తీసుకున్నారు. ఈ క్రమంలో పాకిస్తాన్ దగ్గర సరైన స్పిన్నర్ లేదని, సెలెక్ట్ చేసిన స్పిన్నర్లు అంత గొప్పగా లేరని విలేకరులు ప్రశ్నించారు. ఈ క్వశ్చన్ ఏ మాత్రం నచ్చని బాబర్ సదరు విలేకరిని ఏకిపారేశాడు. సెలెక్ట్ చేసిన వాళ్లు బాగలేకపోతే ఎవరు మంచి స్పిన్నరో మీరే చెప్పండి అంటూ నిలదీశాడు. ఈ టీంను విలేకరులు తమ పాయింట్ ఆఫ్ వ్యూ నుంచి చూస్తున్నారని, అందుకే వాళ్లు అంత గొప్పగా లేరని అంటున్నారని బాబర్ చెప్పాడు.

# అమ్మాయిలు అదరగొట్టారు

## సింగపూర్‌ను చిత్తు చేసిన భారత్ మహిళల హాకీ టీం!

**హాంగ్‌ఝూ:** చైనా వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు సత్తా చాటారు. 22 ఏళ్ల భారత షూటర్ సిఫ్ట్ కౌర్ సమ్రా వరల్డ్ రికార్డు నమోదు చేసింది. 469.6 స్కోర్‌తో టాప్‌లో నిలిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఆ తర్వాత జరిగిన క్రీడల్లో భారత పురుషుల స్కీట్ బృందం కాంస్యం సాధించారు. గుర్జోత్ ఖంగూర, అంగద్ వీర్‌సింగ్ బజ్వా, అనంత్ జీత్‌సింగ్‌తో కూడిన బృందం కాంస్యం నెగ్గింది. అలాగే 24 ఏళ్ల భారత సెయిలర్ విష్ణు శరవణన్ కూడా పతకంతో మెరిశాడు. పురుషుల డింగీ విభాగంలో తలపడిన అతను కాంస్యంతో ఆకట్టుకున్నాడు. ఇది సెయిలింగ్‌లో భారత్ సాధించిన మూడో పతకం కావడం గమనార్హం. షూటింగ్‌లో 18 యేళ్ల ఇషాసింగ్ చెలరేగింది. టీం ఈవెంట్‌లో కూడా స్వర్ణ పతకంతో మెరిసిన ఆమె 25 మీటర్ల మహిళల ఈవెంట్‌లో సిల్వర్ మెడల్‌సాధించింది. పురుషుల స్కీట్ ఈవెంట్‌లో 24 ఏళ్ల షూటర్ అనంత్‌జీత్‌సింగ్ నారుక సిల్వర్ పతకంతో మెరిశాడు. ఈ ఈవెంట్‌లో 58,60 పాయింట్లు సాధించిన అతను రెండో స్థానంలో నిలిచాడు. ఈ పోటీలో కువైట్‌కు చెందిన 60 ఏళ్ల అబ్దుల్లా అల్ రషీద్ స్వర్ణం సాధించాడు. ఇక భారత మహిళల హాకీ జట్టు తమ ఓపెనింగ్ మ్యాచ్‌లో చెలరేగింది. సింగపూర్‌ను ఏకంగా 13,0తో ఓడించింది. భారత అమ్మాయిల్లో 10 మంది గోల్స్ చేయడం గమనార్హం. పురుషుల టెన్నిస్‌లో భారత నెంబర్ వన్ ప్లేయర్ అయిన సుమిత్ నగాల్‌కు అదృష్టం కలిసి రాలేదు. పురుషుల సింగిల్స్ విభాగంలో క్వార్టర్ ఫైనల్స్ చేరిన అతను తడబడ్డాడు. చైనాకు చెందిన ఝూంగ్ జిజెన్ చేతిలో ఓడిన అతను వెనుతిరిగాడు. అలాగే ఆరుసార్లు ఆసియా ఛాంపియన్‌గా నిలిచిన బాక్సర్ శివ థాపా ఏకంగా 5,0 తేడాతో ఓడి ఇంటి ముఖం పట్టాడు. టేబుల్ టెన్నిస్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో సాథియాన్ జ్ఞానశేఖరన్, మనికా బాత్రా జోడీ ముందడుగు వేసింది. థాయ్‌లాండ్ జోడీపై విజయంతో రౌండ్ 16లో7 అడుగుపెట్టింది జంట. ఈ స్పోర్ట్స్ విభాగంలో భారత బృందం అయిదో స్థానంలో నిలిచింది. ఇక భారత వుషూ ప్లేయర్ నారెమ్ రోషిబినా దేవి ఫైనల్ చేరింది. 2018లో కాంస్యం సాధించిన ఆమె ఈ సారి స్వర్ణం కోసం పోటీ పడనుంది. వరుసగా టెన్నిస్ ప్లేయర్లు ఇంటి దారి పడుతున్న సమయంలో డబుల్స్ ప్లేయర్లు రామ్‌కుమార్ రామనాథన్, సాకేత్ మైనేని జోడీ సెమీఫైనల్ చేరింది. దీంతో టెన్నిస్‌లో కూడా భారత్‌కు ఒక పతకం ఖాయమైనట్లే. ఇక ఆసియా గేమ్స్‌లో ఇప్పటి వరకు పాకిస్తాన్ చేతిలో ఓడని భారత పురుషుల స్క్వాష్ బృందం ఈసారి ఓటమిపాలైంది. పూల్ ఎ లో భాగంగా జరిగిన ఈ మ్యాచ్‌లో పాక్‌చేతిలో 2,1 తేడాతో భారత్ ఓడింది.





## ఆసియా క్రీడల్లో ఈషాసింగ్‌కు స్వర్ణం

### హార్షం వ్యక్తం చేసిన తెలంగాణ సిఎం కెసిఆర్

**హాంగ్జౌ:** చైనాలోని హాంగ్ ఝూ నగరంలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత్ పతకాల జోరు కొనసాగుతోంది. భారత్ ఖాతాలో మరో స్వర్ణం చేరింది. ఈషాసింగ్, మనుబాకర్, రిథిమ్ సంగ్వాన్‌లతో కూడిన భారత మహిళల జట్టు షూటింగ్‌లో పసిడి ప్రదర్శన కనబరిచింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో భారత మహిళల జట్టు ప్రథమస్థానంలో నిలిచింది. ఈ జట్టులో తెలంగాణ అమ్మాయి ఈషాసింగ్ కూడా సభ్యురాలు కావడంతో బిఆర్‌ఎస్ ప్రభుత్వం హర్షం వ్యక్తం చేసింది. దీనిపై తెలంగాణ సిఎం కెసిఆర్ స్పందించారు. తెలంగాణ బిడ్డ ఈషాసింగ్ టీం స్వర్ణం సాధించిందంటూ సంతోషం వెలిబుచ్చారు. ఆసియా క్రీడల షూటింగ్ ఈవెంట్లో ఈషాసింగ్ టీమ్ 1759 పాయింట్లతో స్వర్ణం చేజిక్కించుకుందని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అమలు చేస్తున్న పటిష్ట కార్యాచరణే జాతీయ అంతర్జాతీయ వేదికల్లో తెలంగాణ క్రీడాకారులు కనబరుస్తున్న ప్రతిభకు నిదర్శనమని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. తెలంగాణ క్రీడాకారులు రానున్న రోజుల్లో మరెన్నో పతకాలు సాధించడం ద్వారా తెలంగాణ ఖ్యాతిని జగద్విదితం చేయాలని ఆకాంక్షించారు.

# వాణిజ్యం


## ఎయిర్‌బ్యాగ్‌ల కేసుపై మహీంద్రా వివరణ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** మహీంద్రా అండ్ మహీంద్రా సంస్థ తయారు చేసిన వాహనాల్లో ఎయిర్‌బ్యాగ్‌ల పనితీరులో ఎలాంటి లోపం లేదని కంపెనీ స్పష్టం చేసింది. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతికి మహీంద్రా వాహనం కారణమంటూ నమోదైన కేసుపై సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి ఉపయోగిస్తున్న కారులోని ఎయిర్‌బ్యాగ్‌లలో ఎలాంటి లోపం లేదని స్పష్టం చేసింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన డాక్టర్ అపూర్వ్ మిశ్రా గతేడాది జనవరి14న కాన్పూర్ నుంచి లక్నోకు మహీంద్రా ఎస్‌యుపి వాహనంలో ప్రయాణిస్తున్నారు. మార్గమధ్యంలో ఎస్‌యుపి వాహనం రోడ్డు ప్రమాదానికి గురైంది. ప్రమాద సమయంలో అపూర్వ్ సీటు బెల్ట్ పెట్టుకున్నా, కారులోని ఎయిర్‌బ్యాగ్‌లు తెరుచుకోలేదని ఆయన తండ్రి ఆరోపించారు. తన కుమారుడికి మృతికి మహీంద్రా సంస్థ చైర్మన్ ఆనంద్ మహీంద్రా సహా మరో 12 మంది కారణమని ఆరోపిస్తూ కోర్టులో అపూర్వ తండ్రి కేసు వేశారు. ఈ నేపథ్యంలో మహీంద్రా వాహనాల్లో భద్రతా ప్రమాణాలపై పలువురు సందేహాలు వ్యక్తంచేశారు. దీంతో మహీంద్రా సంస్థ ఈ కేసు గురించి ఒక ప్రకటన విడుదల చేసింది. అలానే ప్రమాద సమయంలో ఎయిర్ బ్యాగ్‌లు తెరుచుకోకపోవడానికి గల కారణాలు వివరించింది. అపూర్వ ఎస్‌యుపిలో ప్రయాణిస్తున్న సమయంలో సీటు బెల్టు పెట్టుకున్నప్పటికీ, ప్రమాద సమయంలో కారు పల్టీలు కొట్టిన కారణంగా ఎయిర్ బ్యాగ్‌లు తెరుచుకోలేదని వెల్లడించింది. కొంతమంది ఆరోపిస్తున్నట్లు తమ వాహనంలో ఎయిర్‌బ్యాగ్‌లు లేవనే వాదనలో వాస్తవం లేదని స్పష్టం చేసింది. ప్రయాణికుల భద్రత విషయంలో తమ సంస్థ ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తుందని వెల్లడించింది. ప్రస్తుతం ఈ కేసు కోర్టు పరిధిలో ఉందని, దర్యాప్తు బృందాలు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపింది. అలాగే బాధితుడిని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నామని ప్రకటనలో పేర్కొంది.



## టెక్ సిఇఒ దారుణ హత్య..


**వాషింగ్టన్, సెప్టెంబరు 27:** ఫోర్బ్స్ అండర్-30 జాబితాలో స్థానం సంపాదించుకున్న టెక్ కంపెనీ సిఇఒ, 26యేళ్ల పావ లాపెరే దారుణ హత్యకు గురయ్యారు. ఆమె నివసిస్తున్న అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో చనిపోయి ఉండడాన్ని పోలీసులు గుర్తించినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. డేటా క్యూరేటింగ్ కంపెనీ ఎకోమ్యాప్ టెక్నాలజీస్ కో-ఫౌండర్ లాపెరే అమెరికాలోని బాల్టిమోర్ సిటీ కౌంటీలోని ప్రముఖ అపార్ట్‌మెంట్ మౌంటన వెర్నాన్‌లో నివసిస్తున్నారు. అయితే ఆ అపార్ట్‌మెంట్ సర్వీస్ విభాగం నుంచి సమాచారం అందుకున్న బాల్టిమోర్ పోలీస్ డిపార్ట్‌మెంటన (బిపిడి) అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. తలమీద తీవ్రగాయమై మరణించినట్లు పోలీసు



లు గుర్తించారు. అనంతరం ఆమె మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు ప్రారంభించారు. సిఇఒ హత్యలో ప్రమేయం ఉందని అనుమానిస్తున్న జాసన్ డీన్ బిల్లింగ్స్లని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అధికారుల ప్రకారం జాసన్ డీన్ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి. హత్య చేస్తాడు. అఘాయిత్యాలకు పాల్పడతాడు. ఇతరులకు హాని కలిగించేలా అతను చేయాల్సినందతా చేస్తాడని' తాత్కాలిక పోలీసు కమిషనర్ రిచర్డ్ వర్లీ తెలిపారు. లాపెరే మరణంపై ఈ-కోమ్యాప్ టెక్నాలజీ సిబ్బంది విచారం వ్యక్తంచేస్తున్నారు. ఊహించలేని విషాదం. ఆమె మరణానికి కారణమైన పరిస్థితులు తీవ్ర బాధని కలిగిస్తున్నాయని ట్వీట్ చేసింది. ఈ-కోమ్యాప్ వృద్ధిలో లాపెరే దూరదృష్టి, అంకిత భావం కలిగిన గొప్ప లీడర్' అంటూ కొనియాడింది. వెలుగులోకి వచ్చిన నివేదిక ప్రకారం, లాపెరే స్టార్టప్ కంపెనీ ఇ-కోమ్యాప్ టెక్నాలజీ సిఇఒగా బాధ్యతలు నిర్వహించే వారు. ఫోర్బ్స్ అండర్ 30 ధనవంతుల జాబితాలో స్థానాన్ని దక్కించుకున్నారు. ఈ యేడాది ఆగస్టులో, ఈ-కోమ్యాప్ విలువ 8 మిలియన్లకు చేరుకుందని వెలుగులోకి వచ్చిన నివేదికలు హైలెట్ చేస్తున్నాయి.

## టాప్ ఇండియన్ స్టార్టప్‌గా 'జెప్టో'

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** ఇటీవల యూనికార్న్‌గా అవతరించిన ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ జెప్టో మరో ఘనత సాధించింది. ఎక్కువ మంది ఇష్టపడే వర్క్ ప్లేస్‌ల జాబితాలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. లింక్డిన్ తాజాగా విడుదల చేసిన టాప్ 25 అంకుర సంస్థల జాబితాలో టాప్ స్టార్టప్‌గా నిలిచింది. ఎంప్లాయిమెంట్ సోషల్ నెట్‌వర్క్ అయిన లింక్డిన్ బుధవారం 'టాప్ 25 ఇండియన్ స్టార్టప్'ల పేరిట జాబితా విడుదల చేసింది. నిపుణులు పని చేయాలనుకునే అంకుర సంస్థలకు యాన్యువల్ ర్యాంక్స్ ఇచ్చింది. అందులో జెప్టో ఫస్ట్ ర్యాంకుని సాధించింది. ఉద్యోగంలో ఎదుగుదల, ఉద్యోగార్థుల ఆసక్తి, సంస్థలో ఉద్యోగుల మధ్య సుహృద్భావ వాతావరణం వంటి కారణాలలో జెప్టో ఈస్థానంలో నిలిచింది. దీంతో గతేడాది నాలుగో స్థానంలో ఉన్న ఈ స్టార్టప్ మూడు స్థానాలు మెరుగుపరచుకొని అగ్రగామిగా నిలిచింది. జెప్టో తర్వాత స్థానాల్లో ఈవీ క్యాబ్ అగ్రిగేటర్ బ్లూస్మార్ట్, ఫిన్‌టెక్ కంపెనీ డిట్టో ఇన్సూరెన్స్, ఆడియో ఓటిటి ప్లాట్‌ఫామ్ పాకెట్ ఎఫ్‌ఎం, స్కూరూట్ ఏరోస్పేస్ ఉన్నాయి. 'ఈ యేడాది జాబితాలో ఉన్న 20 అంకుర సంస్థల్లో 14 కొత్త స్టార్టప్‌లు కావడం విశేషం. ఇది దేశంలో స్టార్టప్ రంగంలో ఉన్న అపారమైన సామర్థ్యానికి అద్దంపడుతోంది' అని లింక్డిన్ ఇండియా తెలిపింది.



## సిగ్నేచర్ గ్లోబల్ లిస్టింగ్ ర్యాలీ

**ముంబై, సెప్టెంబరు 27:** సిగ్నేచర్ గ్లోబల్ ఇండియా బుధవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇది లిస్టింగ్ సమయంలోనే 15.5 శాతం ప్రీమియం ధరతో బిఎస్ఇలో దూసుకుపోయింది. దీంతో కంపెనీ షేర్ ఒక్కొక్కటి రూ.445 వద్ద జాబితా చేయబడింది. అయితే కంపెనీ మాత్రం షేర్ ధర ప్రైస్ బ్యాండ్ రూ.366-385గా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఈ ఐపిఒ సెప్టెంబరు 20 నుంచి సెప్టెంబరు 22 వరకు తెరవబడింది. సిగ్నేచర్ గ్లోబల్ ఇండియా బిఎస్ఇలో రూ.445 వద్ద జాబితా చేయబడింది. కంపెనీ ఇంట్రాడేలో గరిష్టంగా రూ.474 రేటుకు చేరింది. అంటే మొదటి రోజే ఐపిఒలో పాల్గొన్న ఇన్వెస్టర్లు దాదాపు 20శాతానికిపైగా మంచి లాభాలను అందుకున్నారు. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఏకంగా రూ.730 కోట్లను సమీకరించింది. దీని కోసం రూ.1.57 కోట్ల విలువైన తాజా షేర్లు జారీఅయ్యాయి. అలాగే ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉంది. రియాల్టీ రంగంలో వ్యాపారం చేస్తున్న కంపెనీ కరోనా తర్వాత మిడిల్ క్లాస్ ప్రజల అవసరాలకు గృహాలను నిర్మించే పనిలో ఉంది. ఇందులో భాగంగా ఢిల్లీ-నేషనల్ కేపిటల్ రీజియన్‌లో సరసమైన గృహాలపై ప్రధానంగా దృష్టిసారించిందని సిగ్నేచర్ గ్లోబల్ వ్యవస్థాపకుడు, చైర్మన్ ప్రదీప్ అగర్వాల్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రజత్ కతురియా వెల్లడించారు.




## మైక్రోసాఫ్ట్‌తో ఇన్ఫోసిస్ టైఅప్

**ముంబై, సెప్టెంబరు 27:** మానవ జీవితంపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఓపెన్‌ఏఐ రూపొందించిన చాట్‌జిపిటి రాకతో ఏఐ టెక్నాలజీ దశ, దిశ పూర్తిగా మారిపోయింది. గూగుల్ వంటి దిగ్గజాలతో పాటు పలు సంస్థలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతలో తమ మార్కు చూపించడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాయి. భారతీయ సాంకేతిక ప్రపంచాన్ని మరింత ముందుకు నడిపించేందుకు మైక్రోసాఫ్ట్‌తో ఇన్ఫోసిస్ జత కట్టింది. సంయుక్తంగా జెన్‌ఏఐ సొల్యూషన్లను అభివృద్ధి చేయడానికి ఇరు దిగ్గజాలూ సిద్ధమయ్యాయి. తద్వారా ఇన్ఫోసిస్ టోపాజ్, అజూర్ ఓపెన్‌ఏఐ సర్వీసెస్, అజూర్ కాగ్నిటివ్ సేవల అభివృద్ధికి రెండూ సహకరించుకోనున్నాయి. ఇరు కంపెనీలు తమ సొల్యూషన్స్‌తో ఎంటర్‌ప్రైజ్ ఫంక్షన్స్ మెరుగుపరచేందుకు కృత్రిమ మేధస్సు సామర్థ్యాలను ఓ చోట చేర్చనున్నాయి. ఇంటిగేటెడ్ సొల్యూషన్స్ డేటా, ఏఐ కలయికతో బిజినెస్ ఉత్పాదకత పెంచడానికి, ఆదాయ వృద్ధిలో కొత్త మార్గాల అన్వేషణకు నడుం బిగించినట్లు ప్రకటన విడుదల చేశాయి. మైక్రోసాఫ్ట్ సహకారంతో ఇన్ఫోసిస్ టోపాజ్ తన సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి, డిజిటల్ నుంచి ఏఐ సొల్యూషన్‌లకు మారడానికి ప్రయత్నిస్తోంది. ఇందు కోసం అజూర్ ఓపెన్‌ఏఐ సర్వీస్ మరియు అజూర్ కాగ్నిటివ్ సేవలను ఉపయోగించనుంది. ఈ తరహా ఇంటిగ్రెటెడ్ సొల్యూషన్‌లు కస్టమర్ల ఉత్పాదకసామర్థ్యాన్నిపెంచి, టర్న్-అరౌండ్ టైం ని తగ్గిస్తాయి. తద్వారా భవిష్యత్ కొత్త వ్యాపారాల్లో పెట్టుబడులకు ద్వారాలు తెరుస్తాయి.


## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలకు ఇంట్రాడే కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతు లభించింది. దీంతో మధ్యాహ్నం తర్వాత నష్టాల నుంచి లాభాల్లోకి మళ్లాయి సూచీలు. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల మూలంగా సూచీలు ఉదయం నష్టాలు చవిచూశాయి. చివరికి సెన్సెక్స్ 173.22 పాయింట్లు పెరిగి 66,118.69 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 51.75 పాయింట్లు పెరిగి 19,716.45 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 83.22 వద్ద నిలిచింది. ఎల్‌అండ్‌టి, ఐటిసి, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్స్, భారతీ ఎయిర్‌టెల్, విప్రో, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టైటాన్ కంపెనీ, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా స్టీల్, నెస్లే ఇండియా, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. పిఎన్‌బి షేరు ఇంట్రాడేలో నాలుగేళ్ల గరిష్టానికి చేరింది. దీంతో మార్కెట్ విలువ లక్ష కోట్ల రూపాయలకు చేరువైంది. చివరకు షేరు విలువ 2.48 శాతం పెరిగి 81.30 రూపాయల వద్ద నిలిచింది.



## బైజూస్‌లో ఉద్యోగాల కోత..

**బెంగళూరు, సెప్టెంబరు 27:** దేశీయ అతిపెద్ద ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ భారీ పునర్‌వ్యవస్థీకరణకు సిద్ధమవుతోంది. అందులో భాగంగా దాదాపు 3,500 మంది ఉద్యోగులను తొలగించే అవకాశం ఉందని సమాచారం. బైజూస్ ఇండియాకు ఇటీవలే కొత్త సిఇఒగా అర్జున్ మోహన్ బాధ్యతలు స్వీకరించిన విషయం విదితమే. ఇది జరిగిన కొన్ని రోజుల్లోనే భారీ మార్పులకు సంస్థ సిద్ధం కావడం విశేషం. తొలగించబోయే ఉద్యోగుల్లో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా ఉంటారని తెలుస్తోంది. ఫలితంగా ఉద్యోగుల వేతనాల కోసం వెచ్చిస్తున్న వ్యయాన్ని తగ్గించుకోవాలన్నది ప్రణాళిక. అలాగే వివిధ విభాగాలను విలీనం చేసి అన్నింటినీ బైజూస్ కిందకే తీసుకొచ్చేందుకు అర్జున్ మోహన్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఆయన కంపెనీలోని సీనియర్ ఉద్యోగులకు తెలియచేసినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు వెల్లడించారు. ఈ వారమే ఈ పునర్‌వ్యవస్థీకరణ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నిధుల ప్రవాహంలో ఇప్పటికే ఆటంకాలు ఎదురవుతున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో వీలైనంత వేగంగా పునర్‌వ్యవస్థీకరణ ప్రణాళికలను అమలు చేసి వ్యయాలను నియంత్రించాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ రెండు విభాగాల్లో ఒకే స్టాఫ్‌ను ఉంచాలని బైజూస్ యోచిస్తున్నట్లు తెలిసింది. ఫలితంగా అదనంగా ఉన్నవారిని బయటకు పంపనున్నారు. అనుబంధ సంస్థ 'ఆకాశ్ సహా విదేశీ వ్యాపారాల్లో ఎలాంటి తొలగింపులు ఉండబోవని తెలుస్తోంది. బైజూస్‌లో 2021లో అత్యధికంగా 52వేల మంది ఉద్యోగులు పనిచేశారు. ఇప్పుడు ఆ సంఖ్య 35వేలకు చేరి ఉంటుందని అంచనా.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Superior Printers (P) Ltd. and published at plot No. 4 - 40/1, Alugunoor, Karimnagar-505527, Ph:2223355, 2277034, 35, FAX:2277036 ; Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No.APTEL/2001/7563.Postal Licence Regd. No. H/KAR/89/12-14


# అన్ని పండుగలను ఘనంగా జరుపుకోవాలి

## -గణేష్ నిమజ్జన వేడుకలో పాల్గొన్న మంత్రి పువ్వాడ



ఖమ్మం కార్పొరేషన్/ఖమ్మం ప్రభాతవార్త: ప్రజలు అన్ని పండుగలను ఘనంగా జరుపుకోవాలి అనేది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్ష అని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గణేష్ నిమజ్జనం వేడుకల్లో భాగంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ప్రతిష్ఠించిన గణేష్ విగ్రహాలను అధికారిక లాంఛనాలతో చేపట్టిన సార్వత్రిక నిమజ్జనంను త్రీ టౌన్‌లోని గాంధీ చౌక్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన వేదిక వద్ద మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలను, మతాలను గౌరవిస్తూ ఆయా పండుగలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్న విధంగా తెలంగాణ రాష్ట్రం గంగ జమున తేహజీబ్‌లా అన్ని మతాలు అన్నదమ్ముల వలే కలిసి ఉంటారని అన్నారు. ఖమ్మం ఎంతో ప్రశాంతకరమైన వాతావరణంకు మారుపేరని, ఇక్కడ ప్రజలంతా ఒక్కటే అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలను ప్రోత్సహించిన స్తంభాద్రి ఉత్సవ సమితి నిర్వాహకులను అభినందించారు. అనంతరం నిమజ్జన తీరును నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎక్కడ అపశృతులు లేకుండా జాగ్రత్తలు వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఇప్పటికే అన్ని నిమజ్జన కేంద్రాలలో ఏర్పాటు చేశామన్నారు. పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని, వారికి అభినందనలు తెలియజేశారు. కాల్వఒడ్డులో వివిధ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత త్రాగునీరు, మజ్జిగ పంపిణీ కేంద్రాలను ప్రారంభించి ఆయా ఏర్పాటు చేసిన వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ నామా నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, ఆర్‌జేసీ కృష్ణ, ప్రతినిధులు వినోద్ లహోటి, గెంట్యాల విద్యాసాగర్, కన్నం ప్రసన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కొండా లక్ష్మణ్ బాపూజీకి మంత్రి పువ్వాడ ఘన నివాళులు



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: మాజీ మంత్రి, స్వాతంత్ర్య సమర యోధుడు, దివంగత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఘన నివాళులు అర్పించారు. బుధవారం ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్‌పై గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎమ్మెల్యేలు బానోత్ హరిప్రియ నాయక్, రాములు నాయక్, మేయర్ నీరజ, పోలీసు కమిషనర్ విష్ణు వారియర్, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, బీసీ సంఘం నాయకులు, తదితరులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతోత్సవం కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి వారు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడైన బాపూజీ తన జీవితాంతం ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడారని గుర్తు చేశారు. బాపూజీ అందించిన నిస్వార్థ సేవలను మంత్రి పువ్వాడ స్మరించుకున్నారు. తెలం గాణ తొలి, మలిదశ ఉద్యమంలో పోరాడి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. వారి పోరాట స్ఫూర్తితోనే కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో పద్మశాలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి, బొమ్మ రాజేశ్వరరావు, పగడాల నాగరాజు, సంఘం నాయకులు చిలకమర్రి శ్రీనివాస్ బాబు, బెండెం జనార్దన్, బండారు శ్రీనివాస్, సత్య నారాయణ, పిల్లలమర్రి కొండలరావు, సంపత్, శివరామకృష్ణ పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ వస్తే దొంగలు పుట్టుకొస్తారు

## -ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెడతారు

## -మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం పట్టణంలో బుధవారం కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని 10వ డివిజన్ చైతన్య నగర్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. ఖమ్మం ప్రజలు చైతన్యవంతులు, అభివృద్ధి పట్ల ఎంతో అవగాహన కలిగిన వారని అన్నారు. ఖమ్మం నగరంలో చిన్న చిన్న సమస్యలను కూడా పెద్దగా ఆలోచన చేసి సమస్యలను సమూలంగా తొలగించి పరిష్కరించామని, కేవలం నగరం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం వల్లే ఒక్కో డివిజన్‌కు రూ.10కోట్ల నుండి రూ.13 కోట్లు అందించామని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొందరు దొంగలు వస్తారని, దండాలు పెడతారని, ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెడతారని, అలాంటి వారిని నమ్మితే మళ్ళీ 10 ఏళ్ళ వెనక్కు పోతామన్నారు. ఈ సమ్మేళనంలో తాతా మధు, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు హరిప్రియ నాయక్, రాములు నాయక్, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వరరావు, తాళ్లూరి దిలీప్, స్వర్ణ నాగేశ్వరరావు, వి.రాధకృష్ణ, తుపాకుల వెంకటేశ్వరరావు, ముద్వ శ్రీనివాస్, కొండబోయిన రామారావు, పావురాల రామకృష్ణ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కనువిందు చేసే ప్రకృతి అందాలు, దేవాలయాలు జిల్లాలో ఎన్నో ఉన్నాయి

## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు






భద్రాచలం ప్రభాతవార్త: పర్యాటకులను కనువిందు చేసే ప్రకృతి అందాలు, దేవాలయాలు మన జిల్లాలో ఎన్నో ఉన్నాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం భద్రాచలం దేవస్థానం వద్ద పర్యాటకశాఖ, డిఆర్డీఓ, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శ్రమదానం, పారిశుధ్య కార్యక్రమాలు, మానవహారం, దేవస్థానం నుండి జూనియర్ కళాశాల మైదానం వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విహారయాత్రలు మానసిక ప్రేరణను పెంచుతాయని చెప్పారు. విహారయాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజలకు, విద్యార్థులకు మానసిక ప్రేరణ పెంచడంతో పాటు చరిత్రపై అవగాహన కలుగుతుందని అన్నారు. జిల్లాలో అద్భుతమైన చారిత్రక సంపద ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ మన చరిత్ర, సంస్కృతిని తెలుసుకోవాలన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ప్రజలకు అవగాహన కొరకు ర్యాలీలు చేపట్టాలని సూచించినట్లు చెప్పారు. తీరిక సమయాల్లో కుటుంబ సమేతంగా పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తే మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతుందని అన్నారు. మన జిల్లాలో భద్రాచలం దేవస్థానం, పర్ణశాల, కిన్నెరసాని ప్రాజెక్టు, జింకల పార్కు, పెద్దమ్మతల్లి దేవాలయం, నవభారత్‌లో వెంకటేశ్వర స్వామి దేవాలయం, అన్నపురెడ్డిపల్లిలో బాలాజీ వెంకటేశ్వరస్వామి దేవాలయం, అక్కడే శివాలయం, అశ్వారావుపేటలో గుబ్బల మంగమ్మ గుడి వంటి ఎన్నో దర్శనీయ స్థలాలున్నట్లు చెప్పారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరము ఒక్కొక్క సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ సంవత్సరం టూరిజం అండ్ గ్రీన్ ఇన్వెస్ట్‌మెంట్ అనే అంశంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రమాకాంత్, సహకార అధికారి వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారి నాగలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వివిధ కళాశాలల విద్యార్థులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధునికి ఘన వీడ్కోలు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



నగరంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం శ్రీరాంనగర్‌లో శ్రీ మహా గణపతి గణేష్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అభయ ఆంజనేయ గుడిలో ఏర్పాటు చేసిన మహాగణపతికి 9 రోజులు నిత్యం ఉదయం, సాయంత్రం పండితులు మధు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానికి వచ్చే భక్తులు తీర్థప్రసాదాలు అందించేవారు. నిమజ్జనం రోజు ఉదయమే భక్తులంతా భారీ సంఖ్యలో పాల్గొని మహా గణపతి శోభయాత్రలో పాత్రులైయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు దాసరి వెంకన్న, కార్యదర్శి రావు, కమిటీ సభ్యులు మారగాని నాగేంద్రబాబు, గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి కోటయ్య, సారిక, నర్సయ్య, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# మున్సిపాలిటీకి రూ.20 కోట్ల నిధులు మంజూరు పట్ల హర్షం

**-ప్రతి ఇంటికి శుద్ధిచేసిన మంచినీళ్లు ప్రభుత్వ ధ్యేయం**

**-మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు**




*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27 :*

మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభత్వం రూ.20 కోట్లు నిధులు మంజూరు చేయడం పట్ల మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఇందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మణుగూరు మున్సిపాలిటీకి మంజూరు అయిన రూ.20 కోట్లను అసంపూర్తిగా ఉన్న డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు పనులకు ఉపయోగించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఇంటికి శుద్ధి చేసిన నీళ్లు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అన్నారు. మున్సిపాలిటీలోని ప్రతి సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు కృషి మరువలేనిది అన్నారు. గతంలో మున్సిపాలిటీలో సమస్యలు పట్టించుకోని కొందరూ ఇప్పుడు ప్రగల్భాలు మాట్లాడు తున్నారని అన్నారు. ప్రజలే వారికి తగిన విధంగా గుణపాఠం చెప్పాలన్నారు. ఇంత పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చిన ప్రభుత్వ విప్ రేగాకు నిధులు ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు పూర్తి మద్దతు ఇవ్వాలని వారు కోరారు. ఈ సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుర్రి నాగేశ్వరరావు, అడపా అప్పారావు, ఆర్.వెంకటరెడ్డి, బొలిశెట్టి నవీన్, వట్టం రాంబాబు, గుర్రం సృజన్, తుంగల చంద్రకళ, ఈరెల్లి అచ్చయ్య, బాబ్ జానీ పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహనా సదస్సు

*అశ్వాపురం, సెప్టెంబర్27, ప్రభాతవార్త.*



మండలపరిధిలోని మిట్టగూడెం పంచాయతీ సబ్‌సెంటర్ పరిధిలోని పిచుకలతండా గ్రామస్తులకు బుధవారం మండల వైద్యాధికారిణి డాక్టర్ సంకీర్తన క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ వ్యాధి మైకోబ్యాక్టీరియం ట్యుబర్‌కులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని, వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపిస్తుందని, క్రమేపీ మెదడు, మూత్రపిండాలు, వెన్నెముక భాగాలపై ప్రభావం వుంటుందని తెలిపారు. రెండువారాలకు మించి జ్వరం సోకినా, రాత్రివేళలో చెమటలు పట్టినా, ఆకలి లేకపోయినా, బరువు తగ్గినా వెంటనే మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పరీక్షలు నిర్వహించుకొని మందులు వాడాలని తెలిపారు. ఈ సందర్భంగా 27మంది శాంపిల్స్ సేకరించారు. ఈ కార ్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ ప్రభాకర్, సీహెచ్ఓ కాంతమ్మ, హెచ్‌వి రాజమ్మ, టిబి ఫీల్డ్ సూపర్‌వైజర్ రాజు, ల్యాబ్ సూపర్‌వైజర్ రాధ, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన బీఆర్ఎస్ బృందం

*అశ్వాపురం, సెప్టెంబర్27, ప్రభాతవార్త.*



ప్రభుత్వవిప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ప్రత్యేకనిధులతో మొండికుంటలో చేపడుతున్న అభివృద్ధి పనులను బుధవారం మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొండికుంటలో సుమారు కోటి రూపాయల వ్యయంతో డ్రైనేజీ పనులు, మొండికుంట నుండి తుమ్మలచెరువు మీదుగా గొందిగూడెం, అశ్వాపురం వరకు 6కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బిటి రోడ్డు నిర్మాణపనులకు, బీజీకొత్తూరు సమీపంలోని నవోదయ పాఠశాలకు వెళ్ళేందుకు 1.5కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డుకు ఎమ్మెల్యే ప్రత్యేక నిధులు కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్, పాటి మన్మధరెడ్డి, పంపన సత్యనారాయణ, రేసు భిక్షంరెడ్డి, నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం డైరెక్టర్ కాసరబాద సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం

*అశ్వాపురం, సెప్టెంబర్27, ప్రభాతవార్త.*



మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రజలకు, రోగులకు పౌష్టికాహారం వినియోగంపై మండల వైద్యాధికారిణి డాక్టర్ సంకీర్తన, డాక్టర్ అనీశా అవగాహన కల్పించారు. బిపి, షుగర్, సీజనల్ వ్యాధులపట్ల అవగాహన నివారణ చర్యలు సూచించారు. పరిసరాల శుభ్రత, వ్యక్తిగత శుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. సీహెచ్ఓ కాంతమ్మ, ఎంఎల్‌హెచ్‌పిలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## భవ్యశ్రీ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

*అశ్వాపురం, సెప్టెంబర్27, ప్రభాతవార్త.*




ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలో భవ్యశ్రీ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ బుధవారం దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఆర్ అండ్ బి ప్రధాన రహదారివరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దిశ కమిటి జిల్లా అధ్యక్షురాలు మద్దెల అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని కఠినమైన చట్టాలను రూపొందించినప్పటికీ మహిళలపై అఘాయిత్యాలు ఆగడంలేదని, భవ్యశ్రీ మృతి సమాజంలోని ప్రతిఒక్కరి హృదయాలను కలచివేసిందని, ఆమె మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దిశ కమిటి సభ్యులు పూజల లక్ష్మి, బి మాలతి, హెచ్ శారద, సీహెచ్ మంగ, కళాశాల అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

*పినపాక, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని ఎంపిడీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎంపిపి గుమ్మడి గాంధీ, ఎంపిడీఓ చంద్రశేఖర్‌లు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. తెలంగాణ సమాజానికి బాపూజీ అందించిన సేవలు మరువలేనివన్నారు. ఉద్యమకారుడిగా, ప్రజాస్వామిక వాదిగా, పీడిత, ప్రజల పక్షపాతిగా నిబద్ధత కలిగిన గొప్ప నాయకుడిగా కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వెంకటేశ్వరరావు, మండల ఎంపిటిసి సంఘం అధ్యక్షులు చింతపంటి సత్యం, సొసైటీ డైరెక్టర్ కటకం గణేష్, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## గణపతి బప్పా మోరియా

**-మణుగూరులో భారీ నిమజ్జన ఊరేగింపులు**

**-అత్యంత భక్తి శ్రద్ధలతో విఘ్నేశ్వరునికి విడ్కోలు**

**-అన్నదానాలు, ప్రత్యేక పూజలు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27 :*



మండలంలో వినాయక నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో బుధవారం గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో బొజ్జ గణపయ్యలకు వీడ్కోలు పలికారు. అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి గణేష్ ఉత్సవ కమిటీల నిర్వహకులు నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. ఆనందోత్సావాల నడుమ భారీ ఊరేగింపులతో గణనాధులను నిమజ్జనానికి తరలించారు. మణుగూరు మండలం, పట్టణంలోని ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు.



జై బోలో గణేష్ మహరాజ్‌కీ... జై గణేష్... గణపతి బప్పా మోరియా అంటూ వినాయకుడి విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. మండలంలోని గోదావరి నదిలో నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో బొజ్జ గణపయ్యలను కమిటీల నిర్వహకులు తరలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహకులు ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలతోపాటు నిమజ్జనంలో భాగంగా పలు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో ఊరేగింపులు నిర్వహించారు. యువకులు, మహిళలు, చిన్నారులు ఆనందోత్సాహంతో నిమజ్జన కార్యక్రమంలో కేరింతలు కొడుతూ రంగులు చల్లుకున్నారు. మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది నిమజ్జన ఊరేగింపు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు అరెస్టుకు ఏపీకి పరిమితమా ...?
## కేటీఆర్ వ్యాఖ్యలను తప్పుపట్టిన దేశం నేతలు



<u>సత్తుపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:</u>

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై ఆంధ్రా ముఖ్యమంత్రి జగన్ తప్పుడు కేసులు పెట్టి జైలులో పెట్టడాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఖండించకపోగా, ఈ వ్యవహారం ఆంధ్రాకు సంబంధించింది మనకు సంబంధం లేదు అనడాన్ని సత్తుపల్లి తెలుదేశం నేతలు బుధవారం తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొంతు శ్రీనివాసరావు నియోజకవర్గ ఇంచార్జి ఎన్. రామకోటేశ్వరరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కోట సత్యనారాయణ, వేంసూరు మండలపార్టీ అధ్యక్షులు తక్కెళ్లపాటి వెంకటేశ్వరరావు, తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి బొంతు భాస్కర్‌రావు, తెలుగు మహిళా నాయకురాలు డి. విజయలక్ష్మీ, ముప్పడి శ్యామ్ సుధాకర్ తదితరులు అక్రమ అరెస్టు ఖండిస్తూ రోడ్డు పైన భైఠాయించి నిరసన తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పరిపాలన అందించి హైదరాబాదులో ఐటి రంగాన్ని ఏర్పాటు చేసి వేలాది మంది నిరుద్యోగులైన యువకులకు ఉపాధి కల్పించి దేశ, విదేశాలలో చంద్రబాబును మెచ్చుకుంటున్నారని, ఆయన అరెస్టును మన తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాలలో ఖండిస్తున్నారని వారు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు చంద్రబాబు నాయుడు అరెస్టు విషయం సంబంధం లేదని, కేసీఆర్ అనడాన్ని దొరల అహంకారానికి పరాకాష్ట అని ఈయన కోటకు బీటలువారే సమయం ఆసన్నమైందని, దేశం నేతలు హెచ్చరించారు. రెండు తెలుగురాష్ట్రాలను సుధీర్ఘకాలం పరిపాలించిన చంద్రబాబు నాయుడు గతంలో ఇద్దరు ప్రధాన మంత్రులు, ఒక రాష్ట్రపతిని దేశానికి అందించిన నిజమైన విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడని వారు అన్నారు. ప్రజా స్వామ్య వ్యవస్థలో నిరసనలు తెలయజేయడం రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు ప్రతి పౌరుడికి వర్తిస్తుందని శాంతి యుతంగా తెలంగాణలో నిరసనలు వ్యక్తం చేస్తుంటే కేసీఆర్ పోలీసులు ఉసికొలిపి ఆటంకం కల్పిస్తున్నారని వారు అన్నారు. ఏపి రాజకీయాలు తెలంగాణతో సంబంధం లేదన్న కేసీఆర్ తెలంగాణ రాజకీయాలను మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక ఇతర రాష్ట్రాలతో సంబంధం ఎందుకు పెట్టుకుంటున్నాడని తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కేసీఆర్ విధానాలను దేశం నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో దేశం నాయకులు మోరంపూడి రవి, కంచర్ల వెంకటేశ్వరరావు, బండారు చిన్న బాబు, మన్నె నాని, ఎస్‌కె. కాదర్‌వలీ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి మండపాల్లో తుమ్మల పూజలు



<u>సత్తుపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:</u>

గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు బుధవారం హాజరై ప్రత్యేక పూజలు చేశారు. సత్తుపల్లి జేవీఆర్ పార్కు ఎదురుగా ఏర్పాటు చేసిన లక్ష్మీ ప్రసన్న గణపతి మండపంలో మరియు సత్తుపల్లి పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో బుధవారం ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రముఖులు సిరి జ్యుయలరీ శ్రీనివాసరావు, కొత్తూరు ప్రభాకర్‌రావు మరియు గుండు ఉమా మహేశ్వరరావు తదితర ప్రముఖులు తుమ్మల నాగేశ్వరరావుకు మర్యాధ పూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం కోదండ రామాయంలోని వినాయకుడి మండపం వద్ద మహా అన్నదాన ప్రసాదాన్ని ప్రారంభించారు. ఈ కార్యమ్రానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలతోపాటు కాంగ్రెస్ నాయకులు డా. మట్టా రాఘమయి దయానంద్, చల్లగుళ్ల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మి,ఫారెస్టు గ్రౌండ్‌లోనే నిర్వహించేలా చూడాలి : మడత



<u>ఇల్లందు,అర్బన్, సెప్టెంబం27,ప్రభాతవార్త:</u>

దసరా ఉత్సవాలను జమ్మి,ఫారెస్టు గ్రౌండ్‌లోనే నిర్వహించాలని ఇందు కోసం పట్టణ ప్రజల తరుపున బిఆర్ఎస్ తరుపున ప్రభుత్వాన్ని కోరుతు న్నట్లుమాజీ వైఎస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్ తెలిపారు.ఈ మేరకు వారి కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ,వందేళ్ళుగాకొనసాగుతున్న దసరా ఉత్సవాల నిర్వహణ గ్రౌండ్ కోర్టు నిర్మాణ కోసం కేటాయించిన పట్ల ప్రజలు ఇబ్బందులు,అసహనానికి గురైతున్నట్లు తెలిపారు.ప్రస్తుతం ఉన్న కోర్టు ప్రాంగణంలో విశాలమైన ఖాళీ స్థలం ఉందని అ స్థలంలో కొత్త కోర్టును నిర్మించుకోవచ్చాన్నారు.ప్రజల మనోభావాలకకు సంబందించినఈ దసరా ఉత్సవాలకు సంబంధించిన ఫారెస్టు,జమ్మి గ్రౌండ్స్‌ను ఉత్సవాలను నిర్వహించుకునేందుకు ప్రభుత్వ అధికారులు సహకరించాలని కోరారు. ఇందు కోసం శాంతియుతంగ ప్రజలతో కలిసి పోరాటం చేయనున్నట్లు తెలిపారు.గ్రౌండ్‌ను తిరిగి పట్టణ ప్రజల సౌకర్యర్థ ప్రభుత్వం తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్,మంత్రి,రాష్ట్ర ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు.

## ప్రభావిత,నిర్వాసితలు గుర్తించాలని జీఎంకు వినతి



<u>ఇల్లందు,అర్బన్,సెప్టెంబం27,ప్రభాతవార్త:</u>

జేకే5 ఓసీ విస్తరణకు సంబందించి నూతనంగ ఏర్పాటు చేస్తున్న పూలపల్లి ఓసికి సంబంధించి తిలక్‌నగర్ పంచాయతీని సైతం ఓసీ ప్రభావితనిర్వాసిత ప్రాంతంగ గుర్తించాలని స్థానిక ప్రజలు బుధవారం సింగరేణి అధికారులను కలిసి వినతి ప్రతాన్ని అందజేశారు ఓసీ ఏర్పాటు విషయంలో సింగరేణి అధికారులు పొంతనలేని సమాధనం చెబుతు ప్రజలను మోసం చేస్తున్నట్లు ఆరోపించారు.ముందుగా తిలక్‌నగర్ పంచాయతీ పరిధిలోకి ఓసి ప్రభావం ఉండదని తెలిపిన అదికారులు నేడు మాకు ఏలాంటి సమాచారం ఇవ్వకుండా పర్వేనిర్వహిస్తు రెడ్ మార్కు చేస్తున్నట్లు తెలిపారు.దీంతో తాము తీవ్ర భయందోళనకు గురైతున్నట్లు తెలిపారు. అధికారులు పునరాలోచించి మా ప్రాంతాన్ని సైతం నిర్వాసిత ప్రాంతగ గుర్తించి తమను సురక్షిత ప్రాంతానికి తరలించి అన్ని సదుపాయలు కలిపించాలన్నారులేనిపక్షం ప్రత్యేక్ష ఆందోళన కార్యాక్రమాల చేస్తామన్నారు. నిర్వాసితులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుపై నిరసన



<u>అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త</u>

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ మండల కేంద్రంలో బుధవారం టిడిపి, కాంగ్రెస్ శ్రేణులు నల్లబ్యాడ్జీలతోర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ప్రధాన సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి చంద్రబాబు ను విడుదల చేయాలంటూ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా టిడిపి ఖమ్మం పార్లమెంటు ఇన్‌చార్జ్ డా॥ రామనాథన్,నియోజకవర్గ ఇన్‌చార్జ్ కట్రంస్వామి దొర లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన సాగుతోందని,వచ్చే ఎన్నికలలలో ప్రజలే తగిన బుద్ది చెబుతారని, అవినీతి అంతానికి సమయం ఆసన్నమయిందన్నారు. చంద్రబాబు అరెస్టును ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాస ఆంధ్రులు, ఇతర రాష్ట్రాల ప్రజలు ఖండిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు పానుగంటి రామారావు, ప్రధాన కార్యదర్శి బన్నె శ్రీను, కాంగ్రెస్ నాయకులు దారబోయిన రమేష్,చల్లా పుల్లయ్య, రామచంద్రరావు, టిడిపి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




## దసరా ఉత్సవాలు ఫారెస్టు గ్రౌండ్‌లో నిర్వహిస్తాం : చైర్మన్ డీవి



<u>ఇల్లందు,అర్బన్ సెప్టెంబర్26,ప్రభాతవార్త:</u>

ఈ ఏడాది దసరా ఉత్సవాలను ఫారెస్టు గ్రౌండ్ నందు నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావుతెలిపారు.బుధవారం వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ,గడిచిన 100 ఏళ్ళుగా దసరా ఉత్సవాలను ఫారెస్టు గ్రౌండ్,మిషన్ గ్రౌండ్ నందు నిర్వహించటం అనవాయితా వస్తుందన్నారు.ఇలాంటి స్థలాన్ని రెండెళ్ళ క్రితం నూతన కోర్టునిర్మాణ నిమిత్తం జూడిష్యల్ విభాగానికి అప్పగించటం జరిగిందన్నరు. నూతన కోర్టు నిర్మాణానికి ప్రస్తుతం ఉన్న కోర్టు ప్రాంగణంతో పాటు మరికొంత స్థలం ఉందన్నారు.ఈ విషయమై పట్టణ,మండల ప్రజల అవసర నిమిత్తం ఈ స్థలాన్ని తిరిగి మున్సిపల్‌శాఖకు అప్పగించాలని కోరుతుతహల్దార్,ఎమ్మెల్యే,ఎంపీ,జిల్లా కలెక్టర్,మంత్రి కేటీఆర్ కలిసి వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు.ఇదిఇలా ఉండగ నేడు జరిగే వినాయకఉత్సవాల నిమర్జన కార్యాక్రమూన్ని విజయవంతం చేసేందుకు పాలక వర్గం అధ్వర్యంలో జగదాంబ సెంటర్‌లో స్వాగత ఏర్పాట్లు చేస్తున్నట్లుతెలిపారు.ఇల్లందుల పాడు చెరువులో నిమర్జనాన్ని నిషేదించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు పద్మావతి,ఆజామ్,కుమ్మరి రవీందర్,నవీన్,రవి,నాయకులు వాసు,ఈశ్వర్‌లు పాల్గొన్నారు,

## గణేషుడికి సింగరేణి జీఎం ప్రత్యేక పూజలు



<u>ఇల్లందు,అర్బన్,సెప్టెంబం27,ప్రభాతవార్త:</u>

సింగరేణి అధ్వర్యంలో వైసీసీఓఏ కొలుదీరిన గణేషుడి వద్ద బుధవారం నిర్వహించచిన చేసిన హోం కార్యమ్రంలో ఇల్లందు ఏరియా సింగరేణి జీఎం జాన్ ఆనంద్, సతీమణి,మిన్ని ఆనంద్‌లు పాల్గొన్నారు.అనంతరం ఏర్పాటు చేసి సహపంక్తి భోజనాలను వారు ప్రారంభించారు.కార్యక్రమం అనంతరం నిమర్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణేషుడిని భద్రాచలంలో నిమర్జనం చేశార.ఈ సందర్భంగ కార్మికులు,అదికారులు వారి కుటుంబ ఆయు ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ గణేషుడిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు వారి కుటుంబ సమేతంగ పాల్గొన్నారు.

## భిక్షాటన చేస్తూ నిరసన తెలిపిన ఆశాలు

<u>అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త</u>

తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలంటూ రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు ఆశాలు చేస్తున్న సమ్మెబుధవారానికి మూడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు విన్నూత్నంగా భిక్షాటన చేస్తూ తమ ఆవేదనప్రభుత్వానికి చేరాలని, తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. వారికి సంఘీభావంగా టిడిపి ఖమ్మం పార్లమెంటు ఇన్‌చార్జ్ డా॥ రామనాథన్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కట్రంస్వామి దొర లు మద్దతు తెలిపారు. గత 18 సంవత్సరాలనుండి ఆశాలతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే ఆశాలకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ప్రమాద భీమా కల్పించటం న్యాయమైనదే అన్నారు.




# దివ్యాంగులకు ఓటరు నమోదుపై అవగాహన

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక రైతువేదిక వద్ద జరిగిన కార్యక్రమంలో దివ్యాంగులకు ఓటరు నమోదుపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా అదనపు కలెక్టర్, నియోజకవర్గ రిజిస్ట్రేషన్ ఎన్నికల అధికారి పర్సా రాంబాబు హాజర మాట్లాడుతూ సాధారణ ఓటర్లుగా నమోదు అయిన దివ్యాంగులు ఎవరైనా ఉంటే వారు దివ్యాంగ ఓటర్లుగా నమోదు కావాలని అన్నారు. కొత్తగా నమోదు చేసుకోవాలంటే ఫామ్-6, సవరణలు కొరకు ఫామ్-8దరఖాస్తులను నింపి ఇవ్వాలన్నారు.





అనంతరం ఇవిఎం పరికరాలలో ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. ముందుగా మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో కొండరెడ్లకు ఓటు హక్కు వినియోగంపై, ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పలు అంశాలపై గ్రామస్థులకు వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులకు వీల్‌చైర్లు, ర్యాంప్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి త్రినాద్, దివ్యాంగుల జిల్లా నోడల్ అధికారిని లెనిన, తహశీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపిడిఓ శ్రీనివాస్, సిడిపిఓ రోజా రాణి, సూపర్‌వైజర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 17వ రోజుకు చేరిన అంగన్‌వాడీల నిరవధిక సమ్మె





## సంఘీభావం తెలిపిన సున్నం నాగమణి

**దమ్మపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు తలపెట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరం వద్ద అంగన్‌వాడీ టీచర్లు వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించి తమ నిరసనను తెలియజేశారు. కాగా టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి ఇతర నాయకులు మద్దిశెట్టి సత్యప్రసాద్, తుమ్మా రాంబాబు, శ్రీనివాసరావు, జ్యోతి తదితరులతో కలిసి సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారికి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు తుమ్మల అనుచరుల షాక్ ... !

## దమ్మపేటలో వేడెక్కిన రాజకీయాలు

**దమ్మపేట ఏజెన్సీ, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని దమ్మపేట మండలంలో బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ తగిలిందనే చెప్పవచ్చు. మాజీ మంత్రి, అభివృద్ధి ప్రధాత తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆయన అనుచరులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. గండుగులపల్లిలోని తుమ్మల నివాసంలో తెలంగాణ ఆయిల్‌ఫామ్ రాష్ట్ర అధ్యక్షులు ఆళ్లపాటి రామచంద్రప్రసాద్ నేతృత్వంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండలంలోని పలువురు నాయకులు ఎస్ఎంసీ ఉపాధ్యక్షులు కొయ్యల అచ్యుతరావు, బీసీ బలహీన వర్గానికి చెందిన మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్ కె. సత్యనారాయణ, దొడ్డా సత్యం, మన్నెం అప్పారావు, పోతినేని వెంకట్రావు, దొడ్డా ప్రసాద్, తుమ్మల శేషుబాబు, కాసగాని ప్రసాద్, ఎర్రా వసంతం, పువ్వల మంగపల్లి, దొడ్డా భాస్కర్‌రావు, మాధవరావు, మొరంపూడి గోపాలరావు, పర్వతనేని అమరనాథ్, కాటూరి కృష్ణలు మాట్లాడుతూ నాలుగు సార్లు మంత్రిగా పనిచేసిన అనుభవం తుమ్మలకు ఉందని, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ తుమ్మల అని, ఆయతోనే అభివృద్ధి సాధ్యమని, ఆయన వెంటే కాంగ్రెస్ పార్టీలో నడుస్తామని, మండలంలోని తుమ్మల అనుచరులు సుమారు 300 మంది మూకుమ్మడిగా బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తామని తెలిపారు. తమ రాజకీయ జీవితం తుమ్మలతోనే ప్రారంభమైందని ఆయన ద్వారా ఎన్నో పదవులు అలంకరించామన్నారు. నేడు తుమ్మల వెంటే నడవాలని నిశ్చయించుకొని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. వీరి రాజీనామాలతో



మండలంలో బీఆర్ఎస్‌కు పెద్ద షాకే తగిలిందని చెప్పొచ్చు. రాజీనామాలు చేసిన నాయకులందరూ మండలంలో పెద్ద పట్టున్న నాయకులు కావడం విశేషం. ఈనెల 25వ తేదీన వాట్సాప్ గ్రూపులలో పెట్టినటువంటి ఒక పోస్టు వల్ల చాలా మంది కార్యకర్తలు, నాయకులు మనస్థాపానికి గురైనట్టు కొందరు మీడియా ముందు తెలిపారు. ఈ పోస్టు మండల నాయకుల్లో అలజడి రేపడంతో అప్పటికప్పుడు రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు పలువురు నాయకులు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధయ్య, ఉపేందర్, తుమ్మల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడికి ఎమ్మెల్యేపూజలు

**దమ్మపేట ఏజెన్సీ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా బల్కారం రోడ్డులోని గుడిమెట్ల ముక్తేశ్వరరావు కాంప్లెక్స్ వద్ద అన్నదాన క కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని గణనాధుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులు నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా విశేషమని భవిష్యత్‌లో కూడా ఆదర్శవంతంగా ఉండే ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ ఎమ్మెల్యే మెచ్చాను శాలువాతో సత్కరించింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు గుడిమెట్ల ముక్తేశ్వరరావు, భీమనేని శ్రీనివాసరావు,



విజయ్, రమేష్, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు యార్లగడ్డ బాబు, జెడ్పిటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ ధార యుగేందర్, అబ్దుల్ జిన్నా, పగడాల రాంబాబు, చిన్నశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా 6.21లక్షల చేప పిల్లల పంపిణీ



**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** సమీకృత మత్స్యకార సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని మత్స్యకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 6.21లక్షల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొని చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ముందుకు సాగు తున్నారని అన్నారు. ఈ క్రమంలో ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పథకాలతో లబ్ది పొంది ఆర్థికంగా పురోగాభివృద్ధి సాధిస్తున్నారని అన్నారు. ఈ రోజు పంపిణీ చేసిన వాటిలో మండలంలోని 50 చెరువులకు గాను బొచ్చె రకం 217350, రోహు రకం 2317350, బంగారు తీగ 186300లు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి బి వీరన్న, ఎంపిడిఓ శ్రీనివాసరావు, మత్స్యశాఖ సిబ్బంది మంగరాజు, భార్గవ్, రాంబాబు, బిఆర్ఎస్ నాయకులు సంపూర్ణ, ప్రకాషరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** పట్టణంలో బస్టాండ్ సెంటర్‌లో శ్రీ లక్ష్మీగణపతి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. లక్ష్మీగణపతి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ఆయన స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, యుఎస్ ప్రకాషరావు, మోహన్‌రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుక

**అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:**



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్‌బాపూజీ కొమరంభీమ్ జిల్లా, వాంకిడి గ్రామంలో జన్మించారని అన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ ఆయన చురుగ్గా పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, యుఎస్ ప్రకాషరావు, మండపాటి మోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జయాపజయాలను విశ్లేషించి ముందుకు సాగాలి

**కారేపల్లి, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త) :** క్రీడలలో జయాపజయాలు సర్వ సాధారణమైనవని క్రీడాకారులు విశ్లేషించి ఎందుకు సాగాలని కారేపల్లి రూరల్ సీఐ తిరుపతిరెడ్డి, కారేపల్లి ఎస్సై పి రామారావు బుధవారం పేర్కొన్నారు. తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల వైరా బాలికలు 1





నందు 3రోజులుగా నిర్వహిస్తున్న 2వ జిల్లా స్థాయి ఆటల పోటీలలో భాగంగా 3వ రోజు ముగింపు కార్యక్రమాలు ప్రిన్సిపాల్ ఎం శైలజ అధ్యక్షతన నిర్వహించారు. అండర్ 14, అండర్ 17 విభాగాలలో 400+400మీటర్ల రిలే, చదరంగం, డిస్కోత్, లాంగ్ జంప్, హైజంప్, బాల్ బ్యాడ్మింటన్, అండర్ 17 హ్యాండ్ బాల్ అండర్ 17 100మీటర్ల రన్నింగ్ నిర్వహించి ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గెలుపు ఓటములు ఆటలలో సహజమని అర్థం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు సీతారాములు, జమీల్‌పాషా, వైరా గర్ల్స్ స్కూల్, కాలేజీ ప్రిన్సిపల్ శైలజ, ఖమ్మం గర్ల్స్, కాలేజీ ప్రిన్సిపల్ స్వాతి, అభిదాసల్మా ఖమ్మం గర్ల్స్ 2,



కాలేజ్ ప్రిన్సిపాల్స్ గీత, హిమబిందు, కొత్తగూడెం స్కూల్, కాలేజ్ ప్రిన్సిపల్స్ నమిబి బి పాషా తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి గుడిలో ప్రత్యేక పూజలు

**కారేపల్లి, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త) :** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సింగరేణి మండలంలో అనేక గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రమైన కారేపల్లిలో గల పెద్దమతల్లి దేవాలయం ప్రాంగణంలో మండెపూడి శ్రీనివాసరావు పర్యవేక్షణలో కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అత్యంత భక్తిశ్రద్ధలతో పూజారి శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి పురస్కరించుకొని బుధవారం చివరి రోజు కారేపల్లి పెద్దమ్మతల్లి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





పెద్దమ్మతల్లి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నవరాత్రులు 9రోజుల పాటు పూజలు అందుకున్న లడ్డు వేలంపాటలో కారేపల్లి గ్రామానికి చెందిన చింత బాలకృష్ణ, రాజేశ్వరి దంపతులు రూ. 10,632లకు, అలాగే స్వామి వారి పంచె, టవల్ బదావత్ హతిరాం, సోనా దంపతులు రూ. 1,041లకు వేలం పాటలో దక్కించుకున్నారు. అదే విధంగా మాదారం రామాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజున ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. మండలంలోని పలు ప్రాంతాల్లో గణేష్ మండపాల వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు నిమజ్జన కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. కారేపల్లి రూరల్ సీఐ తిరుపతిరెడ్డి, కారేపల్లి ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాటు చేపట్టారు.

# ఎరువులు ఎమ్మార్పీ ధరకే విక్రయించాలి...

**కారేపల్లి, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త) :** ఎరువులు ఎమ్మార్పీ ధరకే రైతులకు విక్రయించాలని ఏలాంటి అనుమతి లేని బయో ఉత్పత్తులను అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వైరా డివిజన్ సహాయ సంచాలకులు వి బాబురావు, మండల వ్యవసాయాధికారి ఉమామహేశ్వర్‌రెడ్డిలు బుధవారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి మండలంలోని ఎరువులు, పురుగుమందు డీలర్ల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.... షాపు ఎరువులు అయినటువంటి యూరియా ఎమ్మార్పీ ధరకే అమ్మకాలు జరపాలని సూచించారు. లేనిచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదే విధంగా అనుమతి లేనటువంటి బయో ఉత్పత్తులను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని రైతులకు నాణ్యమైన ఉత్పత్తి అందించాలని తెలిపారు. రుణమాఫీ పొందినటువంటి రైతులు వ్యవసాయ రుణాలను రెన్యువల్ చేయించుకోవాలని, సింగరేణి మండలంలో 2914 ఈ రైతులకు రూ. 18కోట్లకు పైగా రుణమాఫీకి అందించడం జరిగిందన్నారు. అదే





విధంగా 6150మంది రైతులకు సుమారు రూ. 19కోట్లు రుణమాఫీ జరగాల్సి ఉందని, త్వరలో వారికి కూడా అందజేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ రుణమాఫీ పొందినటువంటి రైతులు సంబంధిత బ్యాంకును సంప్రదించి వారి యొక్క రుణాలను రెన్యువల్ చేయించుకోవాలన్నారు. అదే విధంగా రైతుల యొక్క రుణాల రెన్యువల్ ప్రక్రియను ఎస్‌బిఐ మాదారం ఎస్‌బిఐ కారేపల్లి నందు పరిశీలించడం జరుగుతుందన్నారు. దీని గురించి మాట్లాడుతూ.... వ్యవసాయ సంచాల సహాయ వ్యవసాయ సంచాలకులు బ్యాంకులు, వ్యవసాయ శాఖ కలిసి రైతులు అవగాహన కల్పించి రైతుల యొక్క వ్యవసాయ రుణాలను రెన్యువల్ చేయించుకోవాల్సి ఉంటుందన్నారు. సింగరేణి మండలంలో 2914 ఈ రైతులకు రూ. 18కోట్లకు పైగా రుణమాఫీకి అందించడం జరిగిందన్నారు. అదే విధంగా 6150మంది రైతులకు సుమారు రూ. 19కోట్లు రుణమాఫీ జరగాల్సి ఉందని, త్వరలో వారికి కూడా అందజేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ రుణమాఫీ పొందినటువంటి రైతులు సంబంధిత బ్యాంకును సంప్రదించి వారి యొక్క రుణాలను రెన్యువల్ ప్రక్రియను ఎస్‌బిఐ మాదారం, ఎస్‌బిఐ కారేపల్లి నందు పరిశీలించడం జరుగుతుందన్నారు. దీని గురించి మాట్లాడుతూ... వ్యవసాయ సంచాల సహాయ వ్యవసాయ సంచాలకులు బ్యాంకులు, వ్యవసాయ శాఖ కలిసి రైతులు అవగాహన కల్పించి రైతుల యొక్క వ్యవసాయ రుణాలను రెన్యువల్ చేస్తూ వారికి పంటల సాగుకి డబ్బులు అందించవల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు దివ్య షాహిన్, నరేష్, ప్రకాశం, ప్రమీల పాల్గొన్నారు.

## గురుకులంలో విద్యార్థులను కరిసిన ఎలుకలు

**వైరా, సెప్టెంబర్27,(ప్రభాతవార్త):** వైరాలోని గురుకుల విద్యాలయాల సంస్థ పాఠశాలలో విద్యార్థులను ఎలుకలు కొరికి సంఘటన ఆలస్యంలో వెలుగు లోకి వచ్చింది. ఈ నెల23న డార్మెంటరీలో విద్యార్థులు నిద్రిస్తున్న సమయంలో 10,9 తరగతి విద్యార్థులను ఎలుకలు కరవడంతో ప్రిన్సిపాల్ రమ ప్రాథమిక వైద్యశాలలో వైద్యసేవలు అందించిన తగు నివారణ చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న డీఈవో సోమశేఖరశర్మ పాఠశాలను తనిఖీ చేసి సంబంధిత అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.




## వెట్టి నుంచి ఆశాలకు విముక్తి జరగాలి...



**కారేపల్లి, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నా ఆశాల వర్కర్లు వెట్టి నుంచి విముక్తి లభించలేదని సీపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం బుధవారం పేర్కొన్నారు. కారేపల్లిలో ఆశాల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ.... ఆశా కార్యకర్తలకు ప్రోత్సహకాలు పేరుతో గౌరవవేతనం ఇస్తున్న ప్రభుత్వం ప్రోత్సహాకాలు లేని పనులు అప్పగిస్తూ వెట్టి చాకిరిచేయిస్తుందని విమర్శించారు. 32రకాల రికార్డులను వారితో చేయిస్తుందని, గ్రామాలలోనే కాకుండా ఆస్పత్రులు, పీహెచ్‌సీలలో ఆశాలతో చాకిరి చేయించుకుంటుందన్నారు. కనీస వేతనం, ఉద్యోగ భద్రత అనేది ఆశాల హక్కు అని అన్నారు. ఆశా కార్యకర్తల న్యాయమైన కోరికల ను ఉద్యమం, ఉదృతం చేయకముందే ప్రభుత్వం వెంటనే తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ కె నరేంద్ర, వజ్జా రామారావు, హెల్త్ వర్కర్స్, యూనియన్ నాయకురాళ్ళు వాంకుడోత్ కమల, జంగ కళ్యాణి, కుమారి, అచ్చమ్మ, ఆదెర్ల దేవకరణ, ఈసాల ఈశ్వరి, కృష్ణమ్మ, దేవి, పద్మ, అంజమ్మ పాల్గొన్నారు.

## నియంతృత్వ ఆలోచన కెటిఆర్ విరమించుకోవాలి

**వైరా, సెప్టెంబర్27,(ప్రభాతవార్త):** చంద్రబాబు అరెస్ట్ విషయంలో ఆంధ్రప్రదేశ్‌లోనే నిరసనలు చేయాలి తప్ప తెలంగాణ రాష్ట్రంలో నిరసనలకు అవకాశం లేదనే రాష్ట్ర మంత్రి కెటిఆర్ అభిప్రాయం వెంటనే వెనక్కు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. కెటిఆర్ ఇదే అభిప్రాయం కలిగి ఉంటే అది నియంతృత్వ ధోరణికి నిదర్శనం అన్నారు. చంద్రబాబు అరెస్ట్‌పై కెటిఆర్ అభిప్రాయం వ్యక్తం చేయకఉండా ఐటి ఉద్యోగాలు నిరసనలు వ్యక్తం చేయకూడదని, అంటూనే మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో నిరసన కార్యక్రమాలు చేయవచ్చు కాని తెలంగాణలో నిరసనలకు అనుమతులు లేవని బహిరంగంగా ప్రకటించడం ప్రజాస్వామిక హక్కులను హరించడంలో భాగం అవుతుందని అన్నారు. దేశంలో, ప్రపంచంలో ఎక్కడా అన్యాయం జరిగిందని ప్రజలు భావించిన తమ గొంతు వినిపించే అవకాశం ఉంటుందని కెటిఆర్ గ్రహించాలని అన్నారు. బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులుగా, రాష్ట్రమంత్రిగా చాలా స్పష్టతతో కూడిన ఉపన్యాసాలు చేసే కెటిఆర్, తడబాటు, అస్పష్టతతో ఐటి ఉద్యోగాలు నిరసనలు చేయకూడదని ఒకసారి, తెలంగాణలో నిరసనలకు అనుమతి లేదని ప్రకటన 20 రోజుల తర్వాత అదృశ్య శక్తులు ఒత్తిడి మేరకు చేసినట్లు ఉందని అన్నారు. కెటిఆర్ ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**కొణిజర్ల, సెప్టెంబర్27,(ప్రభాతవార్త):**



సింగరాయపాలెం గ్రామంలో సిపిఎం పార్టీకి చెందిన మాజీ ఉప సర్పంచ్ కంకణాల బాబు, మరికొందరు కొణిజర్ల మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు ఆధ్వరనయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు వారిని పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి మాట్లాడుతూ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఆశీర్వదించి తమ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు మాట్టా శ్రీను, పార్టీ ప్రధాన కార్యదర్శి అలవాల తిరుమలరావు, మాజీ ఎంపిటిసి తేళ్ళపుట్ట నాగేశ్వరరావు, వరసగాని బాబురావు, ఎనిగల్ల ఎల్లయ్య, సురభి రామకృష్ణ, మరీదు శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# మండలంలో పలు అభివృద్ధి పనులకు సండ్ర శంకుస్థాపన






పెనుబల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య బుధవారం పెనుబల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. మండల పరిధిలోని లంకపల్లి, ఏరుగట్ల, కొత్త లంకపల్లి, భవన్నపాలెం, పెరికకుంట, ఉప్పలచెలక, లింగగూడెం, పెనుబల్లి గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్ళు, సీసీ రోడ్లకు సండ్ర రూ. 10.75 కోట్ల నిధులతో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో పేదరికం పెరిగిందంటే కాంగ్రెస్ పార్టీ వల్లేనని ఆరోపించారు. 50, 60 ఏళ్ళు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణలో జరిగే పథకాలను ప్రవేశపెట్టని కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తే ఆరు పథకాలను అమలుచేస్తామని హామీలిస్తుందని ఆయన ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన కాదని ఆయన విమర్శించారు. తెలంగాణలో ఏ గ్రామం చూసినా అభివృద్ధి పథకంలో ముందుకు దూసుకుపోతుందన్నారు. కళ్యాణలక్ష్మి, రైతుబంధు, రైతుభీమా, ఆసరా పెన్షన్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇలా.. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో కేసీఆర్ ప్రభుత్వం ఉందన్నారు. రాబోయే కాలంలో బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఆయన కోరారు.

***నీలాద్రి ఆలయ మండప నిర్మాణ పనులకు శంకుస్థాపన.....***

సత్తుపల్లి శాసనసభ్యునిగా దైవత్వాన్ని పెంపొందించే విధంగా నియోజకవర్గంలో ఆలయాల పునరుద్దరణ, భజన మందిరాలు, ఆలయాలకు ధూప, దీప నైవేద్య సహాయక కార్యక్రమాలు చేపట్టామని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. మండల పరిధిలోని నీలాద్రి గ్రామంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం నీలాద్రీశ్వర ఆలయం ప్రాంగణంలో రూ. 50 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న ఉత్తర ద్వార ప్రాకార మండప నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ముందుగా ఎమ్మెల్యేకు మేళతాళాలు, పూర్ణకుంభంతో ఆలయ అధికారులు, మండల నాయకులు సండ్రకు ఘన స్వాగతం పలికి, నీలాద్రీశ్వరస్వామికి అభిషేకం నిర్వహించి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ నీలాద్రీశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి ఎంతగానో కృషిచేశామని, రిజర్వ్ ఫారెస్టు నుండి ఆలయ అభివృద్ధికి వినియోగించే విధంగా ప్రభుత్వ ఉత్తర్వులు తెచ్చామని, దాత రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సహకారంతో ఆలయ ఈశాన్య దిశలో ఉన్న కొండరాళ్ళను తొలగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్కినేని అలేఖ్య, జట్పిటిసి లక్ష్మణరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, నాయకులు కోటగిరి సుధాకర్‌బాబు, నీలాద్రి ఆలయ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కారాయిగూడెం సొసైటి చైర్మన్ చింతనిప్పు సత్యనారాయణ, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కనగాల సురేష్‌బాబు, స్థానిక నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల పరిషత్, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్న రైతులు



కల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మండలంలో రైతులు ఋణమాఫీ నగదు బ్యాంకుల్లో జమ కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని అన్ని బ్యాంకుల్లో, సొసైటీలతో పాటు ఎన్‌జివిబి బ్యాంక్ పరిధిలో మొత్తం రైతులు 13443 మంది రైతులు ఉన్నారు. వీరిలో 3817 మందికి వారి వారి బ్యాంకుల ద్వారా ఋణమాఫీ నగదు చేరింది. ఇంకా ఋణమాఫీ అందని రైతులు 9626 మంది ఉన్నారు. అలాగే తల్లాడ మండలంలో 8048, పెనుబల్లి మండలంలో 7800, వేంసూరు మండలంలో 5090, సత్తుపల్లి మండలంలో 15,900 మంది రైతులు మొత్తం కలిపి సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 46,456 మందికి ఋణమాఫీ నగదు అందక నగదు కోసం ఎదురుచూస్తున్నారు. ఇంకా ఋణమాఫీ అందని రైతులు ఋణమాఫీ నగదు తమ తమ ఖాతాలో జమ చేసేలా జిల్లా కలెక్టర్, సత్తుపల్లి ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. త్వరలో ఎలక్షన్ నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో త్వరగా ఋణమాఫి జమ అయ్యేలా కృషిచేయాలని రైతులు కోరుతున్నారు.

## వ్యవసాయ శాఖలో సంక్షేమ పథకాలపై సమీక్ష

కల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

కల్లూరులోని రైతు వేదికలో వ్యవసాయ శాఖలో రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలపై వ్యవసాయ సహాయ సంచాలకులు నరసింహారావు బుధవారం వ్యవసాయ విస్తరణ అధికారులతో కల్లూరు రైతు వేదికలో సమీక్ష సమావేశం నిర్వహించారు. 2018 నుంచి అమలవుతున్న రైతుబంధు, రైతు భీమా, పీఎం కిసాన్, ఈకెవైసి, పంట ఋణాలు, ఋణమాఫీ, పంట నమోదు, తదితర అంశాలపై సమీక్ష జరిగింది. అధికారులు రూప, ప్రసాద్, పెనుబల్లి, కల్లూరు మండలాలకు చెందిన ఏఈఓలు పాల్గొన్నారు.



## సీసీ కెమెరాల పర్యవేక్షణలో కల్లూరు బస్టాండ్




కల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

కల్లూరు నూతన బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన మూడు సీసీ కెమెరాలను ఎస్సై రఘుతో కలిసి బుధవారం ఆర్టిసి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి ప్రారంభించారు. డీఎం మాట్లాడుతూ ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు అందించాలనే సంకల్పంతో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాతలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు. దాతలను ఘనంగా శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆర్టిసి సెక్యూరిటి హెడ్ కానిస్టేబుల్ రవి, సిబ్బంది కిన్నెర ఆనందరావు, కంచి శాంసన్, ట్రాఫిక్ గైడ్ వెంకటేశ్వరరావు, బాలాజి, వార్డు సభ్యులు దార్ల నరసింహారావు, సొంటి నరసింహారావు, హరి తదితరులు పాల్గొన్నారు.

## బెటాలియన్‌లో లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



సత్తుపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బి. గంగారం 15వ బెటాలియన్‌లో కొండా లక్ష్మణ్ బాపూజి 107వ జయంతి వేడుకలను సహాయ ధళాధిపతి ఎం. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ కోసం మూడు దశల ఉధ్యమాలలో ప్రముఖ పాత్ర పోషించి దేశ సేవకు అంకితమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజి అని శ్రీనివాసరావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, ఆర్ఎస్ఐల, ఏర్ ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదానం చేసిన కొండూరు



సత్తుపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:

పట్టణంలోని గుడిపాడు రోడ్డులోని గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో బుధవారం కాంగ్రెస్ నేత కొండూరు సుధాకర్ ప్రత్యేక పూజలు చేసి, స్వామివారి సన్నిధిలో మహా అన్న ప్రసాద కార్యమ్రాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో ప్రసాదాలను స్వీకరించారు. గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, నాయకులు ఉడతనేని అప్పారావు, మలిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, మానస నాని, పూసి గోవర్ధన్, మారుతి బాబురావు, వీరస్వామి, రాజారావు, రవి, మోహన్‌రావు పాల్గొన్నారు.

## ఋణమాఫీను వెంటనే అమలుచేయాలి



తల్లాడ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రకటించిన ఋణమాఫీను వెంటనే అమలుచేయాలని తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటి ఆధ్వర్యంలో మండల పరిధిలోని కుర్నవల్లి ఐఓబి బ్యాంక్ ముందు బుధవారం ధర్నా నిర్వహించి, వినతిపత్రం సమర్పించారు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల రైతు ఋణమాఫీని చేస్తామని చెప్పి ఐదు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ చేయలేదన్నారు. వెంటనే ఋణమాఫీలు చేయాలని లేకపోతే రైతుల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు తాతా భాస్కరరావు, శీలం సత్యనారాయణరెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, వెంకట కోటారెడ్డి, అయిలూరి కృష్ణారెడ్డి, గంటల వెంకటాచారి, ఎర్రమల సత్యనారాయణరెడ్డి, రావూరి రవి, కొమ్మినేని ఆదినారాయణ, అయిలూరి కోటారెడ్డి, అయిలూరి సత్యనారాయణరెడ్డి, అయిలూరి చలపతిరెడ్డి, ఆదూరి జీవరత్నం, కొమ్మినేనికృష్ణయ్య, దూళ్ళ జనార్ధన్, కట్టా దర్గయ్య పాల్గొన్నారు.


## నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

తల్లాడ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



స్థానిక లూర్దుమాత హైస్కూల్, నారాయణపురం రోడ్డు వద్ద గురువారం ఉదయం గం. 10.30లకు శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ కె. రవికుమార్ తెలిపారు. అందరు సకాలంలో హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పంట్ల తోటల పెంపకంపై సమీక్ష





కల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మండలంలో పంట్ల తోటల పెంపకాలపై బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ రవికుమార్ సమీక్ష నిర్వహించారు. పలు గ్రామాల్లో జామ, నిమ్మ, దానిమ్మ, మామిడి, కొబ్బరి తదితర పండ్ల తోటలు 200 ఎకరాలలో పెంపకాలపై సమీక్ష జరిగింది. నీటి వసతి, డ్రిప్ ఇరిగేషన్, బోరు తదితర అవకాశాలున్నచో పండ్ల తోటలు పెంపకాలపై ఉపాధి హామి ద్వారా మంజూరు చేస్తామని ఇప్పటికే మండలంలో 50 ఎకరాల్లో పెంపకాలకు సిద్దమైనట్లు అదే విధంగా గ్రామాల్లో ఇంటి పన్నుల వసూళ్ళు, ప్రతి గ్రామంలో 50 మంది కూలీలు ఉపాధి హామిలో పనిచేసేందుక సిద్దం చేసినట్లు ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జనోత్సవ వేడుకలు





నేలకొండపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

వినాయక చవితి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ముగింపు రోజైన బుధవారం నేలకొండపల్లి నందు వివిధ కూడళ్ళ, వీధులలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను పలు వాహనాల పై అందంగా అలంకరించి ఆయా వినాయక విగ్రహ ఉత్సవ కమిటీలు, భక్తులు గ్రామ వీధులలో ఊరేగింపుగా శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. డిజే సౌండ్ సిస్టమ్‌తో, మేళ్ళతాళాలు, డప్పు వాయిద్యాలు, కోలాట బృందాలతో, బాణా సంచా పేలుళ్ళ మధ్య భక్తులు నృత్యాలు చేస్తూ గులాలు, రంగులు చల్లుకుంటూ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్నారు. గణపతి బప్పా మోరియా, గణేష్ మహరాజ్‌కీ జై అంటూ భక్తులు, పిల్లలు, యువతి, యువకులు నినాదాలు చేస్తూ అత్యంత ఉత్సాహంగా నిమజ్జనోత్సవ వేడుకలలో డ్యాన్స్‌లు చేసారు. భక్తులకు పులిహోర పంపిణీ చేసారు. అనంతరం, వినాయక విగ్రహల నిమజ్జనోత్సవంలో భాగంగా కొందరు వినాయక విగ్రహాలను నేలకొండపల్లి గ్రామ వద్ద గల కత్తువలోను, ముజ్జుగూడెం గ్రామం వద్ద గల బాలసముద్రం చెరువులోను నిమజ్జనం చేసారు. అలాగే, మండలంలోని వివిద గ్రామాలలో కూడా భక్తులు అత్యంత ఘన ంగా వినాయక నిమజ్జనోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం





నేలకొండపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్‌ప్రిన్స్‌పాల్ ఎస్.మాధవరావు వెల్లడించారు. మూడు తరాల ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఆయన కొనియాడారు. బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు చరిత్ర విభాగం ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకులు డాక్టర్ ఆర్.వెంకట్రాజం, జానకిరామారావు, కవిత, ఆర్.కోటమ్మ, మాధవి, డాక్టర్ నాగేశ్వరరావు, అనిత, కే.శ్రీనివాస్, వాణి, కోటేశ్వరరావు, అప్పారావు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి కొండా లక్ష్మణ్ బాపూజీ**

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని బిసి జేఏసి పాలేరు నియోజకవర్గం అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి నందు బిసి జేఏసి ఆధ్వర్యంలో తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమకారుడు, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటంకు పాగర్తి సుధాకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యమ పోరాట చరిత్రను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసి నేలకొండపల్లి మండల అధ్యక్ష,కార్యదర్శులు తోగాటి నాగచారీ, పిట్టల సూరిబాబు, మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, ఉద్యమ నాయకులు బచ్చలకూరి శ్రీనివాసరావు, కుక్కల సామేలు తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల చెక్ పోస్టును తనిఖీ చేసిన ప్రత్యేక శ్రేణి కార్యదర్శి నిర్మల

కామేపల్లి, ప్రభాతవార్త:



ముచ్చర్ల క్రాస్ రోడ్‌లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్ పోస్టును ఇల్లందు ప్రత్యేక శ్రేణి కార్యదర్శి పోలికపాక నిర్మల బుధ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, రిజిస్టర్‌లను పర్యవేక్షించారు. సెస్సు వసూళ్ళ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు. వారి పనితీరును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 3 కార్యదర్శి ఇ.నరేష్‌కుమార్, స్థానిక మార్కెట్ సిబ్బంది చాగర్ల లక్ష్మయ్య, షేక్ మున్నీర్ పాల్గొన్నారు. తొలుత పండితాపురం పశువుల సంతను కూడా ఆమె సందర్శించారు. సంత నిర్వహణ, సెస్ చెల్లింపులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## ఫోటో ఎక్స్పో వాల్ పోస్టర్ ఆవిష్కరణ

కామేపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:



వచ్చే నెల 6నుండి 8 వరకు హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఫోటో ఎక్స్పో వాల్ పోస్టర్‌ను రూరల్ సీఐ బి. తిరుపతిరెడ్డి బుధవారం ఆవిష్కరించారు సీఐ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.... రోజురోజుకు మార్కెట్‌లోకి నూతనంగా వస్తున్న టెక్నికల్ ఆధారంగా ఈ ఫోటో ఎక్స్పో ఫోటో గ్రాఫర్లకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

## అంగన్‌వాడి ఉద్యోగుల న్యాయమైన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



కామేపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

ప్రభుత్వం అంగన్‌వాడి ఉద్యోగుల న్యాయమైన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జడ్‌పిటిసి,ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్ డిమాండ్ చేశారు. కామేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద గత 17 రోజులుగా అంగన్‌వాడీలు నిర్వహిస్తున్ననిరవధిక సమ్మె శిబిరంను బుధవారం సందర్శించారు. అంగన్వాడీల సేవలను గుర్తించి సమస్యలను పరిష్కరించి సర్కార్ చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు. అంగన్వాడీ టీచర్లు,ఆయాలు గ్రామాల్లో మొదటి గురువులు అన్నారు. వారిపై భరోసాతో తల్లిదండ్రులు ఎవరి పనులు వారు నిర్భయంగా చేసుకోగలుగుతున్నారని, పిల్లలు పోషణ మొదలుకొని పిల్లలకు విద్యపై ఆసక్తి కలిగేలా శ్రద్ధ తీసుకోవడంలో అంగన్వాడీల పాత్ర విస్మరించలేనిదన్నారు. సిపిఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, సిపిఐ జిల్లానాయకురాలు ఏపూరి లతాదేవి,సిఐటియు మండల నాయకులు బాదావత్ శ్రీను, ఏర్పుల శాంతయ్య, అంగన్‌వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు దుగ్గి పాపారాణి, కార్యదర్శి నాగమణి,ఆదిలక్ష్మీ, స్వరూప, పి.ఉపేంద్రమ్మ, ఏ.నిర్మల, ఎస్.సుజాత, ఎస్.సత్యావతి, ప్రమీల, జానకీ, కోటమ్మ, సుజాత, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.




## పిండిప్రోలు నడిమి డొంకను వెడల్పు చేయాలి...



తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :

పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తాత మధుకి వినతిపత్రం బుధవారం అందించారు. పిండిప్రోలు రైతులు పిండిప్రోలు సబ్ స్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారి నుండి లింక్ రోడ్డు అయినా నడివి డొంకను వెడల్పు చేసి మరమ్మత్తులు చేపట్టి సుమారు 250ఎకరాల భూమి రహదారి లేక వ్యవసాయం సాగు చేయడానికి భూములు బీడు భూములుగా ఉంటున్నాయని, ఆ ప్రాంతంలో సన్న, చిన్న కారు రైతులు ఉన్నారని, వెంటనే రైతులకు రహదారిని కల్పించాలని పిండిప్రోలు రైతులు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డిని ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధును కోరారు. వెంటనే వారు ఎంపీపీ మంగీలాల్‌నాయక్‌ను రహదారి నిర్మాణానికి కావాల్సిన ప్రతిపాదనలు ఎంపీడీవోకు సూచించాలని వెంటనే పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, ఏదైనా అవసరం ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, ఎంపీపీ మంగీలాల్ నాయక్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నడిమి డొంకకు భూములు ఉన్న వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

## పొన్నెకల్లులో అత్యధిక ధరకు లడ్డూ కైవసం



కామేపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామంలో బొడ్రాయి సెంటర్‌లోని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వరసిద్ధి వినాయక లడ్డు వేలం పాటలో రూ.51,116లతో అత్యధిక ధరతో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కైవసం చేసుకున్నారు. గ్రామంలో మేళతాళాలతో, యువకులు, మహిళలు నృత్యాలు చేసుకుంటూ శోభయాత్రతోబుగ్గవాగులో గణేష్ను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గింజల నర్సింహారెడ్డి, నాగండ్ల వెంకటేశ్వరరావు, మల్లెల వసంతరావు, వల్లభనేని అశోక్, నూకల శ్రావణ్, శిలసాగర్ నాగేశ్వరరావు, దండుగుల నాగయ్య,గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు దోత్తుల నవీన్, మునిగంటి రామకృష్ణ, కొయ్యడ వేణు, దోమకొండ సందీప్, రాజుల వీరబాబు, మల్లాది కృష్ణబాబు, బండోజు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బస్వరాజు కుమార్ తూర్పు ఎమ్మెల్యే తేనేటి విందు

పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 27 ప్రభాత వార్త

బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలో అందరి మద్ధతును కూడగట్టుకుంటూ సమన్వయంతో తనదైన శైలిలో ఎమ్మెల్యే నరేందర్ ముందుకు దూసుకుపోతున్నారు. బుధవారం ఎమ్మెల్సి బస్వ రాజు సారయ్య సోదరుడు రిటైర్డు డిఇ సీనియర్ నాయకులు బస్వరాజు పెద్ద కుమార్ నివాసంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తేనేటి విందుకు హాజరై ఆత్మీయంగా కాసేపు ముచ్చటించారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి



**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:**

గణేష్ నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. నిమజ్జన కార్యక్రమాలపై బుధవారం ప్రకటన జారీ చేశారు. 9 రోజుల పాటు ఎంతో భక్తిశ్రద్ధలతో భక్తులు గణనాథునికి పూజలు నిర్వహించారని, తదుపరి గణనాథుడు గంగమ్మ ఒడికి చేర్చుతున్నారని, నిమజ్జన ప్రాంతాల్లో బారికేడింగ్‌దాటి భక్తులు రావొద్దని అన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు చెప్పారు. గజ ఈతగాళ్ళు, పడవలు, లాంచీలు సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. ఇతర జిల్లాల నుంచి కూడా నిమజ్జనానికి గణనాథులు వచ్చే అవకాశం ఉన్నందున నిమజ్జన కార్యక్రమాలు పూర్తి అయ్యే వరకు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# నిమజ్జన ప్రక్రియను శాంతియుతంగా జరుపుకోవాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

వ్యయ ప్రయాసలకోర్చి గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఉత్సాహంగా నిర్వహించినందుకు ఉత్సవ కమిటీలక అన్ని వర్గాల ప్రజలు తమవంతు సహాయ సహకారాలు అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని రామటాకీస్ ఏరియా ఏ పవర్‌హౌస్ బస్తి, రామవరం, బూడిదగడ్డ, కూలీలైన్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ మండపాలను సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషాతో కలిసి కూనంనేని సందర్శించి ప్రజలకు, ఉత్సవ కమిటీలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహాఅన్నదానం ప్రారంభించారు. ప్రతివీధిలో, ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంటుందని, ఉత్సాహంగా గణేష్ నవరాత్రి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. దీనికి ఉత్సవ కమిటీల పాత్ర కీలకమన్నారు. అన్ని జాగ్రత్తలు పాటిస్తూ శాంతియుతంగా పోలీసు శాఖ సూచనలు పాటిస్తూ నిమజ్జనం జరుపు కోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్‌కుమార్, జడల ప్రకాశ్, రమేష్ అగర్వాల్, సిహెచ్.నాగయ్య, బజోజు రవి తదితరులు పాల్గొన్నారు.

# పొందిన రుణం రూ.2.50లక్షలు.. చెల్లించింది రూ.7.50లక్షలు

**-వడ్డీ పేరుతో స్వయం సహాయక సంఘ సభ్యులపై జులుం**
**-బ్యాంకుకు వచ్చిన గిరిజన మహిళలపై ఫీల్డ్ ఆఫీసర్ ఫైర్**
**-మీరు చస్తే క్లైయిమ్ చేసుకుంటామంటూ దుర్భాషలు**
**-బ్యాంకులోనే మహిళా గ్రూపు సభ్యుల బైఠాయింపు**




**ములకలపల్లి, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :**

ఏమండోయ్ ఇది విన్నారా...బ్యాంకులో రుణం పొందితే అటో...ఇటో కాస్త వడ్డీ ఎక్కువని తెలుసు...కానీ ఏపీజీవీబీలో మాత్రం ఆ వడ్డీ ఆకాశాన్నంటుతుందండోయ్...ఇదేమిటి అనుకుంటున్నారా...ములకలపల్లి మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంకు అధికారుల తీరు ఇది. మండల పరిధిలోని పూసుగూడెం గ్రామానికి చెందిన స్వయం సహాయక సంఘం సభ్యులు ఈ బ్యాంకు ద్వారా 2008లో బ్యాంకి లింకేజీ కింద రూ.1.60లక్షలతో పాటు పొదుపు ఖాతాలోని రూ.90వేలు కలిపి మొత్తం సుమారు రూ.2.50లక్షలు తీసుకున్నారు. ఇంతవరకు బాగానే ఉంది. అప్పటి నుంచి స్వయం సహాయక సంఘంలోని మహిళా సభ్యులు ఆ అప్పును సక్రమంగా కాకపోయినా అప్పుడప్పుడు ఆ రుణాన్ని కట్టుకుంటూనే వస్తున్నారు. అయితే బ్యాంకు అధికారులు గత ఏడాది ఆ సంఘం మహిళా సభ్యులకు, అదే గ్రామంలో మరికొన్ని సంఘాలతో మీరు ఇలా సక్రమంగా రుణం చెల్లించకపోతే ఎలా అని, ఈ గ్రూపునకు సంబంధించి రూ.6లక్షల అప్పు ఉందని వన్‌టైం సెటిల్‌మెంట్ కింద రూ.3లక్షలైనా కట్టలని అధికారులు వారికి సూచించారు. అయితే దీనికి గ్రూపు సభ్యులు అంతకట్టలేమని, ఇప్పటికే రూ.5లక్షలకు కట్టి ఉన్నామని, ఇకపై రూ.2లక్షలు మాత్రమే కడతామని అప్పుడు అధికారులతో అంగీకారం కుదుర్చుకున్నారు. ఆ తర్వాత రెండు, మూడు నెలల వ్యవధిలోనే ఆ పది మంది గ్రూపు సభ్యులు తీసుకున్న రుణం, బ్యాంకు అధికారులకు ఇచ్చిన మాట ప్రకారం ఆ మొత్తాన్ని చెల్లించేశారు. అయితే తాజాగా బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్, అధికారులు మళ్లీ ఇప్పుడు తీసుకున్న రుణం తీరలేదని, ఇంకా రూ.లక్ష వరకు చెల్లించాలని వారిపై వత్తిడి తెస్తున్నారు. తాజాగా బుధవారం మండల పరిధిలోని పూసుగూడెం గ్రామానికి చెందిన గులాబీ ఎస్‌హెచ్‌జీ(స్వయం సహాయక సంఘం) సభ్యులు ఏపీజీవీబీకి రావాలని ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలపడంతో వారు బ్యాంకుకు చేరుకున్నారు. సంఘ సభ్యులతో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్‌తో మాట్లాడుతూ రూ.లక్ష మీవంతుగా కట్టాల్సి ఉంది..కట్టండి...నేను రిలీవ్ అవుతున్నాను అంటూ వారికి చెప్పడంతో కంగుతున్న సభ్యులు మేము మీకు చెప్పిన విధంగా మూడు నెలల క్రితమే మొత్తం రుణం చెల్లించామని చెబుతూ బుక్ చూపడంతో కోపోద్రిక్తుడైన ఫీల్డ్ ఆఫీసర్ మహిళల మొఖంపై విసిరికొట్టి దుర్భాషలాడాడు. మీ గ్రూపు సభ్యుల్లో ఎవరైనా చస్తే ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకుంటాం...అంటూ గిరిజన మహిళలను చూడకుండా అవమానించడంతో సంఘ సభ్యులు బ్యాంకు వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. తీసుకున్న గ్రూపు రుణం ఫైల్‌ను క్లోజ్ చేయాలని, అప్పటివరకు బ్యాంకు నుంచి బయటకు వెళ్లేదిలేదని భీష్మించుకుని కూర్చున్నారు. ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, మరో ఫీల్డ్ ఆఫీసర్ నవ్వులపై బ్యాంకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, మహిళలను వేధింపులకు గురిచేస్తున్న ఇలాంటి అధికారులను సస్పెండ్ చేయాలని గులాబీ ఎస్‌హెచ్‌జీ సంఘం గ్రూప్ లీడర్ మాలోతు భీరి, సెకండ్ లీడర్ జర్పుల కౌసల్య, సభ్యులు భూక్యా శారద, తేజావత్ వీరమ్మ, బానోతు కృష్ణమ్మ, మాలోతు సీత, భూక్యా వీరమ్మలు డిమాండ్ చేస్తున్నారు.





# బీఆర్ఎస్‌లో ఐక్యతా రాగం

## నామ ఇంట్లో నేతల భేటీ

**ఖమ్మం ప్రభాతవార్త**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలను కచ్చితంగా గెలుస్తామని, మా గెలుపును ఎవరు ఆపలేరని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్లమెంటరీ పార్టీ నేత నామా నాగేశ్వరరావు జోస్యం చెప్పారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ముగించుకొని ఢిల్లీ నుంచి ఖమ్మం చేరుకున్న బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం రాత్రి ఖమ్మంలోని తన స్వగృహంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు,తో కలిసి వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ తో ప్రత్యేకించి భేటీ అయి రానున్న ఎన్నికలకు సంబంధించి ప్రత్యేక సమాలోచనలు జరిపారు.

# మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణంతో కృషి ఫలించింది : ఎమ్మెల్యే వనమా



**కొత్తగూడెం మున్సిపాలిటీ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ మరియు కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణంతో తనకృషి ఫలించిందని, తన జన్మ ధన్యమైందని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మార్కెట్‌ను ప్రారంభించి అనంతరం ఆయన మాట్లా డారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్ అండదండలతో ముందుకు వెళ్లుతున్నట్లు చెప్పారు. స్‌ఆర్‌టి నగర్, మాయా బజార్, వనమా నగర్ కాలనీ, వాసులకు ఇండ్ల స్థలాలను పంపిణీ చేస్తామని, పెనబల్లి వద్ద హైలెవల్ బ్రిడ్జి శంకుస్థాపన చేస్తానని తెలిపారు. ఇప్పటి వరకు మీకు అండగా ఉన్నా, ఇక మీదట కూడా ఉంటాను, నన్ను ఆదరించండి అంటూ కోరారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేంద్ర రావు, జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ ్చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, మార్కెట్ కమిటి చైర్మన్ భూక్యా రాంబాబు, కౌన్సిలర్లు రావి మమత, కోలాపురి ధర్మరాజు, రుక్మాందర్, బండారి, పరమేష్ యాదవ్, బిఆర్ఎస్ నాయులు కాసుల వెంకట్, ఎం.ఎ.రజాక్, బీమా శ్రీధర్, రావి రాంబాబు, కంబంపాటి దుర్గా ప్రసాద్, కోఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, శ్రీను, హైమత్ ఎంపిటిసి మూడ్ గణేష్, శోభన్, సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రఘు, టిపిఓ ప్రభాకర్, డిఇ రవి, ఎఇ, మున్సిపల్ సిబ్బంది, మార్కెట్ యార్డు అధ్యక్షులు నరసింహారావు, కమిటీ సభ్యులు, రైతు బజారు కమిటీ అధ్యక్షుల, వ్యాపారులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు గెలుపోటములను క్రీడాస్ఫూర్తితో స్వీకరించాలి

**కొత్తగూడెం, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:**



క్రీడాకారులు గెలుపోటములను క్రీడాస్ఫూర్తితో సమానంగా స్వీకరించాలని సింగరేణి ఉద్యోగుల కంపెనీ స్థాయి చెస్, క్యారమ్స్ పోటీల ముగింపు సమావేశంలో జీఎం పర్సనల్ సెక్యూరిటీ బీఆర్ దీక్షితులు అన్నారు. కార్పోరేట్ ఏరియా కేసీవోఏ క్లబ్‌లో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో గత 2 రోజులుగా జరుగుతున్న కంపెనీస్థాయి పోటీల ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని, ఓటమి చూసిన జట్లు పట్టుదలతో కృషి చేసి రాబోయే టోర్నమెంట్‌లో విజేతలుగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ శ్రీనివాసరావు, డీవైపీఎం జీకే కిరణ్‌కుమార్, యూనియన్ నాయకులు జేబీ మోహన్, జీవీ కృష్ణారెడ్డి, యాకూబ్, వెంకటేశ్వర్‌రావు, విల్సన్, ఎంసీపాస్‌నెట్, ఏవీ రమేష్ పాల్గొన్నారు.